THE
Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Forty-first day of the third Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 24th March, 1964.

The House met at Half Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Assignment of land in Anantavaram Village

1223—

* 2827 Q.—*Sri S. Vemayya (Buchireddipalem)* : Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that S. No. 150/1 measuring about 400 acres at Ananthavaram village, Kovur taluk, Nellore district was assigned to a big landlord though it is a communal land ; and

(b) if so, the reasons therefor ?

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy) :

(a) S. No.150/1 of Ananthavaram village, Kovur taluk, Nellore district is only 94 cents in extent and not 400 acres as mentioned in the question. The Board of Revenue has granted ryotiwari pattas for this land in favour of one Sri T. Lakshmana-charyulu. There is however another S. No. 2 adjoining this S. No. 150/1 and measuring about 358 acres and this land was assigned by the Board of Revenue to some 10 individuals.

(b) The reasons which weighed with Board are :

(1) the landholder of Ananthavaram granted pattas for the land in S. No. 2 on 5-7-1946 to about 10 individuals for

varying extents on payment of reasonable nazrana before the village was notified under the Estates Abolition Act on 1-11-1951.

(2) in G. S. 7/57 the Sub-judge Kavali held that the land was not a communal land.

(3) The documents like patta, Kist receipts etc. submitted by the estate grantees were considered as genuine and the assignment transaction as bonafide.

(4) the inspection report indicated that the land is, cultivable and accordingly ryoti.

(5) Its assignment to the estate grantees cannot be objectionable as there is another big block of land adjacent to S.No. 2 for use as a grazing land for the village cattle.

(6) the claims of the estate grantees were examined and the Board of Revenue assigned the lands under section 11 (P) of the Estates Abolition Act, 1948 and not under the ordinary Darkast rules as the question is one of recognisation of the rights accrued to the grantees from the estate regime.

శ్రీ ఎస్. వేమయ్య : ఇది రైతులకు పశువులు తిరగడానికి వగైరా కాకుండా, అక్కడ landless poor కూడా ఉన్నారు. అట్లాంటప్పుడు, ఇంత పెద్ద భూస్వామికి - ఇంకా తొమ్మిది మంది ఉన్నారని కూడా చెప్పినారు. ఒక ఆసామికే 150 ఎకరాలు ఇచ్చారు. మొత్తం ?50 ఎకరాల వరకు కూడా ఇవ్వడం జరిగింది. పోతే, అది రైతీ land కూడా కాదన్నమాట. ఇదివరకు ఏమైనా వాళ్ళు సాగుచేస్తున్నారు అనేది మన Estate Land Act క్రింద కూడా కన్పడడం లేదు. కాబట్టి మంత్రిగారు దీనిని మరొకసారి పునరాలోచించి ఏదైనా ఉత్తరువులు వేయిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి : బోర్డువారు ఎందుకు పట్టా ఇచ్చినారో ఆ reasons ఇదివరకే మనవి చేశాను. అయితే ఇది ordinary దరఖాస్తు rules ప్రకారంగా ఈ grant ఇవ్వలేదు. ఇదేమైనా Estates Abolition Act ప్రకారంగా వాళ్ళు ఆ date కంటె పూర్వమే అది నజరానా తీసుకొని ఎస్టేట్ వాళ్ళు ఏదైతే ఇచ్చినారో, దానిని అనుసరించి ఇచ్చినారని కూడా చెప్పడం జరిగింది. అందుచేత ప్రభుత్వము దానిపైన ఇప్పుడు stay ఇచ్చింది. That is under enquiry.

(శ్రీ) జి. సి. కొండయ్య (నెల్లూరు) : ఇది పదకొండు ఏళ్ళ క్రిందట వాళ్ళు industrials కు అమ్మకొన్నారని Court లో కూడా రుజువై పోయింది. Communal Land గా కూడా వెయ్యి ఎకరాలు ఉన్నాయి. ఇప్పుడు ఇది rackup చేయడం న్యాయమా, సరిగా ఉంటుందా ?

Sri N. Ramachandra Reddy: The site has been inspected by the Joint Collector also and a report has been submitted to the Board. Whether the land is ryoti or not and he has stated his own reasons. Some numbers he has stated it is not ryoti. For some numbers he has stated that the character of the land is ryoti. So, all these reasons have been advanced by the Collector.

(శ్రీ) కె. రాఘవులు (జనగాన్) : ఇప్పుడు నజరానా ఇస్తే ఈ 400 ఎకరాలు ఇచ్చినారని అంటున్నారు. మరి నజరానా ఎన్ని వందలు ఇచ్చారో, ఎన్ని వేలు ఇచ్చారో తెలియజేస్తారా?

(శ్రీ) ఎన్. రామచంద్రా రెడ్డి : అవి మనకేమీ సంబంధం లేదండి. Estate holders కు ఆ receipts ఏవో ఉంటాయి అది ప్రభుత్వానికేమీ సంబంధం లేదు.

(శ్రీ) ఎం. పిచ్చయ్య (పాయకరావుపేట) : Estates కాలములో. ఇప్పుడు వేమయ్యగారి ప్రశ్న మాదిరిగానే, కొన్ని వందల ఎకరాలు landless poor స్వాధీనములో ఉన్నాయండి. తరువాత taken over సందర్భంలో local land lords, జమీందార్లు కృత్రిమంగా వాళ్ళ పేరట పట్టాలు పుట్టించినారు. Actual గా landless poor స్వాధీనంలో ఉన్నప్పటికినీ. కాగితాలలో ఏమో భూస్వాముల పేరులు ఉండేటటువంటి కేసులు మరల ప్రభుత్వము పునః పరిశీలించి actual గా ఎవరైతే వాటిని own చేస్తున్నారో వారికే పట్టాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) ఎన్. రామచంద్రా రెడ్డి : ఎట్లా తెలుస్తుందండి, at this distance of time ? ఏమైనా documents ఇచ్చినట్లయితే, వారి స్వాధీనంలో ఉన్నదని తెలుస్తుంది గాని అప్పుడు estate holders నజరానా తీసుకొని grant చేసినారు.

(శ్రీ) పి. సుందరయ్య (గన్నవరం) : ఈ Estate Lands Act రాక ముందు చాలామంది estate owners, తమకు అధికారము లేనటువంటి Com-

munal Lands, forest భూములు గాని, ఇతర భూములు గాని, ఒండరులు గాని వాటికి హక్కు ఇచ్చేదానికి ఈ Act రాబోతుందని చెప్పి తమకు అనుకూలంగా ఉన్నవాళ్ళకు, తక్కువ ధరకో లేక ధర లేకుండానే పట్టాలు ఇవ్వడం జరిగింది. ఈ case కూడా ఇట్లాంటిదిగా కన్పడుతుంది అయినప్పుడు, ఆ లోటుపాటులన్నీ విచారించకుండా భూమి ఉన్నది కాబట్టి ఇవ్వడం సరిఅయినదేనా ? అది ఇప్పుడు విచారించే దానికి ప్రభుత్వం పూనుకొంటుందా ?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి : మనవి చేశానండి. ఆ transactions అన్నీ చూడవలసి యుంటుంది, అది genuine అవునా కాదా. ఏ intentions తోటి చేశారు. Bona fide intention తో చేశారా లేక bogus transactions ఏమైనా చేశారా, లేకపోతే Act ను circumvent చేయడానికి చేశారా అనేది కూడా చూడవలసి యుంటుంది. రెండవది, ఈ lands communal అవునా కాదా, అనేది, ఇప్పుడు ఏ విధంగా ఉన్నవో చూడవలసి యుంటుంది. అయితే, ఇంట్లో lands సేద్యానికి ఉపయోగ పడేవా కావా, రైట్ lands అవునా కాదా అనేది విచారణ చేసిన తరువాతనే ఏదైనా నిర్ణయం తీసుకోబడుతుంది.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) : ఇప్పుడు Estates Land Act ప్రకారం, Estates Abolition Act వచ్చిన తరువాత, ఈ నజరానాను వీరు ఎప్పుడు చెల్లించారు, ఎప్పుడు వారికి estate holders పట్టాలు ఇచ్చారా?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి : 1956 లో ఇచ్చినట్లు వున్నది. ఈ particular case లో

శ్రీ కె. గోవిందరావు : మరి 1-7-45 తరువాత ఇచ్చినటువంటి పట్టాలు అన్నీ కూడా మళ్ళీ review చేయవలసిన అవసరం ఉన్నదనేది నిజమా కాదా?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి : ఈ విషయం Section 11 లో proviso ప్రకారంగా చూడవలసి వస్తుంది. అది ఆలోచన చేయవలసి యుంటుంది. అయితే, ఏ ఉద్దేశంతో చేసినది ఆ transaction bonafide అవునా కాదా అనేది ముఖ్యంగా చూడవలసి యుంటుంది.

శ్రీ ఆర్. దశరథరామ రెడ్డి (కోవూర్) : Communal Land అయితే దానిని పరాధీనం చేయకూడదు. అట్లా పరాధీనం చేసినట్లయితే అది ఆక్షేపణీయమని సుందరయ్యగారు చెప్పినారు. ఇది Communal Land కాదని, Com-

munal Land పరాధీనం చేసినప్పటికీ, కలెక్టరు గారి ఉత్తరువు లేకపోతే చెల్లదని తెలుసును కాబట్టి ఇది communal Land కాదు. ఇది రైట్ land అనే పరాధీనం చేశారు. ఇది చెల్ల దగినదని ప్రభుత్వము వారు ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి : అదే విషయం ఆలోచనలో ఉన్నది. ఇప్పుడు రెండు సర్వే నంబర్లు ఉన్నాయి. 150 సర్వే నంబరు ఏదైతే ఉన్నదో అది communal land అని declare చేసినారు. సర్వే నంబరు 2 ఏదైతే వున్నదో అదేమో రైట్ character ఉన్నదని declare చేశారు. That is the enquiry report of the Joint Collector who made a spot inspection.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : ఇప్పుడు Communal lands question dispute వచ్చినప్పుడు Settlement officers వచ్చి ఎవరి occupation లో ఉన్నదో అదేమైనా వ్రాశారు. అది వ్రాసినప్పుడు గవర్నమెంటు మళ్ళీ review చేసింది. ఇది communal land కాదని declare చేసింది. ఆ సమయంలో communal land అయితే ఊరు మొత్తం ఉంటుంది. communal land కాకపోతే, land holder చేతిలో ఉంటుంది. అది కాకుండా ఎవరైతే అగ్రహారందార్లు ఉన్నారో. proprietor, ఆయన పేరున వ్రాయడం ఏమి న్యాయం అవుతుంది?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి : ఎవరి పేరు వ్రాశారు?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఒక యజమాని పేరు వ్రాశారు. మీకు ఒక instance చూపిస్తాను గన్నయ్యపాలెం అనే అగ్రహారంలో ఆ character describe చేస్తున్నాను అని బంజారు lands అంటున్నారు. అప్పటికే మా proprietor తాను అనుభవిస్తున్నాడ. కాని Estates Land Act ప్రకారంగా సర్వేకు వచ్చినప్పుడు, Survey officer అది ఎవరెవరైతే occupy చేసి, చేసుకొంటున్నారో, వాళ్ల పేరు వ్రాశారు. వ్రాస్తే, enquiry మళ్లీ Settlement officer దగ్గర ఇది పోరంబోకు కనుక కాళీచేయమని అన్నారు. ఇదేమో మాకు ఇచ్చారని old proprietor కు ఇచ్చామని ఇదిఎట్లా న్యాయమవుతుందని అడుగుతున్నాను. కావాలంటే, ఆ instance వ్రాసి ఇస్తాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఆ instance వ్రాసి ఇవ్వండి, చూడవచ్చు. కాని this case is also subjudice. Government has given stay orders, and it is under enquiry.

శ్రీ ఎస్. వేమయ్య : Section 11 లో proviso క్రింద బహుశ 5 ఎకరాలు మాగాణి, 10 ఎకరాలు మెట్ట, అంతకు మించి ఇవ్వడానికి లేనట్లుగా నేను అర్థం చేసుకుంటున్నాను. అది correct అయితే ఈతొమ్మిది మంది individualsకు సర్వేనంబరు. 2 లో, ఒకరికొకరికి ఎంత విస్తీర్ణము ఇచ్చారు ? ఇస్తే section 11. provoso కు అనుగుణంగా ఇచ్చారా లేకపోతే దేనిక్రింద ఇచ్చారు ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : Section 3 ప్రకారం.

శ్రీ ఎస్. వేమయ్య : ఆ proviso క్రింద విస్తీర్ణం limit లేకుండా ఎంతైనా ఇవ్వవచ్చునా ? లేకపోతే, ఇచ్చినటువంటి సర్వే నంబరు 2 లో individuals కు ఒకరొకరికి ఎన్నెన్ని ఎకరాలు ఇవ్వబడినాయి.

Sri N. Ramachandra Reddy :

Extents assigned :—

N. Sundararama Reddi	100 acres
P. Harischandra Reddi	150 ,,
D. Pedda Kondayya	20 ,,
D. Sundaram	29–95 cents
Padmanathamma	5–06 cents
D. Rajagopal Reddi	6–89 cents
T. Lakshminarasimham	21–30 cents
K. Lakshmayya	5–80 cents
K. Venkataramaiah	5–40 cents

శ్రీ పి. సుందరయ్య : మంత్రిగారి సమాధానాన్నిబట్టి కనీసం 100, 150 ఎకరాలకుపైగా ఇచ్చారు. నాకు తెలిసినంతవరకు వారికి స్వంత భూమి ఇంకా కొన్ని వందల ఎకరాలున్నది. వారికి ఏ కారణంచేత ఈ భూమికి పట్టాలు ఇచ్చారు?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : కారణాలు చెప్పాను :

The Collector has stated seven or eight reasons. I have already read out, Sir.

శ్రీ పి. సుందరయ్య : కలెక్టరుగారి ఉద్దేశ ప్రకారం అది communal land కాదంటారు. దానిని ఇదివరకే వందల ఎకరాలున్న భూస్వాములకు యిచ్చి పట్టాలు ఎందుకు ఇచ్చారు ?

శ్రీ ఎన్. రామచంద్రరెడ్డి : ఇప్పుడు చెప్పిన రీజన్స దృష్టిలో ఉంచుకొని పట్టా ఇచ్చారు. కిస్తు రిసీట్సు జెన్యుయిన్ అని. ఆ ట్రాన్సెక్షన్ జెన్యుయిన్ అని, కమ్యూనల్ లేండ్ కాదని కోర్టు జడ్జిమెంట్ ఉన్నదని - వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని Board of Revenue పట్టా ఇచ్చారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: (మైలవరం) ఇది సెటిల్‌మెంట్ కోర్టువారు ఇచ్చిన తీర్పు ననుసరించి ఇచ్చారా ? లేక వారు ఇవ్వటానికి వీలులేదంటే బోర్డు వారు ఇచ్చారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : అది చదివాను. In accordance with the provisions the Assistant Settlement Officer, Nellore, conducted the enquiry under proviso to section 11 of the Estates Abolition Act and submitted his record of enquiry to the Board of Revenue. The Board of Revenee got the land personally inspected by the Joint Collector, Nellore, whose views expressed in the report to the Bord of Revenue are extracted below....

Sri P. Sundarayya : What is the report submitted by the Settlement Officer. You have given the report after inspection by the Collector. What is the original report of the Settlement Officer ?

Sri N. Ramachanra Reddy : Report is not available with me.

Sri P. Sundarayya : Can I take it, Sir, that the Revenue Board differed with the Settlement Officer's report and asked for personal supervision of the Collector and the Collector has submitted a different report than that of the Settlement Officer?

Sri N. Ramachandra Reddy : I do not have the Settlement Officer's report now. Any way the matter is now before the Government. Government will look into all those details.

PATTAS FOR GOVERNMENT LANDS IN GORITA VILLAGE

1224—

* 3256 Q.—*Sri P. Mahendranath (Nagarkurnool)* : Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that the orders issued by the Government last year for the scrutiny of the illegally sanctioned pattas for Government lands in "Gorita" village Nagar-Kurnool Taluk has not been implemented so far ; and

(b) if so, the reasons therefor ?

Sri N. Ramachandra Reddy : (a) The question does not specifically refer to any Particular Survey No. regarding which information is sought for. Hence no information could be furnished.

(b) Does not arise.

AID TO THE VICTIMS OF FIRE ACCIDENT IN GARLAPADU VILLAGE

1225—

* 3781 Q.—*Sri P. Gunnayya (Kothuru)* Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether the Government are in receipt of the 5 applications dated 27-12-1963 submitted by the public of the Garlapadu village Pathapatnam taluk, Srikakulam district to the District Collector and Government requesting for various kinds of aid on account of their houses being gutted in fire accident ; and

(b) the action taken by the Government thereon?

Sri N. Ramachandra Reddy : (a) One application dated 24-12-1963 and 2 applications dated 27-12-1963 were received.

(b) The Deputy Tahsildar, Hiramandlam and the District Forest Officer, Srikakulam were requested to supply building materials to the victims of the fire accident. The Revenue Divisional Officer, Tekkali and the District Social Welfare Officer, Srikakulam were asked to consider the requests for grant of takkavi loans etc. according to rules. Cash relief was also granted to deserving victims of the fire accident by the Collector.

శ్రీ పి. గున్నయ్య : ఇండ్లు కాలిపోయినవారు పెట్టిన దరఖాస్తులమీద చర్య తీసుకోనట్లు ఫోగట్టా. వెంటనే చర్య తీసుకొనే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి : Action తీసుకొన్నామని రిపోర్టు ఉన్నది; తీసుకోకపోతే తప్పుడు రిపోర్టు యెందుకు యిచ్చారో తప్పకుండా ఆలోచన జరుగుతుంది.

శ్రీ పి. గున్నయ్య : అక్కడ కాలిపోయిన ఇండ్లవారు తక్కావీ లోన్సు కోసం దరఖాస్తులుపెట్టారు. రేకులు, సిమెంట్ కావాలని, అడవులలో కట్టె' ఇప్పించవలసినదని అడిగారు. వారికి ఏ విధమైన సహాయం చేయలేదని ఫోగటా వచ్చింది. తప్పకుండా వారికోర్కె మన్నించటానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి : రూల్సు ప్రకారం రు. 50 లు రిలీఫ్ యిచ్చి వుండవచ్చును. మిగతా లోన్సు - availability ని బట్టి ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ పి. గున్నయ్య : ఇండ్లు కాలిపోయినవారికి, విత్తనాలు మొదలైనవి సమస్తం కాలిపోయినవి. వెంటనే వ్యవసాయానికి కావలసినవాటికి దరఖాస్తులు పెట్టారు. వాటి విషయమై వెంటనే action తీసుకోలేదని ఫోగట్టా వచ్చింది. తప్పని సరిగా action తీసుకొనుటకు ఏర్పాటు చేస్తారా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి : వెంటనే ఇచ్చే రిలీఫ్ ఇవ్వడం జరిగింది. లోను అప్లికేషన్స్ ఆయా డిపార్టుమెంట్సుకు రిఫర్ చేయబడినవి - That is the usual procedure.

EXTENSION OFFICERS

1226—

* 2435 Q.—*Sri Vavilala Gopalakrishnayya :* Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to state :

(a) whether it is a fact that 20 persons were selected in 1961 as Extension Officers (Industries) and given training for one year in the Small Industries, Service Institute, Madras and Khadi Gramodyog Vidyalayam, Rajendranagar ;

(b) if so, whether these persons were given any appointments ; and

(c) if not, the reasons therefor ?

The Minister fot Planning and Panchayat Raj (Dr. M. Chenna Reddy) :

(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Does not arise.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : వారికి appointments ఎక్కడ ఇచ్చారు ?

డా. యం. చెన్నా రెడ్డి : వారిని school assistantsగా, Industries Extension officers to Panchayat Samithis గా అప్పాయింట్ చేయడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : school assistants గా ఇవ్వడం అంటే గవర్నమెంటు డబ్బును దుర్వినియోగం చేయడం కాదా ? వారికి ప్రత్యేకంగా టెక్నికల్ ట్రైనింగ్ ఇప్పించారు. ఇంకొకరికి ఆ ఉద్యోగాలు యిచ్చిన కారణంగా ఖాళీలు లేవని వీరిని టీచర్స్‌గా వేయడం సరైనది కాదేమో పునరాలోచిస్తారా?

డా. యమ్. చెన్నా రెడ్డి : వారంతా సైన్సు గ్రాడ్యుయేట్స్. స్కూల్స్‌లో సైన్సు అసిస్టెంట్సు తక్కువగా ఉన్నందున వారిని ఉపయోగించుకొనడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : వారికి ప్రత్యేకంగా ట్రైనింగు ఇచ్చుటకు ఖర్చుపెట్టిన డబ్బు దుర్వ్యయం అయినదా లేదా ?

డా. యమ్. చెన్నా రెడ్డి : వారిని పంపుటకు పూర్వం స్టాఫ్ - పాటరన్ ఉన్నది. దానిలో changes చేసినప్పుడు ఈ విధమైన చర్యలు తీసుకొనుట అవసరమైనది.

Representation from the East Godavari Rural Medical Employees Association

1227—

* 2462-(J) Q.—*Sri P. Seshavataram (Put by Sri S. Vemayya) :* Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to state :

(a) whether the Government have taken any action on the representation of the East Godavari Rural Medical Employees

Association dated 25-3-1963 for continuing the scales of pay ordered in G. O. Ms. No. 1112, P. & L. A., dated 17-9-1962 ;

(b) what are the reasons for discontinuing the payment of merger scales to category of Rural Medical Practitioners who are serving rural population throughout the state ;

(c) whether the Government propose to issue orders allowing them to draw the scales pending examination in the matter ; and

(d) whether Government are aware that the Rural Medical Practitioners used to draw the scales of pay revised by Government from time to time and the reasons for this discrimination that was suddenly shown?

Dr. M. Chenna Reddy :

(a) Yes, Sir. The representation in question is under consideration of Government.

(b) The G.O.Ms. No. 1182, Planning & L.A., 17-9-1962 affected merger of D.A. with pay only where scales of pay were prescribed. The Rural Medical Practitioners, who do not draw pay but are eligible only for a fixed monthly subsidy without D.A., are not eligible for the revised scales of pay sanctioned n the said G. O.

(c) No, Sir.

(d) Previously whenever there was revision in the emoluments, the Rural Medical Practitioners also got the benefit. But this time the scales of pay were revised by only merging the D. A. which the Rural Medical Practitioners were not getting. Hence these Rural Medical Practitioners could not get the benefits.

శ్రీ యస్. వేమయ్య : ఈ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్సుకు D. A. merge చేసినారు కాబట్టి వేరే benefits రావంటున్నారు. Cost of living పెరుగుతున్నప్పుడు అందరి అవసరాలు meet కావలసిన అవసరం ఉన్నది గనుక వారికి కొంతైనా D. A. ఇవ్వడం అవసరం వున్నదని గుర్తించి వారి విషయం మళ్ళీ పరిశీలిస్తారా ?

డా. యం. చెన్నారెడ్డి : వారికి మొదట 90 బదులు 120 వరకు పెంచ బడింది. వారికి fixed monthly subsidy పైన అగ్రిమెంటుతో ఈ ఉద్యోగాలు ఇచ్చారు. అందువల్ల వారికి D. A. వర్తించదని Finance Department అభిప్రాయ పడినది.

శ్రీ యస్. వేమయ్య : వీరు full time employees గా పరిగణించ బడుతున్నారా, లేక part time గా పరిగణించ బడుతున్నారా?

Mr. Speaker : They are bound by the terms of the agreement.

డా. యమ్. చెన్నారెడ్డి : అగ్రిమెంటు ప్రకారం 2 సం।। 5 సం।। అనే ధోరణిలో వీరు ఏర్పాటు చేయబడి ఆ విధంగ వారికి salary ఇవ్వబడుతోంది.

శ్రీ పి. సుందరయ్య : జనరల్‌గా ధరలు పెరిగిన కారణంగా వారికి ఆ అగ్రిమెంట్సు మార్చి కొంత అదనంగా ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా?

డా. యమ్. చెన్నారెడ్డి : పర్మనెంటుగా రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్సును re-organise చేయడానికి అవకాశం ఉన్నదా అనేది Indian Medical Department, Panchayat Raj Department, Finance Department కలిసి ఆలోచన చేస్తున్నాయి.

Block Development Officers in Nellore District

1228—

* 3071 Q.—*Sri S. Vemayya* :-Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to state :

(a) whether the rule of appointing Block Development Officers from the Revenue and other Departments in the ratio 1:1 is maintained in Nellore District now ;

(b) whether it is a fact that the Block Development Officers of other Departments are in excess in Nellore District which is contrary for the above ratio ; and

(c) if answer to (b) is in the affirmative, the reasons therefor ;

Dr. M. Chenna Reddy :-

(a) No, Sir.

(b) Yes, Sir.

(c) Tahsildars or Deputy Tahsildars included in the list of Tashildars and below 45 years of age who were only eligible for appointment as Block Development Officers were not available in Nellore district and as such qualified non-Reveune Block Development Officers were posted to fill up the vacancies.

శ్రీ ఎస్. వేమయ్య : అధ్యక్షా. "నాట్ ఎవైలబుల్" అనేదిన్యాయంగా కనబడటంలేదు. అక్కడ ఉంటున్నారు. కాని రూలు మాత్రం అమలుకావటంలేదు. ఈ రూలు ఖచ్చితంగా అనుసరించటానికి ఆదేశాలు మరల పంపిస్తారా ?

డా. ఎం. చెన్నారెడ్డి : ఇది న్యాయాన్యాయాలకు సంబంధించింది కాదు. ఫేక్చువల్ డేటాకు సంబంధించింది. Tahsildars who completed taluk charge and who are below 45 years ; Deputy Tahsildars included in the list of Tahsildars and who are below 45 years. ఈ రకమైన కండిషన్స్ శాటిస్ఫై చేసేవారు 1961 లో లేరు. The Collector (in 1962) reported that there were no revenue officers in Nellore District who satisfiied the following conditions : revenue officers who acted as Tahsildars on a regular basis prior to 1-10-1961 వరకు వీరంతా గెజిటెడ్ అఫీసర్స్‌గా పరిగణింపబడ్డారు. ఆవిధంగా ఉండేవారుకాని అట్లా కాకుంటే, గెజిటెడ్ అఫీసర్స్ కావటానికి పబ్లిక్ సర్వీసు కమీషనుకు డిప్యూటీ తహశీల్‌దార్స్‌లిస్ట్ పంపించటం అవసరము. Tahsildars who are below 45 years of age. అన్నదికూడా కొంత సడలించబడింది. సంవత్సరాల వయస్సు పరిమితికూడా లేకుండా చేస్తూ 1963 నవంబరులో ఆర్డర్ ఇవ్వబడింది. ఈ ప్రపోర్షన్‌ను ఈక్వలైజ్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నాము; ఇప్పుడు అక్కడ ఉన్న పరిస్థితులనుబట్టి ఇది తప్పనిసరిగా ఉంది.

Recruitment of Block Development Officers

1229—

3518 Q.—*Sri E. Ayyapu Reddy (Put by Sri S. Vemayya)* :- Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to state :

(a) whether there are any proposals to recruit at least 1/3 of the Block Development Officers directly by open competitive examinations ; and

(b) whether any awards are instituted to reward the efficient and the best Block Development Officers ?

Dr. M. Chenna Reddy :

(a) and (b) No, Sir.

Salaries to Graduate Village Level Workers

1230—

* 3083 Q.—*Sri K. Mara Reddy* (*Rajampet*) :—Will the hon. Minister for Planning and panchayati Raj be pleased to state :

(a) whether the Government propose to increase the salaries for graduate village level Workers ; and

(b) if so, when it will be implemented ?

Dr. M. Chenna Reddy :

(a) and (b) The Government have since decided to allow higher start of pay of Rs. 100/- p.m. to the Graduate village Level Workers in the existing scale of pay of Rs. 80-150 Orders will issue shortly.

Protected Water supply to Puttoor Panchayat

1231—

* 3343 Q.—*Sri P. Singariah* (*Yerpedu*) :—Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to state :

(a) whether the Protected Water Scheme of Puttoor Panchayat in Chittoor District has been submitted for the sanction of the Government ;

(b) if so the stage at which the said scheme stands ; and

(c) the reasons why it has not been sanctioned so far ?

Dr. M. Chenna Reddy :—

(a) No, Sir.

(b) The detailed investigatioo of this scheme is in progress.

(c) The detailed investigation of the scheme has not been completed and so the scheme has not been sanctioned so far.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయిస్కీము చాలా జిల్లాలలో చాలాశాంక్షన్ చేసినారు. కాని లేట్‌గా శాంక్షన్ చేయటంవల్ల, ఈ ఇన్‌వెస్టిగేషన్ అది కంప్లీట్ కాలేదనే కారణంతో ఖర్చుపెట్టలేకపోతే మార్చి 31 తేదీ తర్వాత, ఆ డబ్బులాప్స్ అవుతుందా ? లాప్స్ అయితే వాటన్నింటిపైనా కొంతఖర్చు పెట్టేటట్లుగా చూస్తారా ?

డా. ఎం. చెన్నారెడ్డి : ఈ సంవత్సరం లేట్‌గా శాంక్షన్ చేయబడిన మాట నిజమే. ఈస్కీము వివరాలు అందరితో సంప్రతించి సర్వే కంప్లీట్ అయ్యే వరకు చేయకూడదని చెప్పటంవల్ల ఎప్పటికప్పుడు వాయిదాపడటం అన్నది దృష్టిలో పెట్టుకొని, సర్వేయింగ్ శాంక్షన్‌తో నిమిత్తంలేకుండా, అది కంప్లీట్‌కాకుండా కూడ కొన్నిస్కీములు శాంక్షన్‌చేసి దాని సర్వేకొరకు అదనమైన స్టాఫ్‌ఇచ్చి యీ సంవత్సరం, వచ్చేసంవత్సరంలోగా ఇదిపూర్తి చేయాలనే ఆలోచనచేయబడింది. ఈ సంవత్సరం రిలీజ్‌చేసేమొత్తములో మెటీరియల్ పర్చేజ్‌చేసి, జిల్లాపరిషత్‌వారు వారిఆధీనంలో ఆస్కీములకు సంబంధించిన గ్రామాలు లెక్కలలో పెట్టుకోవలసినదిగా కూడా ఉత్తరువు ఇవ్వబడింది కాబట్టి లాప్స్ కావలసిన అవసరం లేకుండా పోతుంది.

DEFENCE LABOUR BANKS

1232—

* 1728 Q.—*Sri Vavilala Gopalakrishnayya* :—Will the hon. Minister for Planning and Panchayati Raj be pleased to state:

(a) whether the funds of Defence Labour Banks in Andhra Pradesh along with Mysore and Rajasthan were earmarked for the rehabilitation of the weaker-section of the Community : ;

(b) if so, how it was spent ; and

(c) how much to each item so far ?

Dr. M. Chenna Reddy :—

(a) and (b) : There are no specified instructions in regard to the utilisation of funds of Defence Labour Bank for various schemes relating to the rehabilitation of the weaker sections of the Community. However, the funds of the Defence Labour Banks are being utilised fcr payment of normal wages to landless labourers in villages for the work done by them and in this way the weaker section of the Community is being helped.

(c) Reports so far received indicate that an amount of Rs. 1,55,441 has been spent, for paying the labour employed in the works undertaken by the Defence Labour Banks.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఈ డబ్బును ప్రత్యేకంగా వీకర్ సెక్షన్స్ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగిస్తే బాగుంటుందని రాజస్థాన్ మహారాష్ట్ర వారు ఆలోచించారు. ఈ ఎమర్జెన్సీలో యీడబ్బు వారి ప్రయోజనాలకోసం ఉపయోగ పరచేటట్లు ప్రయత్నంచేస్తున్నారా ?

డా. ఎం. చెన్నారెడ్డి : అధ్యక్షా, వీకర్ సెక్షన్స్‌యొక్క ప్రయోజనాల కొరకు ఉపయోగపడాలి అన్నదాంట్లో స్పష్టంగా నిర్వచనం చేయటం మహాకష్టము. భూమిలేని పేద వ్యవసాయ కార్మికులకు ఎంప్లాయిమెంట్ కలుగజేసి వారికి వేజెస్ ఇవ్వటానికి యీడబ్బు ఉపయోగపడుతున్నది. మైనర్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు, అయా గ్రామాల గ్రామస్థులయొక్క ఆదాయాన్ని పెంచటానికి అవకాశం కలిగేటటువంటి స్కీములకు యీ డబ్బు ఉపయోగపడటంవల్ల, ఇది వీకర్ సెక్షన్సుకు ఉపయోగపడుతున్నదని చెప్పగలుగుతాను. అంతకన్నామించి స్పష్టంగా వీకర్ సెక్షన్స్‌కే ఖర్చుపెట్టడానికి మరేమైనా కార్యక్రమాలు ఉంటే వాటిని ఆలోచించటానికి ప్రభుత్వం సిద్ధంగాఉంది.

శ్రీ కె. గోవిందరావు : మైనర్ ఇరిగేషన్ వర్క్స్‌కు డిఫెన్స్‌లేబర్ బ్యాంక్స్‌డబ్బు ఖర్చుపెడుతున్నామన్నారు. ఏజిల్లాలో ఖర్చుపెట్టారో చెప్పగలరా ?

డా. ఎం. చెన్నారెడ్డి ; ఏఏ జిల్లాలలో ఎక్కడెక్కడ వేటివేటికొరకు ఖర్చుపెట్టారనే వివరాలు చెప్పలేనుగాని, అన్ని జిల్లాలలో ఎంతెంతడబ్బు ఖర్చుపెట్టింది చెప్పగలను. మైనర్ ఇరిగేషన్ స్కీముక్రింద యీ డబ్బు ఖర్చుపెట్టించి ఆ పనులు తీసుకొన్నారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (నర్సంపేట్) : వరంగల్ జిల్లాలో, తరచు తరచోట్ల యీ లేబర్‌బ్యాంక్స్ సరిగా పనిచేయటంలేదనే విషయం మంత్రిగారికి తెలుసునా ?

డా. ఎం. చెన్నారెడ్డి : నా దగ్గర వున్న సమాచారంబట్టి, వరంగల్ జిల్లాలో రు. 8,979 మానిటరీ కంట్రిబ్యూషన్ జరిగినట్లు, దాంట్లోనుండి రు. 2396 ఖర్చుఅయినట్లు తెలుస్తున్నది. అది సంతృప్తికరంగా లేదనేదానితో నేను అంగీకరించటానికి సంసిద్ధంగా ఉన్నాను. ఈ స్కీము మొత్తం రి-ఆర్గనైజ్ కావాలనే ఆలోచనతో కేంద్రప్రభుత్వంవారు ఒక కమిటీ ఏర్పాటుచేసినారు. ఆ కమిటీ రిపోర్టు వారు అంగీకరించారు. దీనికి అదనమైన స్తోమత కలుగజేసి ఒక స్వరూపం ఇవ్వాలంటే, కొంతవరకు రూరల్ మేన్ పవర్ ఎంప్లాయిమెంటు కొరకు ప్లానింగ్ కమీషన్ వద్ద ఉన్నటువంటి డబ్బును కేటాయించి యీ స్కీములతో అనుబంధం చేస్తేనే ఇది ఉపయోగపడుతుందనే అభిప్రాయం యీ కమిటీవారు ఇచ్చినారు. కేంద్రప్రభుత్వంవారు దీనిని అంగీకరించినారు కూడా.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) : అధ్యక్షా, కర్నూలుజిల్లాలో మైనర్ ఇరిగేషన్‌కు యీ పథకం క్రింద ఎక్కడెక్కడ ఎంత ఖర్చుపెట్టారో చెప్పగలరా ?

డా. ఎం. చెన్నారెడ్డి : కర్నూలుజిల్లాలో ఎక్కడెక్కడ అనే వివరాలు నా దగ్గర లేవుగాని, అక్కడ 22,482 రు. వసూలు అయినది. అందులో 14,670 రు.లు ఆ మొత్తం జిల్లాలో ఖర్చుపెట్టటం జరిగింది.

శ్రీ. వి. సత్యనారాయణ (పెనుగొండ) : ఈ లేబర్ బ్యాంక్స్ అనేవి మనరాష్ట్రంలో ఫంక్షన్ చేయటంలేదనే కన్‌క్లూజన్‌కు మంత్రిగారు వచ్చారా ? లేదా ? రిపోర్టులు వస్తున్నవికాబట్టి, పనిచేస్తున్నవని అనుకొంటున్నారా ?

డా. ఎం. చెన్నారెడ్డి : ఆ కన్‌క్లూజన్‌కు రావలసిన పరిస్థితి ఏమీ లేదు. అయితే యీ కార్యక్రమం సమగ్రంగా, సంపూర్ణంగా, ఎఫెక్టివ్‌గా లేదనే మాట యీ అంకెలనుబట్టి స్పష్టంగా రుజువు అవుతుంది. అందువల్లనే కేంద్రప్రభుత్వం దీనిని

గురించి ఆలోచించి ఎదనంగా ఆర్థిక స్తోమత ఇవ్వటానికి. దానిని సరైన పద్ధతిన రూపొందించటానికి ప్రయత్నం జరుగుతున్నది.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి : ఈ రక్షణ శ్రామిక బ్యాంకులకు మొత్తం నిధి ఎంత ఉన్నది ?

డా. ఎం. చెన్నారెడ్డి : మొత్తం 2,21,330 రు. వసూలు అయినట్లు, 1,55,441 రు. ఖర్చుఅయినట్లు నా వద్ద ఉన్న సమాచారము.

శ్రీ పి. గున్నయ్య : ఈ లేబర్‌బ్యాంకుస్లలో ఏఏ జిల్లాలలో ఎంత ఖర్చు చేసింది, ఆ డిటెయిల్స్ సభ్యులకు తెలియజేస్తారా ?

డా. ఎం. చెన్నారెడ్డి : శ్రీకాకుళంజిల్లాలో 5 288 రు. వసూలుచేశారు. దాంట్లో 2,278 రు. ఖర్చుచేశారు. మొత్తం 15 జిల్లాలనుండి వచ్చిన సమాచారం నా దగ్గర ఉన్నది. దానిని టేబుల్‌మీద పెట్టటానికి నాకు అభ్యంతరంలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) : లేబర్ బ్యాంక్స్ విషయంలో కొన్ని టార్గెట్స్ఇచ్చి పైనుండి వత్తిడిచేయటంవల్ల-డబ్బు వసూలు ఖర్చుఅంతా కేవలం కాగితంముపై లెక్కయేతప్ప, అక్కడ డబ్బు వసూలుకాలేదనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

డా. ఎం. చెన్నారెడ్డి : ఇందులో డబ్బు నిల్వ-ఖర్చు ఇదంతా ఉన్నది. 2 లక్షల 21 వేల రు.లలో ఒక లక్ష 55 వేల రు. ఖర్చుపోను మిగతా డబ్బు ఆ జిల్లాలలో అక్కడి పంచాయతీలలో ఉన్నట్లుగా దీని అర్థము. ఏ పంచాయితీలో అయినా ఆ విధంగా సరిగా లేదంటే-అది విచారణచేయిస్తాను. అంతేగాని స్వీపింగ్‌గా వారుచెప్పేమాట నేను అంగీకరించటానికి సిద్ధంగాలేను. ఇది labour bank లో ఉండే organization వసూలుచేస్తున్నది. పంచాయితీ అధీనంలో ఈ డబ్బు ఉంటుంది. 200 రూపాయలకు మించినటువంటి డబ్బు వుంటే nearest post office లో పెట్టడం జరుగుతుంది. general గా పంచాయితీ funds ఏ పద్ధతులు అయితే operation లో ఉన్నాయో ఆ పద్ధతులన్ని దీనిపై operate అవుతాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Minor Irrigation Work ఏదైనా ఉన్నట్లయితే ఉన్నవాళ్ళకే పోతుంది. అందువల్ల హరిజన చేరీలు అక్కడ ఉన్నప్పుడు వాటిల్లో బావులకుగాని లేకపోతే ఆ area లో ఉన్నటువంటి రోడ్లకుగాని పెడితే weaker sections కు అందుతుంది, ఆ విధంగా చేయడానికి ప్రయత్నిస్తారా?

డా. ఎమ్. చెన్నారెడ్డి : ఇప్పుడు minor irrigation అంతా ధనవంతులకే పోతుందనేది సరైనదికాదు. కొన్ని చిన్నవారికి సగం ఎకరం వరకుకూడా ఉపయోగించుకొనే వసతులు ఉన్నాయి. దానికన్నా అదనంగా weaker sections కు మరింత దగ్గరగా ఉండేటటువంటి కార్యక్రమాలు గౌరవసభ్యులు చెప్పినవి ఏమీ ఉన్నా తీసుకోడానికి అభ్యంతరంలేదు హరిజనులది ఒక well ఉంటే ఆ well కార్యక్రమం. Individual beneficier దగ్గర deffered payment పద్ధతిపైన అయినా సరే వసూలుచేసే అవకాశం కూడా యిందులో ఉన్నది. కాబట్టి weaker section కు ఆవిధంగా తోడ్పడానికి వీలు ఉన్నది.

KURNOOL—CUDDAPAH CANAL IMPROVEMENT SCHEME

1233—

* 442 (4759) Q.—*Sri E. Ayyapu Reddy (Put by Sri P. Venkata Krishna Reddy):* Will the hon. Minister for Public Works be pleased to state :

(a) the amount yet un-spent out of the allotted amount of the Kurnool-Cuddapah Canal Improvement Scheme; and

(b) the Heads under which the amount remains unspent?

The Minister for Public Works (Sri A. C. Subba Reddy):

a) Rs. 6,61,178 as in December, 1963.

b)	a) Works	Rs.	5,51,207
	b) Establishment	Rs.	46,033
	c) Tools and Plant	Rs.	7,063
	d) Suspense	Rs.	58,127

శ్రీ పి. సుబ్బయ్య : ఏ ఏ heads క్రింద యిది unspent అయిందో వివరంగా చెపుతారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : వివరంగానే చెప్పాను. కొన్ని అక్కడక్కడ పనులు 7 కోట్ల రూపాయల చిల్లర estimate అయింది. ఆ 7 కోట్ల రూపాయల చిల్లరలో రు. 5,51,000 మిగిలింది. అక్కడక్కడ bridges యింకా కట్టలేదు. అందుచేత ఆ మిగులు ఉన్నది. ఇంకా three months ఉన్నది. మార్చి ఆఖరు వరకు యించుమించుగా అదికూడ ఖర్చు అవుతుందని ఆశిస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య : Bridges క్రింద ఎంత మిగిలి పోయింది? పంటకాలవల repair క్రింద ఎంత మిగిలి పోయింది. Main Canal లో ఎంత మిగిలి పోయింది వివరాలు యివ్వమంటే వారు bridges క్రింద కొంత... యిలా అని చెప్పారు. Vague గా ఉన్నది. అలాకాదు. Bridges క్రింద ఎంత ఖర్చు పెట్టలేక పోయారు. పంట కాలవ క్రింద ఎంత ఖర్చు పెట్టలేక పోయారు. Main Cannal క్రింద ఎంత ఖర్చు పెట్టలేకపోయారో వివరాలు యివ్వగలరా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఆ భోగట్టా యిక్కడ లేదు.

శ్రీ ఎమ్. పిచ్చయ్య : మూడు నెలల కాలంలో 5 లక్షలు రూపాయలు ఖర్చు పెట్టడానికి కావలసిన tenders పిలవడంగాని, దానికి కావలసిన preparations అన్నీ ప్రభుత్వం చేసినదా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : చేసే ఉన్నది. ప్రతి సంవత్సరం రైతుల ఆటంకం వల్లనే యిది నిలిచి పోతున్నది. రెండవ కారు ఒక సంవత్సరం నిలిపి వేస్తే యిది ఎప్పుడో ఖర్చు పెట్టి ఉండవలసి ఉన్నది. ప్రతి సంవత్సరం రెండో కారు కావలసి యున్నది. ఒక month లోపల చేయవచ్చు. రైతులు రావడం రెండో కారు యివ్వడం, తరువాత ఆ month లో యిది చేయలేక పోవడమే జరుగుతోంది. అందువల్లనే నిలిచిందికాని, యింకేవిధంగా నిలపలేదు.

శ్రీ ఎస్. వేమయ్య : Unspent amount కు కారణాలు రెండవ కారువల్లనేనా లేక యింకేదైనా యితర కారణాలవల్ల unspent amount ఉన్నదా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఇంకే కారణాలు లేవు. one month time యిస్తారు. ఆ కాలవ ఎండేటప్పటికి 15,20 రోజులు అవుతుంది. ఇంక 10 రోజులు ఉంటుంది. మళ్ళీ వెంటనే నీరు వదలమని అడుగుతారు. ఈ విధంగా రైతుల ఆటంకం వల్లనే జరుగుతోంది. ఎప్పుడో ఒకప్పుడు రెండో కారు, strict గా ఒక సంవత్సరం మానివేస్తే తప్పకుండా ఆ సంవత్సరం complete అవుతుందని నా అభిప్రాయం.

Electricity supply for Agricultural Purposes

1234—

* 591 (5299) Q.—*Sri A. Ramachandra Reddy (Bhongir):* Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether it is a fact that the Electricity Board was sanctioning electricity for agricultural purposes to new villages provided there was a remuneration of 10% ;

(b) whether it is also a fact that Electricity Board has revised that decision and increased it to 15% from 10% ; and

(c) if so, the reasons therefor?

Sri A. C. Subba Reddy :

The matter relates to Andhra Pradesh State Electricity Board.

a) It is reported that the Board was sanctioning extention schemes for agricultural purposes provided there is a return of 10% on the capital outlay.

b) In may 1963 the Board ordered that the rate of return to be adopted as criterion for sanction of extension schemes should be increased from 10% to 15%. subsequently, in October 1963, the Board reduced the rate of return from 15% to 12½% in respect of new schemes formulated with effect from 1-10-1963. The Board also directed that all schemes formulated and pending sanction as on 1-10-1963 be sanctioned on 10% criterion.

c) The increase of the rate of return from 10% to 12½% as the criterion for extension schemes was considered to be necessary in order to cover a part of the increased charges under Interest, Operation and Maintanance, Depreciation and cost of power.

శ్రీ ఎ. రామచంద్రా రెడ్డి : భారతదేశంలోని యితర రాష్ట్రాలలో కన్న యిక్కడ electricity charges, remuneration ఎక్కువ ఉన్నదని మంత్రిగార్కి తెలుసుగదా? కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యన ఇరిగేషన్ మంత్రి కే.ఎల్. రావు గారి నాయకత్వాన conference జరపడం, అ conference లో భారత దేశంలో అన్ని రాష్ట్రాలలో Uniform rates ఉండాలని నిర్ణయించడం జరిగింది. ఆ rates ను ఈ ప్రభుత్వం యిక్కడ అమలులో పెట్టడానికి ఆలోచిస్తుందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఇంకా uniform rates తయారు కాలేదు. Agriculturists మీద Uniform rate 9 nP. వేయమని కె. ఎల్. రావుగారు

చెప్పారు. మనం ఇప్పుడు వేసినది 8 nP. ఇంకా ఒక నయాపైస జాస్తి వేయమన్నారు కాని తగ్గించమనలేదు ఎప్పుడైనాసరే హిందూ దేశం మీద generalగా Uniform rate కావాలంటే మనం చేసినదానికంటె జాస్తి పోతుంది గాని తగ్గదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : Electrical Schemes 10 % రావడం లేదన్నప్పుడు 10½ % ఎలావస్తుంది. అనేక కారణాలతో గవర్నమెంటు expenses పెరిగినవని rate of remuneration పెంచడం సరైనదా. అట్లా అయినప్పుడు ఎక్కువ స్కీమ్స్ రావడానికి అవకాశం ఉన్నదా.?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : 10 % అనేది 1947 లో మద్రాసు గవర్నమెంటులో ఉన్నప్పుడే చేసినది. అప్పుడు ఏ criteria తో చేసినారంటే interest 3½%, operation and maintenance charges 3½% depreciation 2½ % Cost of power 1 % మొత్తం 10 % ఇప్పుడు Interest 4.2 % operation and maintenance 7.2% depreciation 3.5% cost of power 3.3%. Actual calculation 18.2 % అవుతుంది. అప్పటికి యిది కొంత తగ్గించాలి ఇదంతా చేయకూడదని 12½ % పెట్టాము. గాని ఎదో గిట్టకుండా ప్రజలడబ్బు తీసుకుపోయి కొంతమందికి యివ్వడం మంచిదికాదని నా అభిప్రాయం.

ELECTRIFICATION TO VILLAGES

1235—

* 1522 Q.—*Sri N. Venkataswamy (Put by S. Vemayya)* :-Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether the rules with respect to the procedure of extending electricity to the new villages as well as new house-connections during emergency have been modified in any manner; and

(b) if so, the particulars thereof?

Sri A. C. Subba Reddy :

(a) The matter relates to the Andhra Pradesh State Electricity Board. The Board has reported that the rules regarding the procedure of extending supply to the new villages as well as new house connections have not been modified during emergency.

(b) Does not arise.

ELECTRIFICATION FOR BADAGATTUPALLE VILLAGE

1236—

* 1781 Q.—*Sri C. D. Naidu (Chittoor)* :—Will the hon. Minister for Public works be pleased to state :

(a) whether agreements for electrification were collected from the consumers of Bodagattupalle village of Chittoor Taluk and District ; and

(b) if so, when the scheme will be taken up ?

Sri A. C. Subba Reddy :

(a) No, Sir,

(b) The scheme is being considered by the State Electricity Board.

శ్రీ సి. డి. నాయుడు : ఈ స్కీము, దీనితోపాటు 4, 5 స్కీములు చిత్తూరు తాలూకాలో తయారై 4 సంవత్సరాలు అయింది. అందరికీ తెలుసును. చిత్తూరు తాలూకాలో ఎటువంటి ప్రాజెక్టులేదు. రైతులంతా బావులపై ఆధారపడి ఉన్నారు. ఈస్కీము చిత్తూరు తాలూకాకు యివ్వడానికి ప్రభుత్వానికి యిష్టం ఉన్నదా లేదా తెలియజేయాలని నేను అడుగుతున్నాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : రాష్ట్రంలో అన్నితాలూకాలలో కంటె చిత్తూరు తాలూకాలో జాస్తి Villages electrify అయినాయి వెనుకబడిన ప్రాంతానికి సహాయం చేయాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం. మొట్టమొదట 15 % remuneration రావాలనే ఉద్దేశ్యంతో order పోయింది మళ్ళీ change చేసి 1-10-1963 సంవత్సరం ముందున్నది కాబట్టి 15 % లెక్కనే మళ్ళీ తీసుకోవలసిందని ఉత్తరువులు పోయినాయి. ఆప్రకారం ఆ estimates అన్నీ supervise చేస్తారు.

శ్రీ పి. రాజగోపాల నాయుడు (తవనంపల్లె): మంత్రిగారు చెప్పింది సరియైనది కాదనినేను అనుకుంటున్నాను. ఈ తాలూకాలో మాత్రం రాష్ట్రంలో అన్ని తాలూకాలలోకంటే హెచ్చుగావున్నది. చిత్తూరు జిల్లాలో యింకా సర్వేకూడా పూర్తి కాలేదు. మూడు నాలుగు గ్రామాలకంటే హెచ్చుగా ఇచ్చివుండలేదు. వారికి information యీవిధంగా ఎలావచ్చిందో తెలియడంలేదు.

Mr. Speaker : It is a sub-taluk ?

Sri P. Rajagopal Naidu . It is a separate taluk, Sir.

Sri A. C. Subba Reddy : It is in Chittoor taluk, Sir.

Sri P. Rajagopala Naidu : Whatever it my be, it is a separate thing.

RURAL ELECTRICITY SCHEMES IN CHITTOOR DISTRICT

1237—

* 2324 Q.—*Sri C. D. Naidu :* Will the hon Minister for Public Works be pleased to state :

how many rural electricity schemes have been taken up during this year in Chittoor District.

Sri A. C. Subba Reddy : The Board has reported that 22 spill-over schemes are under execution during this year.

శ్రీ సి. డి. నాయుడు : ఈ స్కీము ౧౦ సంవత్సరములుగా పెండింగుగా వున్నది ఈ శాసన సభకు వచ్చినప్పటి నుండి నేను దానిపై రిప్రజెంట్ చేయడం జరుగుతున్నది. రైతులు పడుతున్న బాధను అర్థం చేసుకొని, వెంటనే యీ స్కీము తయారు చేసి వారికి అందజేస్తారా. అని అడుగుతున్నాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : 22 స్పిల్లోవర్ స్కీమ్సు 78 లక్షల ఖర్చుతో వున్నాయి. 63-64 లో complete అవుతాయి.

TARIFF RATES

1238—

* 2484 Q.—*Sri C. Balireddy (Pulivendala) :* Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether there is any difference between Telengana Tariff and Andhra Tariff for the Electricity Supply to bulk power consumers ; and

(b) the tariff rate applied to Sirpur Paper Mills ?

Sri A. C. Subba Reddy : The matter relates to the Andhra Pradesh State Electricity Board.

a) Prior to 1–3–1963, there was difference between the two rates. After 1–3–1963, uniform tariff rates have been introduced in both the regions.

b) Telengana tariff was supplied to M/s. Sirpur Paper Mills in accordance with the provisions of the agreement prior to 1–3–1963. Subsequent to this date uniform tariff rates are being levied.

శ్రీ సి. బాలిరెడ్డి : అప్పటి రేటు, యిప్పటి రేటు ప్రకారం ఆభేదం వలన సిరిపూర్ మిల్లు విషయంలో ప్రభుత్వానికి ఎంత నష్టం వస్తుంది?

ఎ. సి. సుబ్బారెడ్డి : ఆంధ్ర, తెలంగాణాలలో ఒక్క సిరిపూర్ మిల్లుకే కాదు బెజవాడలో ఆ రేట్సు వున్నవి. ఆ రేట్సు యిచ్చారు. '63 నుండి రాష్ట్రం లోని అన్ని చోట్ల ఒకే రేటు ఏర్పాటు చేశారు. దీని ప్రకారం యిస్తున్నారు. మరి కొన్ని ప్రశ్నలు వెయ్యకుండా వుండడానికిన్ని వివరాలు యిస్తాను. Rates as per Andhra— తెలంగాణాలో యింతకు ముందు fixed charges Rs. 6/– కిల్ వాటికి వుండేది. ఆంధ్రలో for the first two thousand KVA. for the first 2000 KVA...6.125; for the next 3000 KVA 5.6 and next 5000 KVA ..4.125; the next excess of 10,000 is 4.00 ఆ విధంగా వుండేది. ఇప్పుడు అంతా ఒకటి చేయడమైనది. అది— first 800 K. Ws. 8 np. per K.W., next 1500 ..7; next 3000 is 6 and over 5000, balance in excess of 5000 is 5 np.

Mr. Speaker : Ultimately you have not answered the question. ఆ విధంగా చేసిన తర్వాత ఎంత నష్టం వస్తుంది?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి : నష్టం per K. W. చెప్పగలను గాని, అంతా చెప్పడం కష్టం. అక్కడ యిక్కడ రేటు ఎట్లా వుండేదో, రేటు యిప్పుడు ఎట్లా వున్నదో చెప్పాను.

శ్రీ యం. హరిశ్చంద్ర ప్రసాద్ : యూనిఫారమ్ టారిఫ్ నిర్ణయించినట్లుగా మంత్రి గారు చెప్పారు. అలా యూనిఫారమ్ టారిఫ్ నిర్ణయించడంవల్ల కొన్ని ప్రత్యేకమైన పరిశ్రమలు మన రాష్ట్రంలో ప్రారంభించడానికి వీలు లేక పోతున్నదనే విషయం ప్రభుత్వానికి తెలుసా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఇది ఇండస్ట్రీస్ డిపార్టుమెంటును అడగవలసిన ప్రశ్న.

శ్రీ యం. హరిశ్చంద్ర ప్రసాద్ (తణుకు) : పరిశ్రమలను ప్రారంభించాలన్నప్పుడు ఇండస్ట్రీ" డిపార్టుమెంటు పైనే కాదు, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు పై కూడా కొంత బాధ్యత లేకపోలేదు. ప్రస్తుత పరిస్థితులలో మన ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు ఎక్కువగా లేకపోవడానికి గల కారణం యీ యూనిఫారమ్ టారిఫ్ పెట్టడమేనని ప్రభుత్వం తెలుసుకుని అందుకు అవసరమైన చర్యలు తీసుకొన వలసినదిగా తమ ద్వారా సూచిస్తున్నాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఆ బోర్డులో ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు సంబంధించినవారు కూడా వున్నారు. వారు ఆ ఇంటరెస్టుకూడా చూస్తూ వుంటారు, ఈ టారిఫ్ యింకా lower చేసినట్లయితే బోర్డుకు యింకా నష్టం వస్తుంది. వీలయినంత వరకు ఎక్కువ పరిశ్రమలు వచ్చేట్లు, ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టం రాకుండా వుండేటట్లు చూడాలి

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడగుల) : వారు ఇచ్చిన యీ రేట్సు మద్రాసులో యిండస్ట్రీస్‌కు యిచ్చే రేట్సుతో ఏ విధంగా కంపేర్ అవుతాయి, యిండస్ట్రీ వైజ్‌గా?

Sri A. C. Subba Reddy :I have no information at present Sir.

Sri Tenneti Viswanadham : It is worthwhile for the hon. Minister to get that information?

Sri A. C. Subba Reddy : We got that information before we enhanced these rates and we have not enhanced it much above the other States.

Sri Tenneti Viswanatham : When you have got the information why did the hon Minister say that he had no information?

Sri A. C. Subba Reddy : I said that I have no information at present, Sir.

యం. హరిశ్చంద్ర ప్రసాద్ : ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టం వస్తున్నది అంటున్నారు. అలాంటప్పుడు కొన్ని ప్రత్యేకపరిశ్రమలకు గవర్నమెంటువారు సబ్సిడీ యివ్వడంద్వారా మన రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : బహుశా, యీ subject తప్పకుండా Industries Department ఆలోచనలో వుంది వుండాలి.

REGULARISATION OF THE SERVICES OF DY. CHIEF ACCOUNTANTS AND ACCOUNTANTS

1239—

* 3177 Q.—*Sri V. Satyanarayana :* Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether it is a fact that the services of Deputy Chief Accountants and Accountants have not been regularised for the last ten years in the Electricity Department particulary in the office of the Chief Controller of Accounts, Electricity Departments ; and

(b) if so, the reasons therefor?

Sri A. C. Subba Reddy :

(a) & (b) The services of Deputy Chief Accountants and Accountants appointed after 1-11-1956 in the Electricity Department have not yet been regularised. The Chief Engineer, Electricity (Projects & Board) sought certain clarifications regarding the classification of the posts of Accountants and Deputy Chief Accountants in the Electricity Department for the purpose of regular appointments being made to these posts and the matter is under examination of the Government. A decision in the matter is expected to be taken shortly and thereafter action will be taken to regularise the services of all Deputy Chief Accountants and Accountants appointed under the emergency provisions of the rules.

శ్రీ వి. సత్యనారాయణ : 1956 సంవత్సరం నుండి కూడ రెగ్యులరైజ్ కాలేదని మంత్రిగారు చెప్పారు. 8 సంవత్సరాలు దాటింది. త్వరలో ఒకనిర్ణయం తీసుకుంటాం అంటున్నారు. 8 సంవత్సరాలు సర్వీసు వున్నప్పటికీ. యిప్పటికీ రెగ్యులరైజ్ కాలేదని అర్థమవుతున్నది. ఇంతకాలంలోగా రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం హామీయిస్తుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఎంత త్వరగా వీలయితే అంత త్వరగాచేస్తాం.

శ్రీ వి. సత్యనారాయణ : టైముకావాలి. ఇప్పటికి 9 సంవత్సరాలు కావస్తున్నది. ఇంకా అయిదారేళ్ళు పడుతుందా ? 'త్వరగా' అంటే అర్థం యేమిటి ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఎంత త్వరగా వీలయితే అంత త్వరగానండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇప్పుడువారు సర్వీసులో వున్నారనుకుంటాను. రెగ్యులరైజేషన్ కాకపోవడంవల్ల payment లో కష్టంవస్తుంది. క్రిందటి తడవ అడిగితే ఉదాహరణలు చెప్పమన్నారు. నేనుచెప్పకుండానే వారికే ఉదహరణాలు దొరుకుతున్నాయి. అప్పుడు వారిచ్చిన హామీ యిప్పుడు ఉపయోగ పడుతుందేమో చెప్పగలరా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఇక్కడ కొంచెం యిబ్బంది వున్నది. అందు వల్ల ఆలస్యం అవుతున్నది. ఇక్కడ రీజియనల్, స్టేట్‌వైజా అనే విషయమున్నది. రీజియనల్ అయితే ఒకవిధంగాను, స్టేట్‌వైజ్ అయితే యింకొక విధంగాను చేయ వలసి వుంటుంది. దీనిని సమన్వయం చేయవలసి వున్నది. రీజియనల్ అంటే తెలంగాణా ఆఫీసర్సుకి కొంతలాభం వుంటుంది. స్టేట్‌వైజ్ అయితే కొంతనష్టం వస్తుందేమో. దీనిని సమన్వయంచేయడంలో కొంత ఆలస్యం జరుగుతున్నది. త్వరగా చేయడానికి ప్రయత్నంచేస్తాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అదినిజమే. ఇబ్బంది వున్నది అన్నారు. 8 సంవత్సరాలు తేలకపోతే, ఆతర్వాతమాత్రం తేలుతుందని నమ్మకం ఏమిటి ? ఒకప్పుడు గవర్నమెంటు బ్రాంచిగావుండేది యిప్పుడు బోర్డుక్రిందకు వెళ్ళింది. ఇంకోబోర్డు వచ్చేంతవరకు వారు ఆగవలసిందేనా. ఈ విధంగాచేస్తే క్రింది ఆఫీసర్సుకి ప్రభుత్వంపై విశ్వాసం ఎట్లావస్తుంది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : విశ్వాసంపోలేదు. బాగానేవుంది. ఈ యిబ్బంది ఉన్నదని ఆఫీసర్సికి తెలుసు. అందుకే వారు వత్తిడిచేయకుండా వున్నారు. ఈ రెంటినీ సమన్వయంచేసి, త్వరగా దీనిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని మనవి జేస్తున్నాను. గెజిటెడ్ ఆఫీసర్సు అయితే స్టేట్‌వైజ్ ఆఫీసర్సు అవుతారు. ట్రాన్స్ ఫర్ throughout the province వుంటుంది. వీరు గెజిటెడ్ కాదు. ఈవిషయంలో జీవోరెండు అభిప్రాయాలు యిస్తున్నది; ఆ రెండు అభిప్రాయాలు సమన్వయంచేసి త్వరగా పరిష్కరిస్తామని మరొకసారి మనవిచేస్తున్నాను.

Power Produced at Machkund

1240—

* 3623 Q.—*Sri E. Ayyapu Reddy (Midthur)* : Will the hon. Minister for Public Works be pleased to state :

(a) the total power in Kilowatts produced at the Machkund ; and

(b) whether the power potentialities in the project have been completely exploited?

Sri A. C. Subba Reddy :

(a) 1,14,750 Kilowatts.

(b) Yes, Sir.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి : మొత్తం పవర్ అంతా ఆంధ్రదేశానికే వస్తుందా, లేక ఒరిస్సా రాష్ట్రానికి కూడా కొంత భాగం పోతుందా, పోతే, ఎంత భాగం పోతుంది?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : వారికి కొంత భాగం వుంది. ఆ భాగం ప్రకారం వారు తీసుకోనడం లేదు. 10 M. G. తీసుకుంటున్నారు. తక్కినది మనం వుపయోగించుకుంటున్నాం. వారికి రాయల్టీ కడుతున్నాం.

colleges in the country. But according to the recommendations of the Committee, the Shudha Ayurvedic Course shall consist of 6½ years' study after admission to the college leading to the award of the degree of 'Ayurvedacharya' (Bachelor of Shuddha Ayurvedic Course).

When the Government of India called for the views of the State Government on the recommendations of the Vyas Committee, this Government examined the curriculum and syllabus recommended by the Committee in consultation with the Andhra Board for Ayurveda and the Board of Indian Medicine (Telangana) and they considered that, instead of the course recommended by the Committee, a course of about four years would be more appropriate and suitable for adoption in this State. The following considerations weighed with the Government in arriving at the above decision:—

(i) It was expected that the Vyas Committee would recommend a curriculum of about 4 years' study as indicated in the terms of reference to the Committee, namely to suggest a course extending to over four years, but the course recommended by the Committee was for 6½ years;

(ii) The duration of the course was more or less on par with M.B.B.S. course and the students who pass this course may be inclined to aspire for pay and status on par with M.B.B.S. doctors;

(iii) The students qualifying in the course of such long duration and specialisation will be prone to settle in towns and cities only and will not be willing to reside in rural areas and cater to the medical needs of rural population;

(iv) In view of the great demand for medical services in the rural areas, the need is for adopting a simpler and shorter course of Ayurveda and securing a larger number of qualified

candidates in a short time consistent with maintenance of reasonable standards;

(v) For imparting greater specialisation in certain branches of Ayurveda, it would be more desirable to start a few Post-Graduate Training Centres than adopting an ambitious and lengthy curriculam in all the Colleges for getting qualified practitioners to serve in rural areas.

The State Government accordingly ordered that two Committees be appointed to work out the details of syllabi for the proposed four years course in Shudda Ayurveda and Pure Unani to be introduced in the Government Ayurvedic and Unani Colleges at Hyderabad from the next academic year. The Committees are expected to finalise the syllabi in time to enable the Government to run the courses from June 1964.

The Rules issued under the Medical Act No. 1 of 1312 Fasli of the erstwhile Government of Hyderabad provide for the constitution of the Board of Indian Medicine for the Telangana area with 8 non-official members and 3 official members. The following are the present non-official members of the Board of Indian Medicine:

		Registered No.
1)	Sri V. T. V. Ramanujaswamy, Lingamaplli, Hyderabad.	356 (Ay.)
2)	Sri B. S. Lakshmanacharyulu, Secunderabad.	Not registered,
3)	Sri Pandit Pradyumnacharyulu, Gowliguda, Ram Mandir, Hyderabad	187 (Ay.)
4)	Sri Moinuddin Ahmed Jhajari, Hyderabad.	572 (Unani)
5)	Sri Prankush Das, Hyderabad.	304 (Ay.)

6)	Sri Hakeem Deccani, Hyderabad.	339 (Unani)
7)	Sri T. Seshachari, Hyderabad.	466 (Homoeo)
8)	Sri K. Naganna, M. L. A.	127 (Ay.)

Under the provisions of the existing rules, there shall be two Unani Private practitioners, two Ayurvedic private practitioners, one Homoeopathic practitioner and 3 others who need not necessarily be practitioners of any systems of Medicine on the Board of Indian Medicine. Of the above eight members, Sri B. S. Lakshmanacharyulu is not a registered practitioner, but his nomination on the Board on that account is not objectionable.

Rule 4 (1) of the rules referred to above lays down that subject to such orders as the Government may from time to time issue, every non-official member shall hold office for a period of three years from the date of appointment and shall be eligible for reappointment for a further period of three years on the recommendation of the President. It will be seen that, even though the term of non-official members should normally be three years in the first instance subject to reappointment, if necessary for another term of three years, this stipulation is subject to any orders that Government may think fit to issue. Hence, there is no objection under the Rules for a member to continue on the Board for more than six years, if the Government so decide.

In the normal course, new members are nominated when the Board is reconstituted, but at the same time there is no objection or prohibition according to the rules, to the continuance of a member for more than two terms or 20 years if the Government feel that such continuance will be in the public interest, and renominate him accordingly. In fact, the Government have not laid down any policy in regard to the membership on the Board of Indian Medicine for more than 20 years.

re : CONVERSION OF RAJAHMUNDRY PAPER MILLS INTO A JOINT STOCK COMPANY

శ్రీ ఎ. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, ఈ మధ్యనే మంత్రిగారు statment Table మీద పెట్టారు. ఆ statement చూచినప్పుడు కూడా మనకు ఈ Paper Mills కు సంబంధించిన యంత్రాలన్నీ 1960 నవంబరులో జరిగిన ఒంబడిక ప్రకారం, డిసెంబరు 1962 నాటికి రావాలని, యంత్రాలు స్థాపించాలని, పని ప్రారంభించాలని నవంబరు 1960 లో అభిప్రాయపడ్డారు. దీనికి రెండవ ప్రణాళికలో amount కూడా కేటాయించడం జరిగింది తరువాత ఇప్పుడు అనేకసార్లు శాసన సభలో చర్చకు వచ్చింది. ఈ శాసనసభలో ఉండేటటువంటి శాసన సభ్యులందరు కూడా ఇది private రంగానికి వదలిపెట్టడం సరియైనది. కాదని ప్రభుత్వమే దీనిని నిర్వహించాలని చెప్పడం జరిగింది. దీని మీద కేంద్రప్రభుత్వానికి, ప్రధాన మంత్రికి కూడా వ్రాయడం కొంతమంది శాసన సభ్యులు, ప్రజలు కేంద్రమంత్రికి వ్రాయడం దానిపైన Planning Commission కు refer చేయడంకూడా జరిగిందని మంత్రిగారు తమ ప్రకటనలో కూడా చెప్పారు. అయితే మంత్రిగారు ఇక్కడ ఇంకొక కొత్తవిషయము తీసుకొని వచ్చారు.

"In the Industrial Policy resolution of the Government, paper is included in the industrial development and it should be left to the private sector." అని చెప్పారు. అయితే Industril policy statement లో ఇవి private రంగము లో ఉండవచ్చునని ఉన్నవిగాని ప్రభుత్వ రంగములో ఇదివరకే ఉన్నటువంటి పరిశ్రమలను private రంగముకు ఇవ్వాలని ఎక్కడా చెప్పలేదు. అది సరిఅయినదికూడా కాదు. ఒకవేళ రెండవ ప్రణాళికలో మూడవ ప్రణాళికలో దీనికి డబ్బు కేటాయించి, ఇది 1962 నవంబరుకు protection లోకి తీసుకురావలెనని ఉన్నప్పటికి, ఈ రోజున, 1964 మార్చిలో ఉన్నాము: ఈనాటికి కూడా, అసలు ఆ కార్యక్రమం ప్రారంభించలేకపోవడం జరుగుతున్నది. దీనికి చాలా కాలయాపన జరగడం అనేది ప్రధానంగా కన్పిస్తున్నది. ఇక, ఇంత చర్చ జరిగినతరువాత మొత్తము ఆంధ్ర ప్రజానీకము, ఇక్కడ ఉండేటటువంటి శాసన సభ్యులు అందరుకూడా ఇది ప్రభుత్వ రంగములో ఉండాలనికోరుతున్నప్పటికి ప్రభుత్వము కొత్తగా దాంట్లో Joint stock company చేయాలని. దాంట్లో one-third shares మాత్రం ప్రభుత్వము ఉంచుకొని, మిగతావి private రంగానికి ఇచ్చివేయాలని చెప్పడానికి కారణాలు చూపుటంటే "It would be a Government company and would be normally non-eligible for credit facilities from finance bodies like the Industrial Finance Corporation of C. A. C. I. or the Life Insurence Corporation." అని చెప్పారు. ప్రభుత్వ రంగములో ఉంటే ...

టికి అప్పులు తీసుకోడానికి అవసరంలేదు. కాబట్టి ఈ working capital కూడా ముఖ్యంకాదు కాబట్టి దీనిని అంతాకూడా private రంగమునకు వదిలిపెట్టాలని చెప్పడం జరుగుతున్నది. ఇది సరిఅయినది కాదని ఆంధ్రదేశములో ఇంత ఆందోళన చెందేటటువంటి సమస్యగా ఇది ఉంటునప్పుడు. ఈ Paper Mills ను ప్రభుత్వ యాజమాన్యములోనే ఉంచడానికి ప్రభుత్వము steps తీసుకోవలసిన అవసరం ఉన్నది. అంతేకాని దీనిని Joint stock Company గా చేయడం అనేది సరిఅయినది కాదు అనేదే ప్రభుత్వము దృష్టికి తీసుకురావడానికి ఈ call attention తీసుకురావడం జరిగింది. ప్రభుత్వము గతంలో ఎన్నో సంవత్సరాలనుంచి పిటిలో లాభాలు వస్తున్నాయని అనేక రకాలుగా చూపిస్తూ వచ్చారు. కాని ఇప్పుడు కొత్తగా మంత్రిగారు ఇచ్చిన statement లో ఈ ముడి పదార్థాలు unbleached craft paper కిని పెర్కొనటం జరిగింది Tariff Commission నివేదిక ప్రకారం కార్యక్రమాన్ని పొందడం మూలంగా ఈ unit కు నష్టం వస్తుందని చెప్పారు. అయితే ఈ నష్టం విషయం చాలా విచిత్రంగా ఉన్నది. ఈ విషయం గురించి చర్చలు జరిగినాయి. Government audit ఏదీ లేకపోతే వచ్చేటటువంటి లాభాలని ఎలా లెక్కకట్టాలనే విషయంలో నా అభిప్రాయం ఏమిటంటే, ప్రభుత్వ audits కును, private రంగములో ఈ వ్యాపారములో జరిగేటటువంటి audits కున్న. వ్యత్యాసం ఉన్నదని విషయాన్ని కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. అయినప్పటికి, ప్రభుత్వము మాత్రము దీనివలన నష్టం వస్తుందని చెప్పడం ఈ నష్టం ప్రభుత్వ రంగంలో ఎందుకు వుండాలి, కనుక private రంగంలో దీనిని ఎందుకు విడిచిపెట్టకూడదనే ప్రజాభిప్రాయాన్ని ఈ వైపు మరల్చడానికి ఈవిధంగా చెప్పారా అని ప్రభుత్వము యొక్క వైఖరిని ఆలోచించ వలసిన అవసరం ఏర్పడుతున్నది. అందువల్ల ఈ విషయంలో చూచినప్పటికినీ ప్రభుత్వము రెండవ ప్రణాళికలో, మూడవ ప్రణాళికలో చేస్తామని చెప్పినటువంటి వాగ్దానాలు స్పష్టంగా నిర్వహించేటటువంటి స్థితి రావడంలేదని. ఇతర రంగాలలో డబ్బు కావాలనే కారణంతో దీనికి పెట్టదలచు కొన్నటువంటి 6 కోట్ల రూపాయలు, ఇతర రంగాలకు మారుస్తుందనే కారణం చెప్పుతూ దీనిని private రంగానికి ఇవ్వడం సరిఅయినది కాదు అనేది ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ఈ call attention motion ఇవ్వబడింది.

THE MINISTER FOR INDUSTRIES (*Sri M. N. Lakshminarsiah*): Sir, it is a fact that the Government have decided to convert the

Rajahmundry Paper Mills into a joint stock company. Some parties have shown interest in the proposal and are prepared to promote the joint stock company. After the company is formed, it is expected that it will go into the market to raise a part of the capital when the public will have an opportunity of taking shares. The Government have received advice of the Deputy Chairman, Planning Commission. He has pointed out that this is primarily a matter to be settled by the State Government in their discretion. He suggested that the State Government might explore the possibility of converting the Andhra paper Mills into a joint stock company, with the amount spent by the Government being treated as share capital of the Government. Though the question raised by the Member has been answered, generally the reasons for Government taking these decisions have not been adequately understood by the Member. I have therefore laid a detailed note on the Table of the House giving the reasons for the Government's decision. As the Members would see from that statement the decision is based solely on the fact that the Government have been finding it increasingly difficult to provide amount in adequate measures and in time for the completion of this project.

When the Andhra Paper Mills accounts were discussed a few days back, a suggestion was also made by some Members that the Government have shown the mill as working at a loss by debiting interest charges on the capital envisaged in the new plant and that this has been done to justify the proposed sale of the mill. It is well-known that the accounts are maintained in the manner laid down by the Auditor-General for all Government commercial undertakings and are audited by the Accountant General every year. There has been no deviation from the established parctice in the maintenance of the accounts by the A.P. Mills. I have explained this fact also in detail in the statement laid on the Table of the House. I hope with these clarifications Members would be able to appreciate the circumstances under which Government had to take this decision.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1964-65—VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND NO. XXVI-LABOUR AND EMPLOYMENT-Rs. 35,50,000/-

శ్రీ వి. సత్యనారాయణ : అధ్యక్షా, నిన్నను, ఈ త్రైపాక్షిక సంఘాలను గురించి నేను మాట్లాడుతూ ఉంటిని. అప్పుడు Contract Labour పరిస్థితులను గురించి విచారణ జరిపేందుకు నియమించ బడినటువంటి Committee, అది సంవత్సరం క్రితం నియమింప బడినప్పటికినీ, ఈనాటి వరకు అది ఏమి పనిచేయ లేక పోయిందనే విషయం మనవిచేశాను. దానికి ప్రధానమైన కారణము ఆ Chairman గా నియమింప బడినటువంటి ఆయన ఉండేదేమో పై విశాఖపట్నం అయితే, ఆయన ఆఫీసు ఇక్కడ హైదరాబాదులో ఉంటున్నది. వైజాగ్ నుంచి ఇక్కడికి రాకపోవడానికి ఆయనకు ఆ ప్రయాణ ఖర్చము ఇవ్వకపోవడమే ప్రధాన కారణం, ఆ కారణంగా ఆయన ఆ కమిటీకి Chairman గా ఉండను అని రాజీనామా ఇచ్చారు. ఒక వారము రోజుల క్రితం మరొకరిని Chairman గా నియమించారు. ఈ report లో ఏమి వ్రాశారంటే, ఈ కమిటీ యొక్క పని త్వరగా పూర్తి చేయ బడుతుందని భావింప బడుతుందని అన్నారు. మళ్ళీ నాకు అందిన సమాచారం ఏమి టంటే, ఈ కొత్త Chairman గారు కూడా రాజీనామా పెట్టారని, అంటె, వేల సంఖ్యలో ఉన్నటువంటి Contract Labours వాళ్ళకు చట్టబద్ధంగా రావలసిన సౌకర్యాలు ఏలాంటివి పొందకుండా అవస్థ పడుతూ ఉంటె, సంవత్సరం క్రితం ఏర్పాటు చేయబడినటువంటి Engineering Committee ఈనాటి వరకు ఒక సమావేశము కూడా జరపకపోగా, ఇప్పుడు అసలు ఆ కమిటీ ఉన్నదా లేదా అని అనుమానపడే పరిస్థితి ఉన్నది. ఈ విషయంలో, ప్రభుత్వము, Labour Department నిర్లక్ష్యంగా ఉన్నారని, ఈ ఘటన చాలా స్పష్టంగ తెలియజేస్తున్నది. ఇలాంటి నిర్లక్ష్యం పెట్టుకొని, మరి రాష్ట్రంలో పారిశ్రామిక సంబంధాలు మంచివిగా ఉండాలంటె, ఏ విధంగా ఉంటాయి? ఇక పోతే, Implementation and Evoaluation Committee అని చెప్పి ఒక యంత్రంగాన్ని నియమించారు. యజమానులకు, కార్మికులకు మధ్య తగాదాలు వస్తే వాటిని పరిష్కారం చేయడం కోసం ఆ కమిటీ ఉన్నప్పటికీ కూడా, ఈ కమిటీకి బాధ్యత వహించినటువంటి ఆఫిసరు ఈ కమిటీ సభ్యులతో సంప్రదించకుండానే ఆయన arbitrary గా యజమానులకు, కార్మికులకు మధ్య వచ్చినటువంటి తగాదాలను పరిష్కరిస్తున్నాడు.

కోపి అతి దొరవ చూపించే ఉత్సాహంతో సమస్యలు పరిష్కరించడానికి పూను కొంటున్నారా అంటే అదిలేదు. ఆయన ఏ కేసుల్లైతే పరిష్కరిస్తున్నాడో అవి కొద్ది నెలల్లోనే తిరిగి రగులుకొని పారిశ్రామిక సంబంధాలు చెడిపోవడం జరుగు తోంది. కలెక్టివ్ అగ్రిమెంట్సు ఇంప్లిమెంటేషన్ చేసే విషయంలో తగాదాలు

వస్తే 39 పరిష్కరించామని, ఇంకా 16 పెండింగులో ఉన్నవని చెప్పారు. అలాగే ఆయా యూనిట్సులో ఉండే కార్మికుల సంఖ్యను బట్టి మెజారిటీ కార్మికులు ఆమోదించిన సంఘాన్ని గుర్తించే సందర్భంలో 26 కేసులు వస్తే 7 కేసులు పరిష్కరించాము. ఇంకా 19 కేసులు పెండింగులో ఉన్నవి అంటున్నారు. 55 అవార్డ్సు విషయంలో 39 పరిష్కారం అయినవని చెప్పినప్పటికీ వాటిలో మళ్ళీ కొత్త తగాదాలు తల ఎత్తినవంటూ ఆ తగాదాలు సక్రమంగా పరిష్కారం కాలేదని అందుకు ఒక కమిటీని పెట్టి, అది neglect చేసి ఆ ఇంప్లిమెంటేషన్ కన్సిలియేషన్ ఆఫీసర్ ఆర్బిట్రరీగా ప్రవర్తించిన అవసరం లేదు. యూనియన్స్‌ను రికగ్నైజ్ చేయుటలో Code of discipline ప్రకారం మెజారిటీ యూనియన్సును గుర్తించాలి. ప్రైవేటు ఎంప్లాయర్స్ విషయంలోనే కాదు, ప్రభుత్వ డిపార్టుమెంట్సులో. ప్రభుత్వ under-takings మెజారిటీ యూనియన్సు సెంట్రల్ గవర్నమెంటు లేబరు డిపార్టుమెంటు verification చేసినవి. 1½ సం॥ అయినాది. ఈనాటివరకు recognition ఇవ్వ లేదు. Highways, Medical Department, Electricity Department unions కు ఈనాటివరకు recognition ఇవ్వలేదు. ప్రభుత్వంలో ఉన్నటువంటి డిపార్టుమెంట్సే ఈ విధంగా violate చేస్తుంటే సరిదిద్దుక పోవడం విచారకరమైన విషయం.

వేతనాల సంఘం సిఫార్సుల గురించి ఉన్నది. మన పారిశ్రామిక విధానానికి పారిశ్రామిక సంబంధాలకు మూలమైన చాప్టర్ ఇది. ఎక్కడెక్కడ ఏవిధంగా పరిశ్రమలలో తీవ్రమైన పరిస్థితులు ఏర్పడినవో దీనిలో చూస్తే తెలుస్తాయి. బీడీ పరిశ్రమలో 40 వేల మంది ఈ మధ్యనే పెద్ద సమ్మె చేశారు. కారణం ఏమిటి? బీడీ పరిశ్రమకు Minimum Wages Committee 1960 లో నియమించటం జరిగింది. కాని బీడీ యజమానులు ఆ రికమెండేషన్సును అమలు జరుపకుండ హైకోర్టుకు వెళ్ళి లిటిగేషన్ తెచ్చారు. 1962 దాకా ఆ కేసును పొడిగించే ప్రభుత్వ నిర్ణయం చెల్లనేరదని కార్మికులకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. ఇంకొక కమిటీని నియమించారు. 63 నుంచి హైకోర్టుకు వెళ్ళి లిటిగేషన్ ప్రారంభించడం జరిగింది. ఈ విధంగా గవర్నమెంటు యొక్క రికమెండేషన్సు అమలు జరుపకుండ ఎంప్లాయర్సు కావలసినన్ని చిక్కులు కలిగిస్తున్నారు. వాటిని అధిగమించడానికి గవర్నమెంటు గట్టి చర్యలు తీసుకొనుట లేదు. తాత్సారం చేస్తున్నది. దాని ఫలితంగా వేలకొలది కార్మికులు సమ్మె చేయవలసి వచ్చింది. లేబరు డిపార్టుమెంటు ఉన్నా వీరికి ప్రయోజనం కనబడనందున గత్యంతరం లేక సమ్మె చేస్తే ఆ కేసు పరిష్కారం అయింది. ఈ విధంగా ఉంటె కార్మికులు ఏమనుకుంటారు? లేబరు డిపార్టుమెంటు, కన్సిలియేషన్ ఆఫీసరు ఏమీ పరిష్కారం చేయరు. మనకు శక్తి సామర్థ్యాలుంటే సమ్మెల

ద్వారా పరిష్కారం చేసుకోవాలి. లేకపోతే గత్యంతరం లేదు—అనే నిర్ణయానికి కార్మికులు వస్తే ఇక కార్మికులను నిందించే హక్కు ఎక్కడ ఉన్నది? జ్యూట్ పరిశ్రమ తీసుకుంటే గుంటూరులో మార్చి 2వ తేదీ నుంచి సమ్మె జరుగుతోంది; ఏలూరులో ఫిబ్రవరి 23వ తేదీ నుంచి సమ్మె జరుగుతోంది. అక్కడ ఉన్న పెద్ద సమస్య ఏమంటే—Wage Board ఒకటి ఏర్పాటైనది. వారు recommendations ఇచ్చారు; కాని వాటిని అమలు జరపటానికి యజమానులు నిరాకరిస్తున్నారు. ఇప్పుడున్న రికమెండేషన్సులో 50 % అమలు జరుపుతారట. అది ఏ సూత్రం ఆధారం చేసుకొని చెబుతున్నారో అర్థంకాదు. లేబరు కమీషనరు, మినిష్టరు కూడ అదే సలహా ఇస్తున్నారు—Wage Board recommendations పూర్తిగా అమలు జరిపే బాధ్యత ప్రభుత్వం తీసుకోకుండా Employers 50 % కు సిద్ధం అవుతున్నారు కాబట్టి, లేబరును కూడ accept చేయబడి సలహా ఇవ్వడం జరిగింది. ఇది అన్యాయం. Wage Board recommendations చట్ట రీత్యా అమలు జరపడానికి తగు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ Wages విషయంలో ప్రభుత్వ డిపార్టుమెంట్సు క్రింద ఏ విధంగా వున్నదో చెబుతాను. High Ways Department ఉన్నది. క్రిందటి సమావేశంలో కూడ ఈ విషయం మీద వివరంగా మనవి చేశాను. ప్రభుత్వం శ్రద్ధ వహించి సవరించ గలిగిన లోపాన్ని కూడ సరి చేయలేదు. 74 G.O. ద్వారా 23-1-58 న ఒక ప్రకటన వెలువడింది. దానిలో man mazdoor కు రు. 21-1-26 స్కేలు. 5 సం|| లలో పూర్తి అయ్యే స్కేలు ఏర్పాటు చేశారు. ఇది 54 సం. ఆగస్టు 1 తేదీనుంచి అమలు జరపాలని G.O. లో వున్నది. కాని ఈనాటి వరకు తెలంగాణా ప్రాంతంలో ఉన్న 2500 మంది కార్మికులకు ఈ రికమెండేషన్సు ప్రకారం జీతాలు చెల్లించుట లేదు. 54 సం. నుంచి రావలసిన arrears ఇవ్వలేదు. నిరుడు 11-10-63 తేదీన మరొక కొత్త జీ. వో. నెం. 2055 issue చేశారు. రు. 21-1-26 స్కేలు మార్చి రు. 20 నుంచి ప్రారంభించి ఏడాదికి 0-80 ఇంక్రిమెంటు చొప్పున రు. 25 తో పూర్తి అయ్యే స్కేలు తెచ్చారు. లోగడ స్కేలు 5 సం|| లలో పూర్తి అయితే ఈ స్కేలు 10 సం|| లు పట్టుతుంది. ఇది ఎలాంటి అభివృద్ధి? రోజులు గడచిన కొద్దీ జీతాలు తగ్గించ వలసిన పరిస్థితులు భారత దేశంలో ఉన్నవా? మన ఆర్థిక విధానం ఆ విధంగా ఉన్నదా? ఇది మన ప్రణాళిక లక్ష్యాలకు చేసే ఉపన్యాసాలకు ఏ మాత్రం పొత్తులేని విధంగా ఉన్నదని చెప్పాలి. ఈ కొత్త జి. ఓ. నెం. 2055 ను ఏప్రిల్ 1 తేదీ నుంచి అమలు జరపాలి. కాని దీనిని కూడ కృష్ణా విజయవాడ డివిజన్సులో ఈనాటి వరకు అమలు జరుపలేదు. 1957 లో హనుమంతరావు కమిటీ జనరల్ గా unskilled workers కు 26-1-30 స్కేలు ఇచ్చింది; తరువాత 1959-60 లో Pay Committee రు. 21-1-40 స్కేలు ఇచ్చింది. 30 D. A. ఇచ్చి, కాని 64లో మన

గవర్నమెంటు హైవేస్ డిపార్టుమెంటులో రు. 20 నుంచి 0-80 ఇంక్రిమెంటుతో రు. 25 కన్న ఎక్కువ అవసరం లేదని ఈ జీతంతో గడుపుకోవచ్చునని నిర్ణయానికి వచ్చారు. ఈ విధంగా ప్రభుత్వం డిపార్టుమెంట్సులో ఇలాంటి అధ్వాన్న పరిస్థితి ఉన్నదంటే ఏమి చేయాలి? మన ప్రభుత్వ డిపార్టుమెంట్‌లోనే అలాంటి అధ్వాన్న పరిస్థితి ఉన్నది. ఇది లేబర్ డిపార్టుమెంట్‌కు తెలియదా? ఎన్నో మెమోరండాలు ఇచ్చుకోవడం జరిగింది. హైవేస్ డిపార్ట్‌మెంట్ సమ్మె చేయడం దాకా పరిస్థితి పోయినప్పటికీ ఈనాటి వరకు యీ సమస్య పరిష్కారం కాకుండా ఉంది. వర్క్‌చార్జ్‌డ్ అన్న అ మూడు అక్షరాలు వారి ముఖం నుండి ఎప్పుడు తీసివేస్తారు? వాళ్లు 20 సం. 30 సం. నుండి సర్వీసులో ఉన్నప్పటికీ, వారిని వర్క్ చార్జ్‌డ్‌గానే పరిగణిస్తున్నారు. దానివల్ల వారికి ప్రావిడెంట్ ఫండ్ ఉండదు; గ్రాట్యుయిటీ ఉండదు; మెడికల్ లీవ్, ఎరండ్ లీవ్ ఉండదు. వారు 20 సం. సర్వీసులో ఉన్నప్పటికీ, వారికి యీ సౌకర్యాలు కలుగజేయక, మనది సంక్షేమ రాజ్యమని పెద్దపెద్ద కబుర్లు చెబితే వచ్చే ఫలితం ఏమిటని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రభుత్వ అజమాయిషీలో ఉన్న సంస్థలలో ఉన్న సమస్యలు చెబితే ఎవరూ వినిపించుకోవటం లేదు. ఆ డిపార్ట్‌మెంట్ హైవేస్ వారు టెక్నికల్ హాండ్స్. వారి రోజువారి సమస్యలతో వారికి పని తెమలదు. లేబర్ ఆఫీసర్స్‌ను పిలిచి సమావేశం జరిపి అక్కడి సమస్యలు చర్చించి పరిష్కరించమని కోరినప్పటికీ లేబర్ ఆఫీసర్స్ లెక్క చేయరు. ప్రతి రెండు జిల్లాలకో, రెండు డివిజన్సుకో ఒక లేబర్ ఆఫీసర్‌ను తప్పని సరిగా వేసి అక్కడ వచ్చే సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం గట్టి కృషి చేయాలని నేను మనవి చేస్తున్నాను. ఆయా డిపార్ట్‌మెంటల్ హెడ్స్ తప్పని సరిగా యీ సమావేశములలో పాల్గొనేటట్లుగా ప్రభుత్వం వారికి సూచనలు పంపించాలని కోరుతున్నాను. మన లేబర్ మంత్రిగారు మిగతా మంత్రులతో సంప్రదించి వారి క్రింద ఉన్నటువంటి డిపార్ట్‌మెంటల్ హెడ్స్ యీ సమస్యలను పరిష్కరించటానికి లేబర్ డిపార్ట్‌మెంట్ యొక్క సూచనలను గౌరవించటానికి కావలసిన సహాయం తీసికోవాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. వేజెస్‌కు సంబంధించిన తగాదా మన పారిశ్రామిక సంబంధాలను చెడగొడుతున్నది. చిలకలూరిపేటలో రిట్రెంచ్ సమస్య వచ్చింది. అది చాలా తీవ్ర పరిస్థితికి పోయింది. అది జీతాలకు బోనసులకు సంబంధించింది. అక్కడ సమస్య మనం సరిగా పరిష్కరించలేక పోవడంవల్ల అక్కడ పోలీసు డిపార్ట్‌మెంట్ ఏ విధంగా జోక్యం కలిగించుకోవలసి వచ్చిందో అది మనం చూశాము. సంఘాల మధ్య ప్రవర్తనా నియమావళి (ఇంటర్ యూనియన్ కోడ్ ఆఫ్ కాండక్ట్) ఉంది. కార్మిక సంఘాలు ఒకదానికొకటి పోటీ పెట్టుకొని దెబ్బలాడుకొంటున్నాయని, ఆ సమస్యను పరిష్కరించటానికి ఒక కమిటీ వేశామని అన్నారు. ఆ కమిటీ ఇంతవరకు ఒకసారి కూడ కలవలేదు.

ఆ కమిటీ సమావేశం అవుతున్నదా? దాని దగ్గరకు ఎన్ని షికాయత్స్ వచ్చాయి? ఎన్ని పరిష్కారం చేశారు అని యీ మధ్య ఒక ప్రశ్న వేస్తే ఆ కమిటీ ముందుకు ఒక్క షికాయత్ కూడ రాలేదన్నారు. ఆంధ్రదేశంలో అనేక యూనియన్స్ ఏ విధంగా పోటీ పడుతున్నవో ఎలాంటి సమస్యలు వస్తున్నవో మనకు తెలిసినదే. ఆల్విన్ సంగతి మంత్రిగారికి తెలియంది కాదు. అక్కడ యూనియన్‌లో తగాదాలు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించడానికి మంత్రిగారు ప్రయత్నం చేశారా అంటే లేదు. ఆ కమిటీ కూడ ఏమీ ప్రయత్నం చేయలేదు. ఆల్విన్ కేసు రిఫర్ చేసినప్పటికీ ఒక కేసు కూడ రాలేదని మొన్న ప్రశ్న వేసిన సందర్భంలో అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి కేసులను పరిష్కరించటానికి, యూనియన్స్ మధ్య తగాదాలు లేకుండా చేయటానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను. చట్టాలను అమలు పరచే విషయం చూద్దాము. కార్మిక నష్ట పరిహారం చట్టం అని ఒకటి ఉంది. ఈ నష్ట పరిహారం కేసులు అనేకం పెండింగులో ఉన్నవి. ముఖ్యంగా మైకా గనులలో ఉన్న కార్మికులయొక్క పరిస్థితి చాలా హృదయ విదారకంగా ఉంది. వారికి సిలికాసిస్ జబ్బు వచ్చిందని ప్రకటిస్తారు. వారికి నష్ట పరిహారం ఇచ్చే లోపుననే చచ్చిపోతారు. జబ్బువచ్చిన మరునాడే చచ్చిపోతారనికాదు. ఆయన రిప్రజెంట్ చేసుకొంటే. ఆ కేసు పరిష్కారం కావటానికి సంవత్సరాలతరబడి కాలం గడుస్తున్నది. ఆ కేసు పరిష్కారం అయ్యే లోపుగానే వారు చనిపోవటం జరుగుతున్నది. కొన్ని కేసులలో కాంపెన్‌సేషన్ కమిషనర్ జోక్యం కలగజేసుకోకముందే యజమానులు కొద్ది మొత్తం డబ్బు కార్మికులతో అప్పజెప్పి వేల రు.లు ముట్టినట్టుగా వారి సంతకం తీసుకోవటం జరుగుతున్నది. ఆ పద్ధతులు అరికట్టి చట్టసమ్మతమైన రక్షణలు కార్మికులకు కలుగజేయాలని కోరుతున్నాను. ప్రశ్నోత్తరాలు సందర్భంలో 22 కేసులు పెండింగ్‌లో ఉన్నవని చెప్పారు. ఎవరెవరికేసులు పెండింగ్‌లో ఎంతెంత కాలంనుండి ఉన్నవి అని అడిగితే దానికి సమాచారం తమవద్దలేదని తరువాత తెప్పించి ఇస్తామని అన్నారే గాని యీనాటివరకు అది ఇవ్వలేదు. నష్టపరిహారం కేసులు పరిష్కారానికి వెంటనే పూనుకోవాలని కోరుతున్నాను. "కార్మికులయొక్క సంక్షేమం క్రింద ఉన్న డబ్బును ఖర్చుపెట్టలేక పోయాము. ఎమర్జెన్సీ కారణంవల్ల సంక్షేమ కేంద్రాలు పెట్టే పథకాన్ని మానుకొన్నాము; యీ సంవత్సరం రెండు కేంద్రాలను మాత్రమే పెడుతాము అని అన్నారు. ఈ సందర్భంలో ఒక సూచన చేస్తున్నాను. ఇప్పుడు దానికి బిల్డింగ్స్ లేబర్ డిపార్టుమెంటు భరిస్తున్నది. నా సూచన ఏమంటే ఫ్యాక్టరీ యజమానులే యీ బిల్డింగ్స్ కట్టించి ప్రభుత్వానికి అప్పచెప్పే పద్ధతి చేపట్టమని కోరుతున్నాను. దానికి

కావలసిన స్టాఫ్ ఎక్విప్‌మెంట్ కొరకు ప్రభుత్వం ఖర్చుపెట్టవచ్చును. దానివల్ల ఆ ఫ్యాక్టరీదగ్గర భూమి దొరికే సమస్యకూడా పోతుంది. ఇప్పుడు ఫ్యాక్టరీదగ్గర భూమి సంపాదించటం ఒక సమస్య అవుతున్నది. కాబట్టి ఆ బిల్డింగ్స్ ఫ్యాక్టరీ యజమానులే కట్టించి ప్రభుత్వానికి ఇచ్చే పద్ధతి చేపట్టమని కోరుతున్నాను. సింగరేణి కాలరీస్‌లో 8 సంవత్సరాలక్రితం ఒక వెల్‌ఫేర్ సెంటర్ కట్టాలని నిర్ణయం అయినది. డబ్బు మంజూరుఅయినది కాని భూమి డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ కాకపోవటంవల్ల యీ నాటివరకు వెల్‌ఫేర్ సెంటర్ నిర్మాణం కాలేదు. ఈ వెల్‌ఫేర్ సెంటర్స్ నిర్మించే విషయంలో ఇట్లాంటి మార్పు చేయమని మనవిచేస్తున్నాను. కార్మికవాడలు, గణాంక వివరాలు అనే శీర్షికక్రింద చాలా విషయాలు వ్రాశారు. లేబర్ డిపార్ట్‌మెంట్ తరఫున ఒక పత్రిక ప్రచురిస్తున్నామన్నారు. చాల సంతోషము. అది నేను చూశాను. అది చాల ఉపయోగకరంగా ఉంది. గవర్నమెంట్ పబ్లిష్ చేస్తున్న బులెటన్‌లో కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ గురించి ఇస్తున్న లెక్కలు ఎప్పటి లెక్కలుబట్టి తయారు చేస్తున్నారు ? ఈ మధ్య దేశమంతటా పెద్ద అల్లరిలేచింది. బొంబాయి మొదలైన మహానగరాలలో-కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్‌క్రింద చూపిస్తున్న లెఖ్ఖలగురించి చాలా అల్లరిలేచింది. అవన్నీ తప్పుడు లెఖ్ఖలని, నమ్మదగినవి కావని చెప్పారు. దానిని ఋజువు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ప్రచురించే లెక్కలు 1939 వ బేస్, 1946 వ బేస్, యీ రకంగా మనకు ఇస్తున్నారు. ఏలూరులో 1936 ను బేస్ సంవత్సరంగా తీసుకొంటున్నారు. వైజాగ్‌లో 1939 వ సంవత్సరం, నిజామాబాద్ వరంగల్‌లో 1943, 1944 సం.లను, హైదరాబాదు, గూడూరు, గుంటూరులలో 1960 ను బేస్ ఇయర్‌గా తీసుకొంటున్నారు. దానిలో ఎంత పొరపాటు ఉందో చూడండి. ఇంటిఅద్దె 1943 వ సంవత్సరంలో ఒక కార్మికుడు రెండు రు. 57 న.పై. చెల్లించాడని ఒక లెక్కఉంది. 1964 లోను, అదే బేస్, ఈనాటికీ కూడ కార్మికుడు ఇంటి అద్దె రెండు రు. 57 న.పై. ఇచ్చుకొంటున్నట్లు, యీ 25 సం.లుగా ఇంటి అద్దె ఏమి పెరగలేదనే అంచనాలతో యీ లెక్కలు తయారు చేయబడుతున్నవి. అది మంత్రిగారికికూడ తెలుసు. దీనిని రెక్టిఫై చేయటానికి ఎందుకు చర్యలు తీసుకోలేదని అడుగుతున్నాను. ప్రతికేంద్ర కార్మికసంస్థ-ఐ.ఎన్.టి.యు.సి; ఎ.ఐ.టి.యు.సి. హెచ్.ఎం.ఎస్; - వీరందరుకూడ కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ లెక్కలు గురించి ఆందోళన చేశారు. కనుక యీ కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ అంకెలను సరిచేసే విషయంలో చక్కగా వ్యవహరించాలని, కొత్త పద్ధతులు అవలంభించాలని నేను కోరుతున్నాను.

ఫ్యాక్టరీల యూనిట్ విభజన ఈ యాక్ట్సు ఇంప్లిమెంటు చేసేవిషయంలో నాన్ టెక్నికల్ యాక్ట్సు, టెక్నికల్ యాక్ట్సు అని విడగొడుతున్నారు. కొన్ని డిపార్టుమెంట్సులో టెక్నికల్ హేండ్సు ఉంటేనే అవి సరిగా ఇంప్లిమెంట్ చేస్తారని అన్నారు. అది మంచి సూచన అని మనవిచేస్తున్నాను. ఇందులో 5 చట్టాలను పేర్కొన్నారు. వీటిని వేరే లేబర్ యూనిట్‌కు మారుస్తున్నామన్నారు. అది మంచి పని. ఫ్యాక్టరీ చట్టాలు అమలుచేసే విషయంలో ప్రమాదాల లెక్క ఇచ్చారు. ప్రమాదాల సంఖ్య 1962 లో 3080 కాగా 1967 లో 3015 అని—ఆ ప్రమాదాల సంఖ్య చెప్పుకోదగ్గంతగా తగ్గిందని అన్నారు. ఆ తగ్గుదల వేలలో జరగలేదు; వందలలో జరగలేదు. పదులలో మాత్రమే జరిగింది. ఏడు పదులు మాత్రమే తగ్గింది. దానిని చెప్పుకోదగ్గంతగా తగ్గిందనటం న్యాయంకాదు. ఆ ప్రమాదాలకు గల కారణాలను తొలగించటానికి గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. హైదరాబాద్‌లో ఆంధ్ర భూమి పత్రిక-కంపెనీలో పనివారు మంచినీరు త్రాగటానికి అవకాశాలు లేవు. అక్కడ మంచినీటి సప్లయి లేదు; టూజాలు ఇవ్వరు; గ్లాసులు ఇవ్వరు. మారుమూల ప్రదేశాలలో అయితే లేబర్ ఇన్స్‌పెక్టర్సు వెళ్ళి తగుచర్యలు తీసుకోలేక పోవచ్చును. కాని హైదరాబాద్‌లోనే యీ విధంగా ఉంటే, ఇటువంటి చోట్లకూడ మనం కొన్ని జాగ్రత్తలు, చర్యలు తీసుకోలేమా అని అడుగుతున్నాను, ఫ్యాక్టరీ చట్టాలను పదే పదే ఉల్లంఘించే వారిని ప్రాసిక్యూట్ చేశామన్నారు. ప్రాసిక్యూట్ చేస్తే సరిపోదు. వారిని బ్లాక్ లిస్ట్‌లో వేయాలని మనవిచేస్తున్నాను. వారు పదే పదే ఉల్లంఘిస్తున్నారని గవర్నమెంట్ యే ఒప్పుకుంటున్నది, కాబట్టి అటువంటి వారిని బ్లాక్ లిస్ట్‌లో వేయాలని కోరుతున్నాను. దుకాణాలు, వ్యాపార సంస్థల చట్టం ప్రస్తుతం వేరువేరు చట్టాలు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో అమలులో ఉన్నవని రెండు ప్రాంతాలకు కలిపి త్వరలో ఇంటిగ్రేటెడ్ బిల్లు తీసుకు వస్తామని చెబుతున్నారు. వారు ఆ విధంగా రెండు సంవత్సరాల బట్టి చెబుతున్నారు ఇప్పుడు భారత ప్రభుత్వం యొక్క ఆమోదానికి పంపిందామన్నారు. అది ఇంకా ఎప్పటికి పూర్తవుతుందో అర్థం కాకుండా ఉంది. దాని పరిశీలన పూర్తి కాకపోవటంవల్ల వేల సంఖ్యలో ఉన్న యీ షాప్స్ ఎంప్లాయీస్‌కు చాల నష్టం జరుగుతున్నది. అందువల్ల వెంటనే దాని పరిశీలన పూర్తి చేయాలని నేను కోరుతున్నాను.

ఆతరకు Advisory Boards విషయం, Minimum Wages Board గాని, Labour Advisory Board గాని వీటిల్లో ప్రాతినిధ్యం విషయంలోనే

ఆలస్యం జరుగుతున్నది. వాటిని యింతవరకు reconstitute చేయలేదు. 1963 లో వాటియొక్క time పూర్తి అయినప్పటికి వాటిని ఈనాటివరకు reconstitute చేయ లేదు. A.I.T.U.C. తరపునుంచి నాకు తెలిసిన information సంవత్సరం అయి పోయింది. పేర్లుయిచ్చి, మిగతా కేంద్ర సంస్థలు యివ్వలేదనే కారణంతో వాటిని reconstitute చేయలేదు. అది చేయకపోవడంవల్ల మన పారిశ్రామిక సంబంధాలను మెరుగు పరచుకోవడంలో మనకు చాల నష్టం జరుగుచున్నది. వ్యవసాయ కార్మికు లకు సంబంధించిన Minimum Wages Act. ను ఈనాటివరకు అమలు పరచుకో లేక పోయినామని report లో వ్రాసుకున్నాము. దానిగతి ఏమైనది అంటే-అది ఒక museum లో పడిపోయింది. ఆ museum లో నుంచి దానికి ఎప్పుడు విముక్తి కలిగించి, బైటికితీసుకు వస్తామో, వేల సంఖ్యలో లక్షల సంఖ్యలో ఉన్న వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం ఎప్పుడు అమలు జరుపుతామో నాకు తెలియకుండా ఉన్నది. ఈ పరిస్థితులలో మన Labour department ఖచ్చితమైన పైఖరి తీసుకోవాలి. చట్టాన్ని అమలు జరిపే విషయంలో అవసరమైన Staff తీసుకోవాలి. అంతేకాదు. ఒకతగాదా వచ్చిన తరువాత అది సమ్మెలు దాకాపోవడమే కాకుండా, చట్టబద్ధమైన సమ్మెలు జరుగుతున్నప్పుడు దానిలో జోక్యం కలిగించుకోకుండా ఉండే పద్ధతిలో చిలకలూరిపేటలో లాగానే నేరుగా Home department జోక్యం కలిగించుకొనే దాకా పరిస్థితులు విషమింప చేయడం ఆ విధంగా సమ్మెలకు పోయేదాకా దానిని పరిష్కారం చేయకపోవడం, సమ్మెలకు దిగిన తరువాత Labour department చేతులెత్తి పోలీసువాళ్ళ పరిష్కరించే పద్ధతులకు ధారితీయడం మంచిది కాదని నేను ఈ సందర్భంలో మనవిచేస్తూ కార్మిక శాఖ మంత్రిగారు, ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. శ్రీరామమూర్తి (కనితి): అధ్యక్షా, గౌరవనీయులైన గుత్తు మూర్తిగారు ప్రవేశపెట్టిన Labour and Employment demand ను బలపరుస్తూ తమద్వారా ప్రభుత్వం దృష్టికి కొన్ని విషయాలు తీసుకు రావాలని ప్రయత్నం చేస్తున్నాను. గత రెండు సంవత్సరాలు వారి అధ్యక్షతన అమలుచేసిన కొన్ని ముఖ్యమైన విషయములుకూడ ఈ సందర్భంలో మనవి చేయుట తప్పదు. Physically handicapped people కు ఒక Excise ద్వార జరుగువటువంటి సహాకార, Labour Concilratory Machinery, Labour Machinery రాష్ట్రమంతటా అనేక విషయాలలో కలుగజేసుకొని పోతున్నటి విషయాలు కూడ

మనకు వారు యిచ్చిన demand లో చూశాము. Employment Exchanges లో ఉండే అనేకమైన యిబ్బందులను తొలగించి యివి చక్కగా పనిచేసే వ్యవస్థలుగా తయారుచేయడం కూడా వారి ఆధ్వర్యంలో జరగడం చాల ముదావహం. అందుకు ప్రత్యేకంగా నాయొక్క అభినందనలు తెలియజేస్తున్నాను. కొన్ని ముఖ్యమైన విషయాలు విశాఖ పట్టణం ప్రాంతానికి సంబంధించినవి మనవి చేయవలెనని ఉద్దేశిస్తున్నాను. రాబోయే కొన్ని సంవత్సరాలలో విశాఖ పట్టణం యొక్క స్వరూపమే మారిపోయే పరిస్థితులు ఏర్పడు తున్నాయి క్రొత్తగా వచ్చే Industries, ఇప్పుడు ఉండే industries ను expand చేసే programmes గాని ఈనాడు ప్రత్యక్షంగా మేము అంతా చూసి సంతోషించినాము. ప్రభుత్వం యిచ్చిన assurances ప్రకారం steel plant తప్పని సరిగా విశాఖ పట్టణానికి వస్తుందని యిందులో చెప్పబడి ఉన్నది. అవన్నీ జరుగుతాయని కూడ మేము ఆశిస్తున్నాము. వచ్చేటటువంటి పరిశ్రమలతో యిప్పుడు ఉన్న పరిశ్రమల expansion లో అది పారిశ్రామికంగా బ్రహ్మాండమైన ప్రదేశంగా తయారవ బోతున్నది. అందుచేత Labour department యొక్క కార్యక్రమం స్థానికంగా పెంపొందించి, ప్రజలకు సౌకర్యం కలుగజేయవలసి ఉన్నదని మనవి చేస్తున్నాను. Employment కు సంబంధించి ముఖ్యంగా ఒక విషయాన్ని మనవిచేయక తప్పదు. ఇంతకు మునుపు ఒక పర్యాయం ఈ సభాముఖంగా మనవిచేశాను. ఈ మధ్య సంజీవరెడ్డిగారు Chief Minister గా ఉన్నప్పుడు లాల్ బహుదూర్ శాస్త్రిగారు వచ్చి East Anglia Plastic Company కి foundation వేసిన సందర్భంలో అక్కడకు వచ్చే పారిశ్రామిక వేత్తలు ఎక్కడినుంచో మనుష్యులను తీసుకువచ్చి ఆఖరుకు unskilled labour ను కూడ పైనుంచి తీసుకువచ్చి వేసే పద్ధతి నడిపిస్తున్నారు. ఆ రకంగా చేయకూడదు అని హెచ్చరిక చేశారు. ఆ హెచ్చరికతో ఉండడమే కాకుండా ఆరకమైన పనులు నిజంగా అమలు జరిపేటప్పుడు జాగ్రత్త చూపించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆ విషయంలో Employment Exchange గాని, Local Labour Machinery గాని తగిన శ్రద్ధతీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మంత్రిగారిని ఆ విషయంలో శ్రద్ధతీసుకోవలసిందని ప్రార్థిస్తున్నాను. అదృష్టమో దురదృష్టమో తెలియదు. అక్కడ ఉండే పెద్ద వ్యవస్థలుగాని, సంస్థలుగాని కేంద్ర ప్రభుత్వానివో ప్రైవేటు సెక్టారువో అయి ఉన్నాయి. వాళ్ళుEmployment Exchange ఉన్నదని గాని, Compulsory Notification Act. అనేది ఒకటి ఉన్నదనేదిగాని గుర్తించకుండా Port, Caltex, Hindustan Shipyard, Naval base, యింకా ముఖ్యమైన యితర పరిశ్రమలు కూడా Employment Exchange ని ignoreచేసి, కొంతమంది notify చేసినా, చేయకాపోయినా మనుష్యులను వాళ్ళ యిష్టం వచ్చినట్లుగా వేసుకొనే విషయం తెలియనిది కాదు. Compulsory notification వచ్చినప్పటినుంచి Statistics

తీయించండి ఆ Statistics లో సగంగాని అంతకంటె ఎక్కువేగాని, తక్కువ మాత్రం కాదు. వాళ్ళు మనుష్యులను Employment Exchange తో సంబంధం లేకుండా తీసుకుంటున్నారు. వాళ్ళను కూడ స్థానికంగా ఉండే ప్రజలనుగాని ఆ ప్రాంతాలలో ఉండే ప్రజలనుగాని తీసుకోకపోవడం జరుగుతుంది. ఆవిధంగా జరుగుతూ ఉంటే స్థానికంగా ఉండే ప్రజలకు ఆందోళన కలగడం సహజం. వ్యవసాయకంగా వెనుకబడిన ప్రాంతం అయిఉండడం వల్ల వచ్చేటటువంటి పరిశ్రమల మీద ఆధారపడి ఉండడంవల్ల ఈ రకమైన అన్యాయం జరుగుతున్నప్పుడు ఎక్కువగా strikes, జరుగుతాయి, ఎక్కువగా అల్లరులు జరుగుతున్నాయని ప్రభుత్వం నిందించినందువల్ల లాభంలేదని కూడ ఈ సందర్భంలో మనవిచేయక తప్పదు. రాష్ట్ర ప్రభుత్వం establishments గానీయండి, Central Government establishments గానీయండి, ప్రతి ఒక్కరు ఈ విషయంలో Compulsory Notification Act. ప్రకారం Notify చేయడం, Employment Exchange ద్వారా మనుష్యులను తీసుకోవడం తప్పనిసరిగా చేయాలి. అదిచేయనివారు ఎవరైనప్పటికి ప్రైవేటు రంగమేగాని, పబ్లిక్ రంగమేగాని, కేంద్రప్రభుత్వ రంగమేగాని, రాష్ట్రప్రభుత్వ రంగంగాని కఠినమైన చర్యలు తీసుకుంటేగాని ఈ విషయంలో ఏ మాత్రం అభివృద్ధి కల్పించదని మనవిచేయక తప్పదు. ఈ Acts విషయంలో ప్రైవేటు సెక్టర్ మీద కఠినంగా ప్రవర్తిస్తున్నాము. కఠినంగా అమలు జరిపేటందుకు ప్రయత్నం చేస్తున్నాం. దురదృష్టవశాత్తు రాష్ట్ర కేంద్ర రంగాలలో "honoured more in breach than in observation" అని అనుకరించడంలోకంటె అతిక్రమించటంలోనే ఎక్కువగా దానిని గౌరవిస్తున్నాము. ఈ రకమైనటువంటి పద్ధతులలో private రంగాన్ని question చేయడానికి ప్రభుత్వానికి moral strength ఎక్కడ ఉన్నదని అడగక తప్పదు. ఈ రకమైన పద్ధతులలోనే employment జరిగితే–రాబోయే పరిశ్రమలలో, బ్రహ్మాండమైన పరిశ్రమల కూడలిగా తయారు చేస్తున్నారు. ఆ ప్రాంతాన్ని – దినదినము ఏదో ఒక తగువు, ఏదో ఒక అల్లరి రావడానికి అవకాశాలు ఉన్నాయి. ఈనాడు ఉన్నటువంటి చక్కని ప్రశాంత వాతావరణం పాడు అయ్యే అవకాశాలు లేకపోలేదు. అందుచేత యిప్పటి నుండే ఈ directions లో సరైన చర్యలు తీసుకోమని నేను ప్రార్థిస్తున్నాను. అదే గాకుండా యిప్పటి నుంచే వారు సంవత్సరానికి ఒకసారైన వచ్చి రెండు మూడు రోజులు ప్రత్యేకంగా ఆ ప్రాంతంలో నివాసం ఏర్పాటు చేస్తేనే అక్కడ ఉండే సమస్యలను పూర్తిగా అర్థం చేసుకోడానికి, అక్కడ ఉండే పరిస్థితులను మెరుగు పరచడానికి వీలు ఉంటుంది. ఇప్పటికే కొన్ని వేల మంది కార్మికులు ఉన్నారు. ఒకటి రెండు లక్షల కార్మికులు అయ్యే పరిస్థితులు దగ్గరలోనే ఉన్నాయి. ఆటువంటి సందర్భంలో ప్రత్యేకమైన దృష్టి వారు దాని మీద ఉంచ

వలసిన అవసరం ఎంతైనా ఉన్నది. వారు, వారి మినిస్ట్రీలో ఉండే యంత్రాంగం ప్రత్యేక దృష్టితో పరిశీలించి అన్యాయాలు జరగకుండా చూడకపోతే చాల ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో మరొక ముఖ్య విషయం మనవి చేయక తప్పదు. Central Government Subsidy తో industrial workers కు అక్కడ కొన్ని quarters ఏర్పాటు చేశారు. ఆ రెండు మూడు జిల్లాలలో అది ఒకటి ఏర్పాటు చేశారు. అభినందించ వలసిన విషయం. ఈ work, Labour departmant P. W. D. వద్ద canstruct చేయడం చాల P. W. D. works వలెనే ఈ work కూడ, మొదటి వర్షానికే రెండు యిళ్ళు పనికి రానివిగా declare చేయడం జరిగింది. మిగతా యిళ్ళు leakage అని, ఏదో ఒక చికాకు ఉండడం కార్మికులు చాల యిబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా Plan లోనే కొన్ని కనీస అవసరాలను యిమిడ్చి approve చేయలేదని స్థానికంగా Labour Department వారు అడగగా తెలియడం జరిగింది. ప్లాన్ లోనే కనీస అవసరాలు కూడ వేయనటువంటి ప్లాన్‌లు తయారుచేసిన మహానుభావులు ఎవరో నాకు తెలియదు. అటువంటి వారిపై ఏమి చర్యలు తీసికొంటారు? చర్యలు తీసుకోవడం సంగతి ఎలా ఉన్నప్పటికీ ముందు కనీస అవసరాలు ఆ కాలనీలో ఏర్పాటు చేసేటట్లు చూడాలి. చాల డబ్బు వ్యయం చేశారు. చాల చక్కగా కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఇంత చక్కటి సౌకర్యాలు ఏర్పాటు చేసిన దానికంటె, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయక పోవడం విచారించవలసిన విషయం. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వెంటనే వాటిని ఏర్పాటు చేయించ వలసిందిగా వారిని ప్రార్థిస్తున్నాను. కార్మికులలో నవ చైతన్యం కలుగజేసి వారి హక్కులను తెలుసుకొనేటట్లు చేయాలి. strike చేసేటటువంటి హక్కులను తెలుసుకోవడమే మనకు ఎక్కువగా కన్పిస్తున్నది కార్మికులలో అది దురదృష్టం. దానికి అనేక కారణాలు లేకపోలేదు. ఏమైనప్పటికీ తమ యొక్క బాధ్యతలు తెలుసుకొనే చైతన్యాన్ని కార్మికులకు కల్పించవలసిన అవసరం ఉన్నది. ఆ విషయంలో ప్రజా ప్రతినిధులే కాదు ప్రభుత్వం. labour machinery శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. అది లేకపోవడంవల్లనే ఎక్కువగా strikes జరుగుతున్నాయేమో నవే అనుమానం ప్రజానీకంలో ఉన్నది. ఒక training centre పెట్టి కొన్ని కొన్ని సంఘాల వారికు representatives ను పెట్టి train చేసినంత మాత్రాన వాళ్ళు వెళ్ళి యితరులను train చేస్తారని అనుకోవడం ఎంతమట్టుకు సమంజసమో, ఎంతవరకు జరుగుతుందో నాకు తెలియదు. Practical గా సరైనటువంటి పద్ధతులలో కార్మికులను ఉంచలేక పోతున్నాము. నాయకత్వంలో కూడ లోపం లేకపోలేదనే విషయాన్ని మనవి చేయక తప్పదు.

యూనియన్‌లో వుండే సభ్యులే నాయకులుగా వుండే పరిస్థితులు ఏర్పరచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచిస్తున్నవి. ఆ పద్ధతి ఎంత త్వరగా వస్తే అంత మంచిది. అంతేగాక, వారిలో నవజీవనం తీసుకువస్తేతప్ప దేశ పురోభివృద్ధికి దోహదం జరగదని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొనవలసిందిగా ప్రార్థిస్తున్నాను. గత రెండు సంవత్సరాలలోను ప్రత్యేకంగా గురుమూర్తిగారు సాధించిన కృషికి, వారి డిపార్టుమెంటు సాధించిన కృషికి నా హృదయ పూర్వకమైన అభినందనలు తెలియజేస్తూ, ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: అధ్యక్షా, నేను మూడు points చెప్పదలచుకున్నాను. అంతకంటే హెచ్చుగా ఏమీ లేదు. లేబర్ పాలసీ అనేది చాలా inflamable policy. ఎప్పుడూ సమ్మెలు, షూటింగులు వింటున్న పాలసీ యిది. ఏ మినిష్టర్‌కైనా కొంచంకష్టమే అందులో, లేబర్ మినిస్టర్‌కు మామూలుగా, గవర్నమెంటులో హెచ్చు అయిన ప్రాబల్యం లేకపోయినట్లయితే ఏ గవర్నమెంటూ మోడల్ ఎంప్లాయర్‌గా వుండే ఆస్కారం లేదు. మన రాష్ట్రంలోనే కాదు, సెంట్రల్ గవర్నమెంటులోకూడా యీ తగాదా వచ్చింది. తమకు జ్ఞాపకం వుండి వుండవచ్చు. కొన్ని సంవత్సరాల క్రిందట లేబర్ మినిస్టర్ అయిన గిరిగారు పాలసీకి సంబంధించి బాంకింగ్ ఎంప్లాయిస్ విషయంలో గవర్నమెంటు ఒప్పుకోవడం, ఆయన రిజైన్ చేయవలసిన అగత్యం రావడం జరిగింది. ఇక్కడకుకూడా మన మంత్రిగారు తమయొక్క ప్రభావం మిగిలిన గవర్నమెంటుపై ఎంతవరకు తీసుకురాగలిగితే, ఆయనయొక్క ఆత్మవిశ్వాసంపై సభ్యులు యిక్కడ ఆయనకు యిచ్చే బలంపై యిదిఅంతా ఆధారపడి వుంటుంది. ఆయన ధైర్యమైన పాలసీ తీసుకున్నట్లయితే మిగిలిన రాష్ట్రాలలోను, సెంటర్‌లోనుకాకపోయినా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన ఎంప్లాయిస్ విషయంలో మోడెల్ ఎంప్లాయర్‌గా వుండేవిధానాన్ని ఆయన అవలంభిస్తారని నేను ఆశిస్తున్నాను. అట్లా అవలంభించడానికి వీలు కాకపోయినట్లయితే, ఈ ప్రభుత్వంలో మనం వుండడం మంచిదికాదని ఆయన తప్పుకున్నట్లయితే, ఆయన ప్రతిష్ట హెచ్చు కావడమేగాక, ఎంప్లాయిస్‌కుకూడ చాలా లాభం కలుగుతుందని మనవిజేస్తున్నాను. అయితే యిప్పుడు అటువంటి పద్ధతి వచ్చిందో అని మీరు అడగవచ్చు. పద్ధతిగా చెబుతున్నాను. వస్తున్నాయా, లేదో వెంటనే పెద్ద క్రైసిస్‌వరకు రావడం అనేది మంత్రులనుబట్టికూడా వుంటుంది. ఏ మంత్రి అయినా గట్టిగా వుంటే

క్రైసెస్ వస్తుంది. లేకపోలేదు. ఈనాడు యీ లేబర్ ప్రాబ్లెమ్స్, సమ్మెలు, ఘాటింగులు చాలా హెచ్చుఅయిపోతున్నాయి, లాఠీఛార్జీలు పెరిగిపోతున్నాయి, 16 ఏళ్ళయి స్వరాజ్యం వచ్చినా, యింకా మన దేశంలో యీ విధంగానే జరుగుతున్నదీ అంటే, లేబర్ పాలసీని కొంతవరకు సంస్కరించవలసిన అవసరమున్నదని నేను మనవిజేస్తున్నాను.

మరొక విషయంలోకి వెడుతున్నాను. Habitual offenders settlement విషయమున్నది. సిద్ధాపురం, శీతాపురం, స్టూవర్ట్‌పురంలలో కాలనీలున్నాయి. వారిని అలా వదిలివేయడంకాదు. వారి కండిషన్స్ improve అయినదో, లేదో చూడాలి. వీరిలో హృదయ పరివర్తన, ఒక సంస్కరణ ప్రాతిపదికపై జీవిత విధానాన్ని నడుపుకొనే మానసిక పరివర్తన లేబర్లు చూడాలి. ఆ పుద్దేశాలేమీ ఈనాడు నెరవేరడంలేదు. ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లయితే గౌరవంగా వుంటుంది. వారిలో ఒకరకమైన పరివర్తన తీసుకున్న పద్ధతులు తెలియాలి. అప్పుడే అది నాగరికతకు గీటు రాయి అవుతుంది.. సెటిల్మెంట్సులో వున్న యిళ్లు మొదలైన వసతులకు సంబంధించి ప్రతి సంవత్సరం ఎంతో ఖర్చు అవుతున్నదితప్ప ఒక పర్మనెంటు ప్రోగ్రాంతో చేయడమేమీలేదు. మంత్రిగారు యీ విషయాన్ని దృష్టిలోకి తీసుకుని నేను యింతకుముందు చెప్పినట్లుగా వారి హృదయ పరివర్తనకు అనుగుణంగా యీ వసతులు, యితర కార్యక్రమాలు చేయవలసిందిగా చెబుతున్నాను. ఎక్కడ, ఏ రకంగా డబ్బు ఖర్చు అవుతున్నదో కూడా కొంతవరకు మంత్రిగారు తెప్పించుకుని చూడాలి. ఒకసారి ఎక్కడో సెటిల్మెంటులో రాత్రి యిళ్ళు కాలిపోయాయి. తెల్లారికి 5,800 ఖర్చుపెట్టి రిరూఫింగ్ చేయించేసినట్లుగా ఓోగట్టా వచ్చింది. కనుక, ఎక్కడ మొత్తాలు, ఏవిధంగా ఖర్చు [illegible] యో జాగ్రత్తగా కనిపెట్టాలి. ఏదో నెపం పెట్టుకుని వారు డబ్బు [illegible] ది గమనించాలి. అలాగే చిన్న చిన్న సంస్థలుగదా అని [illegible] వీటిలో కూడా ఖర్చులు ఏ విధంగా జరుగుతున్నాయో చూడ్డం ముఖ్యం. చిన్నవాటిని కనిపెట్టివుంటే పెద్దవాటిలో వాటంతట అవే సర్దుకుంటాయని మనవిజేస్తున్నాను. అందుకే ఎవరో అన్నారు. Take care of the penny, the pound will take care of itself అని.

స్టూవర్టుపురం కాలనీ వున్నది. సెటిల్మెంటువున్నది. అది సాల్వేషన్ ఆర్మీవారి మేనేజిమెంటుకింద వున్నది. ఇప్పుడు మనవారికి. యీ సాల్వేషన్ ఆర్మీ

వారికి బ్రిటిష్ గవర్నమెంటు వెళ్ళిపోయిన తర్వాత రోజురోజుకు దూరం అవుతున్నది. దీనిని గవర్నమెంటు చేతిలోకి తీసుకుంటే బాగుంటుందని మనవిజేస్తున్నాను. అయితే. వినికిడి ఏమిటంటే—సాల్వేషన్ ఆర్మీవారు కంపెన్ సేషన్ అడుగుతున్నారట. వారికి కంపెన్ సేషన్ ఎందుకు యివ్వాలో నాకు అర్థం కావడం లేదు. ఇందులో law point తెలియదు. మన గవర్నమెంటువారు సోషల్ వెల్ ఫేర్ బోర్డుక్రింద డబ్బు యిస్తున్నారు. భూములు యిచ్చారు. ఆ భూములను సెటిల్మెంటువారికి ఒక పిలాన్ త్రఫిక బాడీగావారు వదిలిపెట్టారు. అందుకై కాంపెన్ సేషన్ యివ్వాలనే వాదన వారు లేవదీశారు. వారికి ఒక్క దమ్మిడీకూడా యివ్వవలసిన అవసరం లేదని మనవిజేస్తున్నాను. ఇచ్చినట్లయితే డబ్బు దుర్వినియోగం అవుతుందని చెబుతున్నాను. వారు ఒక డిస్ట్రిబ్యూటింగ్ ఏజన్సీగా వచ్చారు. ఆ భూముల విలువ పెరిగిందని వారికి కాంపెన్ సేషన్ యివ్వవలసిన అగత్యం లేదు. అయితే అదే యిప్పుడుకూడా continuc అయితే తగాదా యేమిటని అడగవచ్చును. అక్కడ ఒక హైస్కూలు వున్నది. ఆస్కూలు టీచర్సు, వారియొక్క కండిషన్స్ ఏమీబాగాలేవు. రిక్రూట్మెంటు, పే ఫిక్సేషన్, సర్వీస్ కండిషన్స్ అన్నీ తగాదాలే. గవర్నమెంటు రూల్సువారు follow కారు. వారిపై pressure తీసుకురావటానికి డిపార్టుమెంటుకు శక్తి లేకుండా ఉన్నది. ఈ విషయంలో శ్రద్ధతీసుకొన వలసిందిగా మంత్రిగారిని వేడు కోరుచున్నాను.

ఆ ఉపాధ్యాయులు ప్రభుత్వంలో వున్నట్లయితే రెండు పే రివిజన్స్వల్ల వారికికూడ లాభం వచ్చివుండేది. అదికూడా పోయింది. ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ ప్రభుత్వం తీసుకోవాలని మనవిచేస్తున్నాను. పెద్దపెద్ద ఫ్యాక్టరీలలో లేబర్ ఆఫీసరులను వేసుకోవాలని ప్రభుత్వం ఇన్సిస్ట్ చేయడం. యిప్పుడు వారు వేసుకోవడం జరుగుతోంది. [illegible] ఆఫీసరుకు కొన్ని కండిషన్స్ ప్రిస్క్రైబ్ చేశాము. పరీక్ష [illegible] వారి సర్వీసు ఫేట్ అంతా ఎంప్లాయర్స్ చేతిలోనే వుం[illegible] వున్నది. విశాఖపట్టణంలో ఒకపెద్ద ఎస్టాబ్లిష్మెంటులో లేబర్ వెల్ఫేర్ ఆఫీసరు యిటువంటి పరిస్థితులలో నలుగుతోవాలో నాకు తెలుసు. చెన్నపట్టణంలో కూడ కొన్ని సంస్థలలో వున్న లేబరు ఆఫీసరులు బాధపడుతూ ఎంప్లాయర్స్ చెప్పినట్లుగా వినవలసిన అవస్థ వుంది. లేబర్ వెల్ఫేరును చూడటానికి యీ ఉద్యోగం సృష్టించాము. లేబర్ వెల్ఫేరుకు యిటువంటి మెజర్స్ తీసుకోవాలని ఆ ఆఫీసరు గట్టిగా ఒకమారు రికమెండు చేస్తే కుర్రవాడు, క్రొత్తగా ఈ ఉద్యోగానికి వచ్చాడు అని మొదటిసారి ఊరుకుంటారు. మరొకమారు వ్రాసినట్లయితే ఏదో సాకుపెట్టి, ఆలస్యంగా వచ్చాడనో డిజొబిడియన్స్ అనో, లేకపోతే నెగ్లిజెంట్ అనో ఉద్యోగం నుంచి తీసేయడంవంటి పనులు జరుగుతున్నాయి. లేబరు వెల్ఫేరు

ఆఫీసర్సుకు ప్రత్యేకంగా ఒక కేడర్ ఏర్పాటు చేయవలసిందని నాకోరిక. ఈ రాష్ట్రంలోవున్న అన్ని ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లోను చట్టం ప్రకారం లేబర్ ఆఫీసరును వేసు కోవాలి, ప్రభుత్వమే ఒక స్పెషల్ కేడర్ క్రియేట్ చేసి గవర్నమెంటు ఆఫీసరుగా జీతం-ఎమాల్యుమెంట్స్ మాత్రం ఆ ఎస్టాబ్లిష్‌మెంట్సు యిచ్చుకోవాలితప్ప ఆఫీసర్సు మాత్రం ప్రభుత్వ ఆఫీసర్సుగానే వుండాలి. అట్లా ఇండిపెండెంట్‌గా వుంచినప్పుడే లేబర్‌కు ఎంప్లాయర్స్‌కు వచ్చిన తగాదాలన్నీ చూచి సరిగా వ్యవహరించడానికి వీలవుతుందని మనవిచేస్తున్నాను. ఈ ప్రపోజలు పరిశీలనచేసి, చేసినట్లయితే ఇటుపైన మనకు వచ్చే రిపోర్టులు సరిగా వుంటాయి. నాకు అనుభవం వున్నది. ఏదైనా డిస్ప్యూట్ వచ్చిన తరువాత లేబరు వెల్ఫేరు ఆఫీసరు కమిషనరు దగ్గర-తను ఆ ఎస్టాబ్లిష్‌మెంటు పైరున రావడంచేత తనకు న్యాయమని తోచినదికూడ చెప్పడానికి అవకాశంలేదు. లేబరర్స్ అడిగిన డిమాండ్సులో ఇది న్యాయమైనది, మా ఎంప్లాయరు చేయవలసిందే నని అతను ఒప్పుకోడానికికూడ వీలులేదు. ఆ మెషీనరీలో తాను ఒక బోల్టు, ఒక నట్ క్రింద మారిపోతున్నాడు. అందువల్ల దీనిని పరిశీలించి ప్రత్యేకంగా లేబర్ ఆఫీసర్ కేడర్ క్రియేట్ చేస్తే బాగుంటుంది. మనకు చాలా ఎస్టాబ్లిష్‌మెంట్స్ వున్నాయి, యింకా ఇండస్ట్రియలైజ్ కాబోతున్నాము. ఇంకా ఎస్టాబ్లిష్‌మెంట్స్ పెరుగుతూ వుంటాయి. ప్రయివేట్ ఎంప్లాయర్స్ యిస్తున్నట్లుగానే అట్రాక్టివ్ పే యిచ్చి లిబరల్‌గా ఒక కొత్త లేబర్ ఆఫీసర్ కేడర్ సృష్టించినట్లయితే చాలవరకు బాగుంటుంది. సమ్మెలు వచ్చినప్పుడు షూటింగువరకు రాకుండా వారే ఆపడానికి శక్తివుంటుంది, వారు వారి ఎంప్లాయిమెంటులో వుండడంవల్ల డిసిప్లినరీ జూరిస్డిక్షను వారిదే అవడంవల్ల లేబరు ఆఫీసరు సర్దుబాటు చేసుకొనే శక్తికూడాలేదు. మాపూరిలో 8 వేలకు పైగా లేబరర్స్ వున్నారు. ఒక పెద్ద ఎస్టాబ్లిష్‌మెంటులో మేనేజిమెంటు మధ్యాహ్నం భోజనాల టిఫిన్ కారీయర్స్ ఎవరుకూడ గేటులోపలకు తీసుకురాకూడదను అని ఒక క్విక్ నోటిక్ ఆర్డరు పాస్‌చేశారు. ఎస్టాబ్లిష్‌మెంటు ఊరికిదూరంగా వుంటుంది, 5 వేలమందికైనా భోజనాలతో కారియర్స్ వస్తాయి. ఒక గంట ఇంటర్‌వెల్‌లో వీరంతా సరౌండింగ్స్ దాటి గేటు దగ్గరకు వెళ్ళి రెండు, మూడువేల కారియర్స్‌లో తమ కారియర్ ఏదో వెతుక్కొని, అక్కడే భోజనంచేసి మళ్లా సకాలంలో పనిలోకి రావాలన్నారు. అక్కడవున్న లేబరు ఆఫీసరు ఇది చాలకష్టం. వాళ్లు తమ కారియర్ వెతుక్కునేసరికే టైము అయి పోతుంది. ఇదివరకు వలెనే లోపలే ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుంది, - ఏడిపార్టు మెంటుకు ఆ డిపార్టుమెంటు కాళీగా వున్న షెడ్స్‌లో భోజనం చేస్తున్నారు. పాత లైనా చేయవలసిందిఅని చెప్పాడు. అంతే. అతనిమీద విక్టిమైజేషనువరకు వచ్చింది. అప్పుడేకాలేదు కాని కొంతకాలమైన తరువాత విక్టిమైజ్ అయిపోయాడు ఎక్చ్యువల్‌గా. అందువల్ల, ఇండిపెండెంట్ ఆఫీసర్సును వేయాలనే ప్రపోజలు పరిశీలించ వలసిందని ప్రార్థిస్తున్నాను. అట్లా అయితే లేబర్-ఎంప్లాయర్స్ రిలేషన్స్ అభివృద్ధి చేసినట్లయి,

మంత్రిగారికి పేరు ప్రతిష్టలు వస్తాయి. మనకు పరిశ్రమలు అభివృద్ధి కావడానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. నమస్కారము.

[illegible] (…ల్) అధ్యక్షా, ఈమధ్య 11 ? సంవత్సరాలనుండి ఆజంజాహీ మిల్సులో లేబరు రిలేషన్సు సరిగా లేవు. సెక్రటేరియట్ లెవెల్లో, బోర్డు డిపార్టుమెంటు, లేబరుకు అన్యాయం చేసింది. 8 అగ్రిమెంట్సు ఉండగ, మేనేజిమెంట్ వాటిని అమలుచేయలేదు. దాదాపు 168 మందిని ప్రాసిక్యూట్ చేశారు. ఈ విషయం మంత్రిగారికి చెప్పుకొన్నాము. కాని వెంటనే ప్రాసిక్యూషన్ కొనసాగించారు. సెక్రటేరియట్లో లేబరు డిపార్టుమెంటు నిద్రపోతోందని చెప్పవలసివచ్చింది. మొన్నకూడ ఒకచిన్న డిస్ప్యూటు వస్తే, సిట్ strike చేసింది. దానికి illegal strike అని declare చేసి మినిస్టరు వద్దకు పంపారు. అదే సందర్భంలో కాంగ్రెసు సభ్యులు సంజీవరెడ్డిగారు ఇప్పుడే చెప్పారు మినిస్టరుగారి సమక్షాన జాయింట్ మీటింగ్ జరగాలన్నారు. అదేరోజున ఇక్కడ call attention notice ఇచ్చి మినిస్టరుగారికి చెప్పడంవల్ల వారు పిలిచి ఆ విషయాలు తెలుసుకొన్నందువల్ల కొంత అర్థంచేసుకొని తిరిగి సెక్రెటరీగారికి పంపి పునరాలోచించమని చెప్పారు. అగ్రిమెంట్సు violate చేసేటప్పుడు సెక్రెటేరియట్ లెవెల్లో విచారణ చేయకపోతే ఆతప్పు మినిస్టరు మీద ఉంటుందా, సెక్రెటరిమీద ఉంటుందా, అనేది ఆలోచించాలి అగ్రిమెంట్సు violation జరిగినప్పుడు మేనేజిమెంట్సును punish చేయుటలేదు అని సవినయంగా మనవిచేస్తున్నాను. ఒక బోనస్ కేసులో చిన్నఅగ్రిమెంటు ఉన్నది. దీనిని ఇంప్లిమెంట్ చేయలేదు. సుప్రీమ్‌కోర్టుకు వెళ్లారు. లేబరు 8వేలు ఖర్చుతో సుప్రీమ్‌కోర్టుకు వెళ్ళి ఆ అగ్రిమెంటు ఇంప్లిమెంట్ చేసుకోవలసి వచ్చింది. లేబరు కమీషనరు లెవెల్‌లోగాని, సెక్రెటేరియట్ లెవెల్‌లో గాని వీటినిగురించి ఆలోచించకపోతే లేబర్ వెల్ఫేరు దెబ్బతింటుంది. Arbitration కు ఒప్పుకోము అని మేనేజిమెంటు చెబుతున్నారు. 8, 9, కేసులలో కోర్టుకు refer చేస్తాము అంటున్నారు. వాటివిషయమై మినిస్టరుగారు శ్రద్ధవహించి కోర్టుకు వెళ్ళకుండ arbitration level లో పరిష్కారంచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. 118 మందిమీద ప్రాసిక్యూషన్ నడిపారు. ఒక లేబరర్‌ను డిస్మిస్‌చేయుట వల్ల sitting strike జరిగింది. ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ తీర్మానంచేసింది. అది వర్కర్సుకు favourable గా ఉన్నసంగతి ఇప్పుడైనా గవర్నమెంటు గ్రహించి ఇటువంటి ప్రాసిక్యూషన్ ఆర్డర్సు తొందరపడి ప్యాస్‌చేయకుండ ఇకముందైనా జాగ్రత్తపడాలని మనవిచేస్తున్నాను.

ఈ కాటన్, టెక్స్టైల్స్‌లో పనివల్ల దమ్ముదగ్గుఅనేరోగం ప్రబలుతోంది. వేల మంది కార్మికులకు పత్తిరేణువులు శరీరంలోకి పోవటంవల్ల ఆ జబ్బు వస్తోంది. లేబరు డిపార్టుమెంటు అదిగుర్తించలేదు. వారికి కాంపెన్సేషన్ ఇప్పించడంలేదు. ఆలోచించి వారికి సహాయం చేయాలి. "

D. A. విషయంలో ఈనెలలో అధికధరలుఉంటే 1రూ. D. A. తక్కువ అనిసూచికపట్టిలో కనబడుతుంది. దానివల్ల ఇండస్ట్రీస్‌లోని 4వేల కార్మికులకు నష్టం వచ్చింది. ఈ ధరలు పెరుగుతున్న రోజులలో 1రూ. తక్కువ ఏమిటో అర్థంకాదు. గతనెల 43 ఉంటే ఈనెల 42 D. A. అని ప్రకటనచేశారు. దేశం మొత్తంమీద చూస్తే కొన్ని లక్షలునష్టం. ఇంతకన్న అన్యాయం ఏమీఉండదు, గవర్నమెంటు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. D. A. విషయంలో సరిగా ఆలోచించటానికి కమిటీ వేసి సరైన విచారణచేసి పెంచాలి. Fair price shops లేవని కన్స్యూమర్స్ కోఆపరేటివ్ సొసైటీస్‌పెట్టారు. వాటికి కూడ చౌకధరకు బియ్యం సప్లయిలేదు. మాసొసైటీలో 1200మంది ఉన్నారు. నెలకు 50బస్తాల బియ్యం ఇస్తారు: అవి 1200 మందికి ఎలా సరిపోతాయి? గవర్నమెంటు రేటు 48 అయితే బజారులో రు. 72కు 73కు కాని ఇవ్వవలసివస్తోంది. మంత్రిగారు ఆలోచించి కన్స్యూమర్స్ కోఆపరేటివ్ సొసైటీస్‌లో ఉన్న సభ్యులందరికీ బియ్యం లభించేటట్లుచేస్తే బాగుంటుంది.

Conciliation staff సరిపోవడంలేదు, డిస్ట్రిక్టు లెవెల్‌లోగాని, స్టేటు లెవెల్‌లోగాని, disputes విచారించుటకు సరిపోవుటలేదు. Disputes సంఖ్య ఎక్కువగుతోంది. ఒక్కొక్క కేసు నెల, రెండునెలలు అవుతున్నారు. ఆఫీసర్ల సంఖ్య సరైన ప్రమాణములో ఉంటే, ఎప్పటికప్పుడు త్వరలో కన్సిలియేషన్ పూర్తి చేసే అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

ఈ సూచనలు మంత్రిగారు ఆలోచిస్తారని ప్రార్థిస్తున్నాను.

శ్రీ బి. ధర్మబిక్షం: నల్గొండ : అధ్యక్షా, కార్మిక డిమాండ్‌పై చాలామంది గౌ. సభ్యులు తమ అభిప్రాయాలు తెలిపారు. శ్రీ జి. సంజీవరెడ్డిగారు, అంజయ్య గారు ప్రభుత్వంమీద చాలా తీవ్రమైన విమర్శ చేశారు. మంత్రిగారు తమ నోట్‌లో చాలా ముఖ్యమైన విషయాలు చెప్పారు. ఆహార పదార్థాలు, నిత్య అవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినందువల్ల వాడకందార్ల సహకార స్టోర్స్‌లను వెంటనే తెరవాలని, యీ స్టోర్స్‌ను తెరవడంలో ఆలస్యం జరిగేటట్లయితే 29-2-64 లోగా చౌక దుకాణాలను తెరవాలనే నిర్ణయానికి వచ్చామని అన్నారు. కాని, వారు దీని విషయంలో ఇంతవరకు తీసుకొన్న చర్యలు ఏమిటో అవి వెల్లడించలేదు. ఎన్. జి. ఓస్.మాత్రంకన్స్యూమర్స్ స్టోర్సుపెట్టుకున్నారుగాని, మిగతావారికి, ఇతరవర్కింగ్ క్లాస్ వారికి స్టోర్స్‌లు తెరవటంగాని, లేక చౌక దుకాణాలను ఏర్పాటు చేయటంగాని జరగ లేదు. వర్క్‌మెన్ కాంపెన్‌సేషన్ విషయంలో మినిష్టర్‌గారు కొన్ని లెక్కలు యిచ్చారు. గత సంవత్సరంలో 9 లక్షల రు. ల పైగా వర్క్‌మెన్ కాంపెన్‌సేషన్ రావలసి ఉంటే 6 లక్షల రు. ల మొత్తం పరిష్కారం చేశామన్నారు. అది చాలా

బాధగా వుంది యాక్సిడెంట్స్ లెక్కలు చూస్తే రోజు రోజుకు ఏక్సిడెంట్స్ పెరుగుతున్న పరిస్థితి ఉన్నది. ఒక యాక్సిడెంట్ జరిగిందంటే—ఎందుకు జరిగింది, ఎవరిని జైలులో పెట్టాలి అనేది చూడటానికి పోలీసువారు హాజరవుతారుతప్ప. ఆ యాక్సిడేంట్‌లో డ్రయివర్స్, క్లీనర్స్, యీ ఎంప్లాయీస్ ఎంతమంది దెబ్బ తిన్నారు, ఎంతమంది చనిపోయారు, వారికి కాంపెన్‌సేషన్ యజమాని ఇచ్చాడా, లేదా, ఈ విషయాలన్నీ లేబర్ డిపార్ట్‌మెంట్ చూడవలసిఉంది. కాని ఇది లేబర్ డిపార్ట్‌మెంట్ చూడటంలేదనేది నేను చేస్తున్న సీరియస్ చార్జిగా లేబర్ డిపార్ట్‌మెంట్ తీసుకోవలసి ఉంది. నేను కొన్ని యాక్సిడెంట్స్ విషయం చెప్పదలచుకొన్నాను. 59-60లో మొత్తము స్టేటులో సుమారు 789 నాన్‌ఫేటల్ యాక్సిడెంట్స్ 304 ఫెటల్ యాక్సిడెంట్స్ జరిగినవి. 61-62లో 900 నాన్‌ఫేటల్, 279 ఫేటల్ యాక్సిడెంట్స్ మొత్తంస్టేటులో జరిగినవి, నాగార్జునసాగర్‌లో నాన్ ఫెటల్స్ సుమారు 3,828 యాక్సిడెంట్స్ జరిగినవి. లారీ ఢీకొని పడిందంటే—డ్రైవర్ క్లీనర్ బ్రతికి ఉండటం చాలా తక్కువ అన్నమాట. ఆ రకంగా జరిగిన యాక్సిడెంట్స్‌లో లేబర్ ఎంప్లాయీస్ ఇన్‌వాల్వ్ అయి ఉండరని అనుకొంటే అది పొరపాటు. నాగార్జున సాగర్ యాక్సిడెంటు గురించి లేబర్ కమీషనర్‌తో చాలా కరస్పాండెన్స్ చేయటం జరిగింది. ఇసుకలారీ ఒకచోట యాక్సిడెంట్ అయి, సుమారు 20 మంది లేబరర్స్ చనిపోయారు. ఆ లారీ యజమాని ఎవరో, అది ఎక్కడిదో, దాని పత్తా నాకు దొరకటంలేదు. మీరు ఆ పత్తా తీసుకువచ్చారంటే నేను కాంపెన్‌సేషన్ విషయం కార్యాయిచేస్తాను అని ఆ డిపార్టుమెంట్ ఆఫీసర్ అంటాడు. కాంట్రాక్టులలో ఎగ్రిమెంట్‌లో లారి యజమాని పేరు వగైరా అంతా ఉంటుంది. డిపార్టుమెంటు దగ్గర ఎంత భోగట్టా ఉన్నప్పటికీ, నిర్లక్ష్యం చేయడం అది ఘోరమైన విషయము, మంత్రిగారు ప్రమాదాల సంఖ్య చెబుతూ 1961లో 3080 ప్రమాదాలు జరగగా, 1963లో 3015 ప్రమాదాలే జరిగినట్లు, అది చాలా సంతృప్తికరమైన ప్రోగ్రస్ అని చాలా ప్రమాదాలు తగ్గిపోయాయని అన్నారు కాని తేడా 70 మాత్రమే ఉంది. అదికూడ బహుశా లెక్క వేసుకోవటంలో పొరపాటువల్ల ఆ తేడా వచ్చి ఉండవచ్చును. అసలు గవర్నమెంటు దృష్టికి రాకుండా జరిగిన ప్రమాదాలు ఎన్నో ఉంటాయి. నాగార్జునసాగర్ కెనాల్ పొడుగునా ఎన్నో ప్రమాదాలుజరిగి లేబరర్స్ కాళ్ళు చేతులు విరిగి గుడ్డివాళ్లుగా పడిఉంటే, వారిని హాస్పిటల్‌లో వేసే గతి లేకుండా ఉంది. వారికి తగిన ప్రాథమిక వైద్య సహాయం అయినా చేస్తారా అంటే ఆ సౌకర్యంకూడ లేదు. మంత్రిగారు చెప్పిన ప్రోగ్రస్ అక్కడ ఏమీలేదు. వర్క్‌మెన్స్ కాంపెన్‌సేషన్ యాక్టు అసలు జరగటానికి లేబర్ డిపార్టుమెంట్ పూచీ తీసుకోవలసి ఉన్నది. దీనికి ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవలసిన అవసరం ఉందని నేను చెప్పదలచుకొన్నాను. ప్రొవిన్షియల్ కన్‌సల్

టేటివ్ కమిటీ సంవత్సరానికి రెండుసార్లు సమావేశమైనదని, జిల్లా కమిటీ 21 సార్లు సమావేశమైనదని, జిల్లాలలో ఎంప్లాయీస్ విషయంలో న్యాయం జరుగుతున్నదో లేదో చూడటానికి వేసిన ఒక సంఘం 49 సార్లు సమావేశమైందని చెప్పారు. నేను జిల్లా కమిటీ మెంబరును. గత రెండు సంవత్సరాలుగా నన్ను సమావేశానికి పిలిచినట్లు లేదు. ఆ సమావేశాలు ఎక్కడ జరిగినవో అర్థం కావటంలేదు. రాష్ట్రం సలహా మండలి 2-8-63 తేదీ నాటికి దాని గడువు దాటిపోయిందట. దానికి సంబంధించిన ట్రేడ్ యూనియన్ లీడర్స్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు నడుపుతున్నాడట. దాని గడువు దాటి ఇప్పటికి సంవత్సరం గడిచింది అన్నమాట. ఈ ఒక సంవత్సరం కౌన్సల్ టేటివ్ కమిటీ అవసరం లేకుండాపోయింది అన్నమాట. ఈ సంవత్సరంలో యాక్సిడెంట్స్ జరిగినవి. అందులో నష్టపడినవారికి కాంపెన్సేషన్ ఇచ్చే విషయంలో చర్యలు తీసుకోటానికి మన లేబర్ డిపార్టుమెంట్ శ్రద్ధ తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉంది. గవర్న్‌మెంట్ సెక్టార్‌లో మెడికల్ డిపార్టుమెంటు, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు, హైవేస్ డిపార్టుమెంటు, ప్రింటింగ్ ప్రెస్ మొదలైనవాటిలో ఉన్న కార్మికుల పరిస్థితి అంజయ్యగారు చెప్పినట్లు మరీ అధ్వాన్నంగా ఉంది. పి. డబ్ల్యు. డి., ఎలక్ట్రిసిటీ, హైవేస్-ఈ మూడు ఒక డిపార్టుమెంట్‌లో భాగాలైనప్పటికి, ఒకచోట కార్మికుల సౌకర్యాల కొరకు ఇచ్చిన జి. ఓ. ఇంకోచోట ఉన్న కార్మికులకు వర్తించకుండా చేస్తున్నారు. ఒక పర్టిక్యులర్ యూనిట్‌లోని లేబర్ కొన్ని డిమాండ్స్ కోరినట్లయితే, ప్రభుత్వం అంగీకరించి ఆ లేబర్‌కు మాత్రమే వర్తించేటట్లు జి. ఓ. పంపిస్తారు. అదే కేటగిరిలో ఉన్న అదే డిపార్టుమెంట్‌లో ఉన్న ఇతర యూనిట్‌లోని కార్మికులకు అది వర్తింపజేయకుండా ఉన్నారు. ఒక కేటగిరిలో ఉన్న ఎంప్లాయీస్‌కు ఒకే విధమైన స్కేలు, ఎలవెన్సులు, సెలవు-సౌకర్యాలు కల్పించటానికి ప్రభుత్వం ప్రయత్నించదు. గ్రామాలలో కార్మికులను పెద్ద పెద్ద భూస్వాములను ఒక పావలా కూలీ ఎక్కువ చేయమంటే, నీకో రెండు అణాలు ఎక్కువ ఇస్తాను; మిగతావారి సంగతి మాట్లాడకు అని అన్నట్లుగా—వ్యవహరిస్తున్నది. ప్రభుత్వం సోషలిస్టు వ్యవస్థ స్థాపించాలని ఒక ప్రక్క చెబుతూ, ఇంకో ప్రక్క తన చేతిలో ఉన్న సంస్థలలోని ఎంప్లాయీస్ స్టాండర్డ్ పెంచటానికి, సెంట్రల్ స్టేట్ యాక్టులను అమలు జరపటానికి పూనుకోవటంలేదు. ఐ. పి. కి సంబంధించిన వర్కర్స్ పద్ధతి 20 సంవత్సరాల క్రితం ఎట్లా ఉన్నదో ఇప్పుడుకూడ అట్లాగే ఉన్నది. ఇవాళటి వరకు వారికి డిఫైండ్ స్కేల్స్ లేవు. అలవెన్సులలో మార్పులేదు. వారికి లీవ్ ఫెసిలిటీస్ లేవు. అడవులలో చెంచువాళ్ళతో పని తీసుకున్నట్లుగా, యీ ఇరిగేషన్ డిపార్టుమెంటు ఆ వర్కర్సునుండి పని తీసుకొంటున్నది. నాగార్జునసాగర్‌కు సంబంధించిన ఎంప్లాయీస్ స్ట్రైకుచేసి కొంత గల్లంతు చేసిన ఫలితంగా గవర్న్‌మెంటు జి. ఓ. నెం. 358-11-1-1960లో వారి జీతాల స్కేళ్ళకు సంబంధించి కొన్ని కన్సెషన్స్ ఇచ్చారు. హనుమంతరావు కమిటీ సలహా ప్రకారం మొత్తం ఇరిగేషన్ డిపార్టుమెంటుకు ఇస్తున్నామని చెబుతూ

ఆ జి. ఒ లో ఒక్క నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మాత్రమే అని వ్రాశారు. అందు వల్ల ఇరిగేషన్ డిపార్టుమెంటువారు ఎక్కడా దానిని అంగీకరించటంలేదు అన్న మాట. ఆ జి. ఒ కాపీ నా దగ్గర ఉంది. ఆదే కేడర్‌కు చెందినవారు ఇరిగేషన్ డిపార్టుమెంటులో మిగతాచోట్ల ఉన్నప్పటికీ, ఇరిగేషన్ డిపార్టుమెంటువారు ఎక్కడా దానిని అంగీకరించటంలేదు.

అట్లాగే Highways Employees Unionలో gratuity యింకా కొన్ని facilities ఉన్నాయి leave facilities వగైరా, revised scales, minimum wages యివన్నీ ఉన్నాయి. అయితే దానిలో work charged అని పేరు పెట్టి G. O. pass చేసినప్పటికి అది High ways department అంటున్నారు. ఇది irrigation క్రింద ఉన్నది. కాబట్టి వీళ్ళు Work charged, ఆ division కు సంబంధించిన వాళ్ళు కాబట్టి మేము దీనికి వర్తింప చేయమని యింతవరకు కూడ ఈ facilities అమలుపెట్టకుండా ఉన్నారు. work charged అని పేరు పెట్టి ఈ చట్టాలను అమలులో పెట్టనందుకు ఏమి చేయాలి ? నేను అనుకుంటాను. ప్రభుత్వం చీకట్లో ఉండి పరిపాలన సాగించాలని ఆలోచిస్తే మాత్రం చాల ప్రమాదం ప్రజాస్వామిక విరుద్ధమైన చర్య అని ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. మొన్ననే Labour Commission కు memorandum సమర్పించాము. చీఫ్ ఇంజనీర్‌గారి దృష్టికి తీసుకువచ్చాము. మంత్రిగారు చాల శ్రద్ధ తీసుకొని ఈ విషయాన్ని ఆలోచించాలి. ముఖ్యంగా డిండి, పిండిపేకల, భీమనపల్లి, మూసి ప్రాజెక్టుల దగ్గర employees పరిస్థితి యిదే ఉన్నది. State మొత్తం మీద యిదే పరిస్థితి ఉంటుంది. కాబట్టి Irrigation branch గురించిన విషయాలు ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. వాళ్ళ జీతాల విషయం చూస్తే allowances ఏ మాత్రం లేవు. ఏ facilities కూడ వాళ్ళకు దక్కటలేదు. Irrigation branch విషయంలో ముఖ్యంగా Labour department ఆలోచించాలని చెప్తున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో చాలకాలం నుంచి కొన్ని వేల ప్రజానీకం పని చేస్తున్నారు. ఒడ్డెల వాళ్ళకు ఏమీ లేదు. [illegible] చేతిలో రొట్టె పట్టుకొని చూస్తూ ఉంటారు. వాళ్ళకు [illegible] ఆలోచన ఉన్నదా ? ఏమీ లేదు. పని తీసుకొనదం వీళ్ళకు [illegible] వాళ్ళకు డబ్బు యిచ్చారా లేదా అనే దానితో లెక్కలేదు. ఆ దృష్టితో [illegible] జిల్లా నుంచి ఒడ్డెల వాళ్ళను వేలకువేల జనాన్ని రప్పించి లోటార్ల మీద తీసుకువచ్చి, 8-10 రూపాయలు వాళ్ళ యిళ్ళలో వేసి పిల్లవాళ్ళను తీసుకువచ్చి పని చేయించుకుంటారు. అటువంటి employees పరిస్థితి

ఏమిటి ? వాళ్ళకు ఉండేటందుకు గుడిశెలు ఉండవు. వర్షాలు వస్తే వాళ్ళకు రక్షణ ఉండదు. దెబ్బ తగిలితే వాళ్ళకు అవసరమైన medical treatment ఉండదు. Nagarjuna Sagar Canal పొడుగునా 40 మైళ్ళవరకు పని జరుగుతూ ఉన్నది. క్యాంపులు పది ఉన్నాయి. అంబులెన్సుకూడ కూడా లేదు. నేను ఒక సారి camp లో చూశాను. నిడమనూరు దగ్గర ఒక రాత్రి ఒక కార్మికుడికి బ్లాస్టరింగ్ జరగడంవల్ల దెబ్బ తగిలి రక్తం కారుతూ ఉంటే రాత్రి 12 గంటలవరకు ఒక జీప్ కూడ available కాలేదు. రక్తమంతా పోయింది. చివరికి ఆస్పత్రిలో చేశారు. వాని పరిస్థితి ఏమి అయిందో కూడ మనకు తెలియని స్థితి ఉన్నది. ఈ పరిస్థితిలో అక్కడి వాళ్ళు అంటూ ఉంటే union తరఫున ప్రభుత్వానికి బోర్డుకు notice యివ్వడం జరిగింది. అక్కడి సమస్యలు ప్రభుత్వం పరిశీలించాలి. వేలమంది ప్రజానీకం Work charged employees గా ఉన్నారు. వాళ్ళకు కొన్ని యిళ్ళు కట్టించారు. 'A' type 'B' type అనే English Alphabets లో పేర్లు బాగానే ఉన్నాయి. అవి పీనుగును పూడ్చేటందుకు కూడ సరిపోని యిళ్లు. కుటుంబాలతో వాళ్ళు ఉండాలి. West Godavari District నుంచి, ఒరిస్సా నుంచి, రాజస్థాన్ నుంచి వచ్చిన వాళ్ళు కుటుంబంతో ఉండేటందుకు అవకాశం లేకుండా బాలిబాలని గదులలో పడేస్తారు. ఇండ్ల వసతి సంపూర్ణంగా లేదు. Work men's Compensation Act విషయం అడిగే వాళ్ళులేరు. Hospital లో ఆ చుట్టుపట్ల ఊళ్ళవాళ్ళు వచ్చి beds ఆక్రమించుకుని కూర్చుంటారు. అక్కడ కార్మికుల సంగతి అడిగేవారు లేరు. Private practice పెద్దగా పెరిగిపోయింది. ఆహార పరిస్థితి చూస్తే fair grains shops అని పెట్టారు. fair grains shop లో ఒక సేరు బియ్యం కూడ దొరకవు. అక్కడ Market లో Hyderabad market కు 25 % అన్నీ పెరిగిపోయినాయి. బట్టలు, ఆహారపదార్థాలు ఏవైనా సరే, ప్రత్యేకంగా దుకాణాలు పెట్టుకొని లూటీ చేస్తున్నారా పెద్ద మనుష్యులందరు కలిసి అనిపిస్తుంది. Consumers cooperative Societies విషయంలోగాని, Cheap grains shops విషయంలోగాని, వేలాది జనం కుటుంబాలు వదలిపెట్టి వచ్చిన వారికి facilities యివ్వడంలేదు. వారికి వెంటనే Cheap grains shops పెట్టేటందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి. ఇదివరకు Trade union, All India కాంగ్రెసు పక్షాన రాష్ట్ర కాంగ్రెస్ సంఘాల పక్షాన 25 % deduction చేయాలని demand ను ప్రభుత్వం అంగీకరించి ఆ పద్ధతులలో ధాన్యం supply చేసేటందుకు పూనుకోవలసిన అవసరం ఉన్నది. అక్కడ కొన్ని work-shops ఉన్నాయి. Transport workshops, central workshops అని

heavy machineryకి సంబంధించినవి అక్కడ ఉన్నాయి. పేరు workshops అని పెట్టినారు. Technical staff అంతా అక్కడ ఉన్నది. ఎప్పుడు పడితే అప్పుడు వాళ్ళ యిష్టం వచ్చినట్లు ఏ section కైనా పంపిస్తారు. ఏ division కైనా పంపిస్తారు. అది Technical staff వాళ్ళను అక్కడే ఉంచి ఆ పనిలో నిపుణత పొందేటట్లుగా చూసి, వాళ్ళకు

(*Mr. Deputy Speakar in the Chair*)

Factory Act నుWorkmens Compensation Act ను, Industrial Disputes Act apply చేస్తూ, increments, salaries యివన్నీ చూడాల్సిన అవసరం ఉన్నది. అదేమీ లేకుండా ఒకేసారి తీసుకుపోయి ఏదో division లోపడేస్తారు. ఆ క్రొత్త service లో వేసి junior section లోకి తీసుకొని అతని service పనికి రాకుండా చేస్తారు. ఈ విధంగా Workshop ఉంటే అది Workshop కాదు. ఈ రకంగా అక్కడ పనిచేసే వారికి efficiency పెరిగేటందుకు గాని, వాళ్ల confidence తో పనిచేసేటందుకు గాని అవకాశం లేకుండా పోయింది. అందు కొరకు వాళ్ళు సమ్మె notice కూడ యిచ్చారు. Union పక్షన 8-11-63 వ తేదీన ఒక demand పెట్టారు. అది మన లేబర్ మినిస్టర్‌గారి దృష్టిలోకి వచ్చి ఉంటుంది. Labour Commissioner కూడ ఆలోచిస్తానని చెప్పారు కాని యింతవరకు దాని విషయం conciliation కు పిలిచినట్లుగా గాని పెద్ద ఎత్తున పరిశీలించి నట్లుగా లేదు. Casual leave కొరకు కూడ వాళ్ళు demand పెట్టవలసిన అవసరం వచ్చి నది workshop కు సంబంధించినవాళ్ళు. sick leave లేవు. పండుగ శెలవులులేవని gradation scales అనేవి వాళ్ళకు ప్రత్యేకంగా ఏర్పాటు లేవు. అందుకొరకు ఈ కోరికలతో demands పెట్టారు. దానిని ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉన్న దని చెప్పదలిచాను. అయితే immediateగా చేయాల్సినది ఏమిటంటే Workshop నుంచి employees ను యితర divisions కు మార్చుచేసే విధానాన్ని బంద్ చేయాల్సిన అవసరం ఉన్నది. వారికి యిన్ని సదుపాయాలు కల్పించడం, ఈ Acts ను apply చేయడంలో serious చర్య తీసుకొనేటందుకు ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. Highways Employees Unionఉన్నది. Medical Employees Union ఉన్నది. ఇతర Unions ఉన్నాయి. Verificationకొరకు Labour departmentవారు చూశారు. చూసి అది తేల్చుతున్నారు. ఇప్పటికీ వాటిని recognise చేసేటందుకు ఏర్పాటుచేయలేదు. అట్లాగే District level లో కమిటీలువేసి ఎక్కడ disputes అక్కడే పరిష్కరించే పెటందుకు ప్రామిసుంటామని యిదివరకు అంగీకరించి

అది క్రింది department వారికి తెలిసినారు కాని వారు అటువంటి ఏ చర్యలు చేసినపాపాన పోలేదు. పైగా District officer దగ్గరకు పోతే M.L.A. అయితే Privilege motion ఏమొస్తుందోనని మాట్లాడుతారు తప్ప, Trade Union నాయకులు representatives పోతే ఖాతరు చేయరు. వివరాలు మరొక సమయాన చెప్తాను. District Medical officer దగ్గరకు representatives పోయి Medical department వారి G. O! చూశారుగదా, ఆ G.O. ప్రకారం 4th class employees ను transfer చేసే అవకాశాలు లేవుగదా ఏవో ప్రత్యేక పరిస్థితులు వస్తేతప్ప ఇంటిముందిని ఎందుకు transfer చేశారు అంటే - అది నాయిష్టం అంటాడు. Medical Director లేక Joint Director రామచంద్రరావు గారిని పంపించి పరిశీలన చేస్తే వారి ఇష్టం అంతా అబద్ధాల పుట్టలా తయారైంది. తిరిగి వెళ్ళివచ్చిన తరువాత transfers ను cancel చేయకుండా వాళ్ళను మారింగా పంపించారు. ఇది సమ్మె notice లో Medical Employees Union పెట్టుకోవలసిన పరిస్థితి G.O. ఉన్నది 4th class employees ను transfer చేయకూడదు ఏవో ప్రత్యేక పరిస్థితులు వస్తేతప్ప అయిన ప్రతికి ఆరకంగా చేయడం అంటే చాల ఘోరమైన పరిస్థితి. Labour department వారు చూస్తూ ఊరుకుంటారు మంత్రిగారు అన్నారు. ఇద్దరి మధ్యలో మేము మధ్యవర్తులమని మధ్యవర్తులపని బజారులో పోయేవాడు ఎవరైనా చేస్తాడు, Government ఎందుకు? rules ఎందుకు? కూర్చోపెట్టి చెప్తాము. వింటే చెప్తాము, లేకపోతే లేదు అంటే దానికి department ఎందుకు? ఆ డబ్బుఖర్చు ఎందుకు? ఆ Ministry portfolio ఎందుకు? దానికి ఇంతపెద్ద department అవసరంలేదు. దానికి department ఏర్పాటు చేయడం వలన labour పక్షం ఉంది, పోషరిజం నిర్మిస్తాము అని ప్రత్యేకంగా interest ఉండాల్సిన అవసరం ఉన్నది. Acts ను amend చేయాలి. కనీసం Acts ను implement చేసేందుకు పూనుకోవాలి, గాని ఉన్న Acts ను కూడ మధ్యవర్తిద్వారా పనిచేస్తున్నాము అంటే సరైనదికాదు. ఆ department గౌరవానికి గాని, మన ప్రభుత్వ విధానానికి గాని గౌరవనీయం కాదని ఈ సందర్భంలో చెప్పదలిచినాను.

(శ్రీ) వి. కె. ఆదినారాయణ రెడ్డి (గూంటి): అధ్యక్షా, లేబర్ డిపార్టుమెంటు యిచ్చిన రిపోర్టు చూసినతర్వాత, ఈ రోజున దేశంలో హెచ్చు పెరిగిపోతున్న అశాంతిని తీర్చడానికి ప్రభుత్వం ఏవిధంగా ఎలాంటి చర్యలు తీసుకొనడానికి తయారుగా లేదు అనేది స్పష్టం అవుతున్నది. అయినా, ఈ సందర్భంలో కొన్ని ముఖ్య విషయాలు మీద్వారా సభవారి దృష్టికి తీసుకొరావాలి. ప్రభుత్వ రంగంలోనేమి, కోఆపరేటివ్ రంగంలోనేమి వున్న అధ్వాన్నమైన, అనాగరికమైన పరిస్థితిని మీదృష్టికి తీసుకు

రావాలి. నిన్న సాకొన నోటీసువచ్చింది తుంగభద్ర డాంనుండి అక్కడజనరల్‌బాడీలో పర్కర్స్ చక్క చేశరు. వారి కోర్కెలు నెరవేర్చక పోయినట్లయితే 8-4-64నుండి సమ్మె చేయవలసి వుంటుందని తెలియజేశారు. ఇంక వారికోర్కెలు యేమిటోచూస్తే ఇక్కడొక ప్రభుత్వం వున్నదా. ఏమి ప్రజలు ఆలోచిస్తున్నారా: అనే అనుమానం కలుగుతుంది. Regularisation of employees whose services are not less than three years. ఇప్పుడు ప్రకారం దీనిని అమలు జరపాలి. to implement-over time allowance, Shift allowance, Uniform allowance Provident fund etc. ప్రొవిడెంటు ఫండు సౌకర్యంలేదు. Promotions, appointments, absorbing in Œes establishments strictly in accordance with seniority. Providing a lady Doctor ఇవి వారికోర్కెలు ఇంకొన్ని చిన్న కోర్కెలువున్నాయి. ఈ కోర్కెలపై సమ్మె చేయవలసి వస్తుందని వారు నోటీసు యివ్వవలసి వచ్చిందంటే, యింక యీ ప్రభుత్వం యేమిచేస్తున్నదో ఆలోచించండి. ఏమీ అమలు జరగడంలేదు. వ్రాతపూర్వకమైన అమలుయిచ్చిన తర్వాత, నోటీసులు యిచ్చినతర్వాతగాని యేమంత్రి కదలడంలేదు. అమలుజరిగేటకు ఏ కమీషను రాలేదు. లేబర్ కమీషనర్ గారికి యిది అన్యాయమని, వెంటనే యివన్నీ అమలు జరిపించేట్లు చూడమని, కోరుకుంటే ఆ కాగితం బుట్టలో పడుతుంది తప్ప ఆలోచనకు రాదు. నాకుతెలుసు లేబర్ మినిస్టర్ గారు, యిరిగేషన్ ఎలక్ట్రిసిటీ మినిస్టర్ గారు అక్కడకు వెళ్లి చూశారు. కాని ఆతర్వాత కూడా యేమీ పరిస్థితిలో మార్పులేదు. బహుశా నోటీసులుయిచ్చి strike మొదలుపెట్టిన తర్వాతగాని ఆలోచించరేమో. ఇప్పుడు code of discipline వస్తుంది. డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సువస్తాయి. పోలీసువారిని ఎట్లాపిలిపించాలో తెలుస్తుంది. వారు చేసిన చట్టాలు అమలుజరపకపోతే మాత్రం వారిపై code of discipline ఏమీలేదు. అటువంటప్పుడు వారిపై చర్య తీసుకోడానికి ప్రభుత్వానికి నైతికంగానైనా యేమి హక్కు వున్నదని అడుగుతున్నాను. నేను ఆ డాం వద్దకు వెళ్ళాను. ఒక రూలులేదు, రెగ్యులేషన్ లేదు. ఒకచిన్న ఉదాహరణ చెబుతాను. ఒక స్టోర్సువున్నది. లాక్ చేసి, సీల్ చేశారు. తెల్లారి ఆవాచ్‌మన్‌కి 'రాత్రి యీస్టోర్సులో దొంగతనం జరిగింది కాబట్టి నిన్ను పనిలోనుండి తొలిగిస్తున్నాం' అని ఆర్డర్సుయిచ్చారు. లాక్‌వున్నది, సీల్ వున్నది. అయినా వాచ్‌మన్‌ను డిస్మిస్ చేశారు. అతను ఎవరితో చెప్పుకోవాలి? ఈ కార్యక్రమాన్ని అరికట్టకపోతే యిక్కడ జరిగే అనర్థాలన్నింటికీ ప్రభుత్వమే బాధ్యత వహించవలసివుంటుందని మీదృష్టికి తీసుకువస్తున్నాను.

ఈనాడు బాగా అభివృద్ధి అవుతున్న పరిశ్రమ, కో-ఆపరేటివ్ పరిశ్రమ. ఈ కో-ఆపరేటివ్ పరిశ్రమలో ఒక విధంగా చెప్పాలంటే, కింగ్ కాన్యూట్స్‌గా ప్రవర్తిస్తున్నారు. వారు సముద్రంలోని అలలు అరికట్టలేమనుకున్నట్లుగాని, ఈ కో-ఆప

రేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్‌కి మాత్రం అటువంటి హద్దులుకూడాలేవు మంత్రులంటే భయంలేదు. ఎవరన్నా భయంలేదు. గుంటకల్లులో అనేకదఫాలు ఆయనఫ్యాక్టరీయాక్ట్సుకు వ్యతిరేకంగా అమలుజరుపుతుంటే, ఫ్యాక్టరీ యిన్‌స్పెక్టర్ కోర్టుకుఎక్కించి జరిమాన వేయిస్తే అతను హైకోర్టుకువెళ్ళి నేను ప్రభుత్వోద్యోగిని. ప్రభుత్వం అనుమతిలేకుండా నాపై కేసుపెట్టడానికి వీల్లేదు అని stay తెచ్చుకున్నాడు ఈ విధంగా కొనసాగుతున్నది. అలాగే యీ మేనేజర్ చేస్తున్నది యేమిటి. చట్టరీత్యా చాల్లో కొనవలసినది 60లక్షల దాకా కో-ఆపరేటివ్ సొసైటీనుండి. దానికి వ్యతిరేకం. తాము వుత్పత్తి చేస్తున్న నూనె ప్రజానీకానికి సరఫరాచేయాలి దీనికి వ్యతిరేకం ఫ్యాక్టరీయాక్ట్సు లేబర్‌యాక్ట్సు ఏమీ అమలుచేయరు ఒక బాధ్యతాయుతమైన. యం.ఎ.,ఎ. యిక్కడి అక్రమచర్యల గూర్చి తెలియజేసినప్పుడు దానిని గూర్చి ఆలోచించవలసిన అవసరం లేదా అని అడుగుతున్నాను. అక్కడజరిగే కరప్షన్‌గూర్చి, అన్యాయాలగూర్చి చెబితే పట్టించుకునే వాడే లేడు. ఎంత ఎక్కువగాలంచగొండి అయితేను. అంతగా లేబర్, ఫ్యాక్టరీ ఆక్ట్సును వుల్లంఘిస్తే అంతగా వారికి ప్రమోషన్స్ వస్తాయితప్ప యింకొకటి జరగ్గదనుకుంటాను ఇదేమైనా నాగరిక పరిపాలన అనిపించుకుంటుందా: కోడ్ ఆఫ్ డిసిప్లిన్ వున్నదా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను ట్రిబ్యునల్ తీర్పుయిస్తే ఆ తీర్పును, ఆయన అమల్లో పెట్టడు ఒకసారి 19మంది కార్మికులను తొలగిస్తు— Until further order—అని సస్పెండుచేస్తే నిత్యం ఎంక్వయిరిచేసి తీర్పు పంపమని లేబర్ కమిషనర్ వ్రాస్తున్నాడు అతను. పులకడు. పలకడు. అలాచేయడు. కల్లన్యాటేదిన లేబర్ కమిషనర్ వస్తున్నాడంటే యీ మేనేజర్ టూర్ వేసుకుని వెళ్ళిపోతాడు. మంత్రిగారు ఒకసారి గుంటకల్లు వచ్చారు. నువ్వు యేమిటిచేస్తున్నావు. ఈ విధంగా ప్రవర్తిస్తే నేను కో-ఆపరేటివ్ మినిస్టరును కలుస్తాను, నువ్వు చట్టాన్ని గౌరవించేట్లు చూస్తాను, అనిఅంటే కొంత పరిస్థితి చక్కబడుతుంది. ఆ విధంగా అయిద్దరు మంత్రులూకలిసి యీ విషయాలు ఆలోచిస్తే వాతావరణం కొంత మెరుగవుతుంది. లేకపోతే, వీరి నిరంకుశపాలన యిట్లాగే హద్దులేకుండా కొనసాగుతూనేవుంటుంది. పరిస్థితులు మరింత అధ్వాన్నంగా తయారవుతాయని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ట్రిబ్యునల్ కోర్టువున్నది. ఇది చాలా తమాషాఅయిన పరిస్థితిలో వున్నది. జడ్జికి యిప్పుడు 70 ఏళ్ళు. ముసలాడు. ఆయనయింటికి అంతాపోవాలిక్కప్ప, ఆయన కోర్టుకురాలేడు. అట్టివంటి ఆయనకు నాలుగేళ్ళనుండి extension ఇస్తున్నారు. మేనేజర్, కార్మికులముందరే ఆయన మేనేజిమెంటు బాగున్నదని పాడుతున్నాడు దీని వలన కార్మికులకు ట్రిబ్యునల్‌పై ఏవిధంగా విశ్వాసం వుంటుందని అడుగుతున్నాను. కోర్టుకువచ్చి కుర్చీలో కూర్చోలేని వాడికి ఎందుకని నిత్యం extension యిస్తున్నారని

వస్తున్నదో తెలియదు. ఈ జడ్జికి యింకా extension యివ్వడం మంచిదికాదని మరొకసారి మనవిచేస్తున్నాను. ఈనాడు కార్మికులకు రక్షణలేకపోతున్నది. వారి కోర్కెలు యేమిటో వినేవారులేరు. చట్టాలు సరిగా అమలుజరపరు. ఎవరికిచెప్పకో వాళ్లో తెలియదు బోనసు యిస్తామని, చివరికి కార్మికులు కష్టానికి సిద్ధపడిన సంఘటనలుకూడా వున్నాయి. వారికి రక్షణలేకుండా పోతున్నదని మనవిచేస్తున్నాను.

అలాగే హైదరాబాదులోని ఆంధ్రభూమి వార్తాపత్రిక విషయం తీసుకోండి. అక్కడ పనిచేస్తున్న వారి పరిస్థితి చూడండి. ఎండాకాలంలో పంఖాలుకూడా వుండలేని ప్రదేశంలో ఆ ఎడిటర్స్, యితర staff పనిచేస్తున్నారు. ఈనాడు ప్రూఫ్ రీడర్స్ వున్నారు. ఓవర్ టైము పనిచేస్తే ఓవర్ టైము అలవెన్సు యివ్వటం అవసరం, హైదరాబాదులోనే ఓవర్ టైము పని చేయిం చుకొని, ఓవర్ టైము అలవెన్సు యివ్వరు. ఎడిటర్స్, సబ్ ఎడిటర్స్ వరుసగా ఓవర్ టైము పనిచేస్తూనే వున్నారు వారికి మాత్రం పే చేస్తున్నారు. అదనంగా కొంతమంది సబ్ ఎడిటర్స్‌ను వేయాలంటే ఓవర్ టైము పెత్యాముగా చేయడం కష్టం అంటే మీరు చేస్తే చేయండి, నేను మాత్రం స్టాఫ్ పెంచను, ఇది మూసేయ వలసివుంటుంది అనే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం యంత్రాంగంవున్న హైదరాబాదు పట్టణంలో యీ విధంగా జరుగుతుంటే ఏమీ పట్టనట్లుగావుంది. అంతా సరిగానే జరుగుతోందని ఆత్మ సంతృప్తి పడడం అయినా జరుగుతోంది. లేకపోతే అనర్థాలు జరిగి పరిస్థితులు తారుమారైతే పోలీసువున్నది డి. ఐ ఆర్. వున్నది. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ వున్నది...అనుకోవడం లాభంలేదు. ఉత్పత్తి అభివృద్ధికి దోహదం యివ్వదు. దేశరక్షణ అనేపేరుతో పందలకొలది చట్టాలుచేసినా లాభంలేదు, అశాంతి వస్తోంది కాబట్టి, లేబరు మంత్రిగారు పరిశీలన చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ: అధ్యక్షా, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ పద్దుమీద ప్రభుత్వపక్షం నుంచి, ప్రతిపక్షంనుంచి కూడా యింతవరకు మాట్లాడారు. కార్మికసంఘాలు-ఐ. ఎన్. టి. యు. సి. ఎ. ఐ టి. యు సి. సంస్థల తరపునుంచి అనేకమంది మాట్లాడారు, చాలమంది ప్రభుత్వచట్టాలమీద, చట్టాలు అమలుచేసేపద్ధతిమీద, లేబరు డిపార్టుమెంటు మీద చాల విషయాలు చెప్పారు. కొన్ని విషయాలలో ఏకాభిప్రాయంకూడ వుంది. ఐ. ఎన్ టి. యు. సి. స్టేటు అధ్యక్షులైన శ్రీ సంజీవరెడ్డిగారు అసలు ఈ లేబరు డిపార్టుమెంటును ఎత్తేస్తే మంచిదేమోవన్నారు. అసలు యింత మందికి ప్రభుత్వ లేబరు పాలసీమీద ఎందుకు విసుగు కలిగిందో పరిశీలించవలసిన అవసరం, వుంది కొంచెం హేతుగా ఆలోచించి జాగ్రత్త వహించాలని కోరుతున్నాను. ఈ రిపోర్టులు సెట్ పాటన్‌లో వస్తుంటాయి. చర్చించాలంటే కూడ అవి లేవు

కావు. వాటిమీద అభిప్రాయాలు వ్యక్తం చేయాటన్నా అపి ఏ నెంలో వ్రాస్తారో కూడ తెలియదు. ఇది జనవరిలో [illegible] వ్రాసి యున్నారు అని పెట్టుకుంటాము. ప్రాగా టూల్సులో వర్కుమెన్ [illegible] కేసులో రిట్ పిటీషను వచ్చి ఆగివుంది అన్నారు. అది [illegible] రిలో వెకేట్ అయింది. ఫైనలు జడ్జిమెంటు మార్చిలో వచ్చింది. అందువల్ల ఇది పేరు జనవరిలో వ్రాసి వుంటారని నా అభిప్రాయం. లేబరు డిపార్టుమెంటు వారి [illegible] ఏమంటే The Labour Department serves the interest of the working class in a multitude of ways. [illegible] అయిన తరువాత పత్రికలలో వార్త వచ్చింది.

The police foiled the communists' bid to organize strikes by all 3,000 workers in all the tobacco companies and general hartal in the town. లేబరు డిపార్టుమెంటు లేబరు ఇంటరెస్టు కాపాడడానికి కంకణం కట్టుకుంది 30 వేల మంది కార్మికులు సమ్మె చేయకుండా పోలీసు రాజు అక్కడ ప్రవేశించింది. ఇది 20 వ తేదిన వచ్చిన వార్త. [illegible] పరిస్థితి ఏర్పడు వస్తోంది? లేబరుడిపార్టుమెంటు లేబరర్సు [illegible]ను కాపాడటానికి చట్టాలు అట్లా వున్నాయా, లేక ఆ చట్టాలన్ను అమలు చేయడానికి మెషినరీ అట్లా వుందా? నేనిప్పుడు కొన్ని ప్రధానమైన విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈనాడు ధరలు నిరుద్యోగం కూడ పెరుగుతున్నాయి. ప్రభుత్వ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీలలోని ఫిగర్సు మాముందు పెడతారుతప్ప ఏ ఇండస్ట్రీలో ఎట్లా ఎవరు [illegible]న్నారో, యూ పెరుగుతున్న ధరలనుబట్టి కార్మికుల [illegible] ఏ [illegible] చూస్తున్నారో ప్రభుత్వ పాలసీ మాముందు పెట్టితే మేము [illegible], [illegible], యివ్వడానికి అవకాశం వుంటుందని ప్రభుత్వం గమనించాలి. ఐ. ఎస్. టి. డి. లో 6,500 మంది నిరుద్యోగులే — వారిని తీసేస్తే దానిని ట్రిబ్యునలుకు రిఫర్ చేస్తామంటోంది. అంతటితో చేతులు కడుక్కుంటామంటే - ట్రిబ్యునల్ సంగతి అందరికీ తెలుసు. ఆ విషయానికి తరువాత వస్తాను. ఒక ఫారిన్ [illegible] - మోనాపలీ - రైతులను, పెట్టీ ట్రేడర్సును, మిడిల్‌మన్‌ను, కార్మికులను - అందరినీ కూడ యిబ్బంది పెడుతూంటే ప్రభుత్వం ఏమైనా చేయగలుగుతోందా? అది ఫారిన్ కంట్రీలో రిజిష్టరై వుంది. ప్రభుత్వం దానిని ట్రిబ్యునలుకు రిఫర్ చేయడంతో తన బాధ్యత నెరవేరిందనుకుంటే కాదు, ఆలోచించవలసిన విషయాలు వేరే వున్నాయని మనవి జేస్తున్నాను. చిలకలూరిపేటలో 800 మంది [illegible]. 15 రోజులు పోలీసు లాఠీచార్జి టియర్ గాస్ వదలడం అయిన తరువాత, అరెస్టులయిన తరువాత కూడ ప్రభుత్వం

యింకా రిపోర్టు రాలేదనే స్థితిలో వుందంటే అసలు లేబరు డిపార్టుమెంటు యాక్టివిటీ చురుకుదనం ఏమిటి? ఎ. క్ట్రిసిటీ డిపార్టుమెంటులో లాంటి స్పెషల్ రిట్రెంచిమెంటు జరిగితే కోర్టుకు పోయి, వారు ఆపేవరకు ప్రభుత్వం ఏమి చేయగలిగింది? కోర్టు రక్షణ అయిందా? హైకోర్టులో 1600 మందిని రిట్రెంచ్ చేస్తుంటే యాక్టు ప్రకారం కాంపెన్సేషను పే చేస్తామన్నారు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్టు 25 (ఎఫ్) ప్రకారం కాంపెన్సేషన్ పే చేస్తున్నారా? కాంపెన్సేషన్ పే చేయకుండా స్టిక్ ఎంప్లాయీస్‌ని [illegible] చేస్తుంటే ప్రభుత్వం [illegible] వేరియస్ డిపార్టుమెంటులలో ఇండస్ట్రీలలో [illegible] [illegible] ప్రాబ్లమ్ ఏ విధంగా ట్రెస్ చేస్తోందో [illegible] ప్రభుత్వం తన బాధ్యత నెరవేర్చినట్లు కాదు. ఏలూరులో 1936 బేస్ యియర్‌గా తీసుకొని కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ తయారు చేస్తే వైజాగ్‌లో 1939 తీసుకుంటే, హైదరాబాద్, వరంగల్, నిజామాబాదులలో 1944 బేస్ యియర్‌గా తీసుకొని చేశారు. [illegible] బేస్ యియర్ తీసుకొని కంప్యూట్ చేయడానికి ప్రభుత్వం ఏమైనా చేసిందా? బేసిక్ థింగ్స్ వదిలిపెట్టి రొటీన్ కోర్సులో మామూలు ఫిగర్స్ పెట్టడం కంటే ప్రభుత్వం. అనేకసార్లు రిప్రజెంట్ చేస్తుంటే ఏమిచేస్తోంది? మన రాష్ట్రంలోని పరిశ్రమలలో వారి డి. ఎ. మద్రాసు కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇన్‌డెక్సుకు లింక్ చేయబడివుంది. మద్రాసు కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ మన సిటీస్‌తో పోల్చి చూస్తే అది చాల తక్కువ. దానివల్ల మన కార్మికులు నష్ట పడుతున్నారు. మనది వేరే స్టేటు కదా. ఇక్కడి ధరవరలు, రెంట్స్ తేడాలు వుంటాయి. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ఏ విధంగా లింక్ చేయడం తప్పు. డి ఎ. ను యిక్కడి కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్సుతో లింక్ చేయాలి అని బాధ్యత వహిస్తోందా? కొన్ని పరిశ్రమలలో అసలు డి. ఎ. లేదు. ప్రింటింగ్ ప్రెస్, ఇంజనీరింగు, ఆయిల్, గ్రైన్ మిల్లులు - ఒకటి రెండు పెద్ద టుబాకో కంపెనీలలో తప్ప మిగతా టుబాకో కంపెనీలు — డి ఎ లేదు. కొన్నిటిలో డి. ఎ. వుంటే కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్సుకు లింక్ చేసి లేదు. అందులో నంబరు (1) ఎంప్లాయర్స్‌లో గవర్నమెంటు. ప్రభుత్వం ఎంప్లాయీస్‌కు కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్సుకు అనుగుణంగా డి ఎ. పెంచే స్టాండ్ తీసుకోకుండా యింకొకరికి చెప్పడానికి మోరల్‌గా బలం ఎక్కడ వుంటుంది? ఇండెక్స్‌తో లింక్ చేసిన డి. ఎ. వుంటే అది కంప్యూట్ చేసే పద్ధతి అంతా ఫ్రాడ్. బొంబే, అహమ్మదాబాద్ విషయాలలో యీ విషయం తేలింది. అది జనరల్ డిబేటులో కూడ చెప్పాము మన రాష్ట్రంలో ప్రత్యేకంగా ఎక్స్‌పర్ట్ కమిటీలు వేసి, సైంటిఫిక్ మెథడ్స్‌లో కాస్ట్ ఆఫ్ లివింగ్ ఇండెక్సులో డి. ఎ. ను లింక్ చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా? బేసిక్ థింగ్స్‌ను ప్రభుత్వం ఆలోచించకుండా రిపోర్టులేకుండా, ఊరుసగా వేరేగా ఫిగర్స్ వ్రాసుకుపోతే చర్చకు వీలుకాదు. ప్రభుత్వం సీరియస్ కన్సిడరేషను యివ్వకపోతే

పారిశ్రామిక శాంతికాని, కార్మికుల హక్కులు కాపాడబడడంకాని, ప్రొడక్షన్ అభివృద్ధి కావడంకాని కాదు. అని ముఖ్యంగా నేను మనవి చేస్తున్నాను. అలాగే wage board వేశారు. తీర్పులు వచ్చాయి. తీర్పులు వస్తే ఎవరికోసము? కాగితాలమీద ఉంచుకోడానికి కాదుకదా? వాటిని అమలు చేయడానికి కావలసిన machinery, కట్టుదిట్టాలు ఉండాలి. ఎక్కడో కొన్నిచోట్ల, జ్యూట్ మిల్సు మూడింటిలో అమలు చేయలేదని మిగతా సిమెంటు, షుగర్ మిల్సులో అమలు జరుగుతోందని అన్నారు. పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీలో అమలు జరుగుతోందేమో చెప్పండి. రేణిగుంటలోని తిరుపతి కాటన్ మిల్సులో అమలు జరుగుతున్నాయేమో చెప్పండి. చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీలో అమలు జరుగుతున్నదేమో చెప్పండి. పందలపాకలో సంగతి చెప్పమనండి. చీరాల విషయంలో ఒక కారణం చెబుతారు. నిలుస్తుందో లేదో తెలియదు. ఇటీవలనే ప్రారంభమైనది అంటారు. ఏలూరు జ్యూట్ మిల్సులో అమలు చేయకపోతే అమలు చేయడానికి గత్యంతరంలేక నెల రోజులుగాను గుంటూరులో మూడు వారాలుగాను strike చేస్తున్నారు. మూడు రోజులుగా hunger strike కూడా ప్రారంభమైనది. ప్రభుత్వం ఆలోచిస్తూ ఉండవచ్చును. దానినికూడా ట్రిబ్యునల్‌కు refer చేస్తే బాధ్యత వదలిపోతుందని అనుకుంటూండవచ్చును. ట్రిబ్యునల్‌కు refer చేయడమనేది ప్రభుత్వానికి తేలికకాని కార్మికుల గొంతుకోయటం ఈ సమస్య మీద ట్రిబ్యునల్‌కు refer చేస్తే సమ్మె illegal అనేది, పోలీసులను action లోనికి పిలిపించేది, పరిష్కారం లేకుండా తప్పు దారిని పెట్టడం తప్ప మరొకటిలేదు. ట్రిబ్యునల్ ఇచ్చే న్యాయం మనకు తెలుసు, ఒక expert body గా wage board దానిని క్షుణ్ణంగా పరిశీలించి దానిపై తీర్పు ఇస్తే దానిని ఏమీ అతి సులువు తెలియని కోర్టులకు తీసుకువెళ్ళి అక్కడ న్యాయం చేయాలంటే expert bodies ను వేయడం ఎందుకు? అటువంటి వాటిని క్షుణ్ణంగా అమలు చేయడానికి తగిన మార్పులు ప్రభుత్వ యంత్రాంగంలో చేయకపోతే మేలు జరుగదని మనవి చేస్తున్నాను. wage boards వేస్తాం అన్నారు. వేశామని చెప్పినట్లున్నారు. టొబాకో, ట్రాన్సుపోర్టు అన్నింటికి వేస్తే మంచిదే. 1958-61 Minimum Wages Committee meet అయి అప్పటి ధరలనుబట్టి నిర్ణయించారు. అప్పటికి ఇప్పటి ధరలలో తేడా చూస్తే వెంటనే revision అవసరం. ఇప్పుడు minimum wages ను revise చేసి నిర్ణయించడానికి అటువంటి కమిటీలను revise చేయాలని చెబుతున్నాను. Engineering department, printing press ఇటువంటివాటిలో అవసరమైన చర్యలు తీసుకుని minimum wages fix చేయాలి. ఇదివరకు తీసుకున్న నిర్ణయాలకు వెంటనే ధరలనుబట్టి revision కోసం ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. Industrial tribunal మీద గౌరవ సభ్యులు ఆదినారాయణరెడ్డిగారు చెప్పారు. హైదరాబాదులో ఒక ట్రిబ్యు

నల్ ఉంది. మూడు termsగా ఆయన periodను extend చేస్తున్నారు. ఆయనకు 71 ఏండ్లు; వదలలేదు. ఆయన కోర్టులోపలంటె ఛాంబర్సులోనే విచారిస్తుంటాడు. విశాఖపట్నంలోని కేసులను కూడా అక్కడకు వెళ్ళకుండా హైదరాబాదువరకు రప్పించుకుంటాడు. ఎందుకు ఆయనకు extend చేస్తున్నారు? కార్మికులకు అనుకూలంగా ఆయన ఎన్ని తీర్పులు ఇచ్చాడు? కార్మికులకు వ్యతిరేకంగా పనిచేసే judge period ను thrice extend చేసుకుంటూ పోయారంటే మీ ఉద్దేశాన్ని శంకించవలసి వస్తుంది. దానిని ప్రధానంగా దృష్టిలో పెట్టుకోవాలి. విశాఖపట్నం, హైదరాబాదు, గుంటూరులలో ఒక లేబరు కోర్టు జడ్జి ఒకరే రెండు చోట్ల ఈ కేసులు చేస్తుండాలి. హైదరాబాదులో లేబర్ కోర్టుకు refer అయ్యే విషయాలు, ట్రిబ్యునల్‌కు వెళ్ళేవాటికి compartmentalగా చేయకపోయినా, హైదరాబాదులోను గుంటూరులోను పర్మెనెంటు జడ్జిలను పెట్టి ఆ విధంగా పరిష్కారం చేస్తే కార్మికవర్గానికి కొంతవరకైనా సంతృప్తి కలిగించే అవకాశం ఉంటుంది. ఇటువంటి నిర్ణయం వెంటనే అమలు చేయాలని కోరుతూ లేబరు డిపార్టుమెంటును గురించి ఒక్క విషయం చెప్పాలి, అందరిని అట్లా అనను. కొంతమంది లేబరులకు అనుకూలంగా ఉండాలని బాధ్యత వహించినవారు లేకపోలేదు. రీజినియల్ కమిషనర్లను వేసారు. ఎంతమంది dispute వచ్చినప్పుడు prompt గా action లోనికి వెళ్లి పరిష్కారం చేయడానికి చూస్తున్నారో పరిశీలించాలి. రీజినియల్ లేబర్ కమిషనర్లు వచ్చిన తరువాత labour conciliation officers మనకు ఎందుకు? వారు న్నారుకదా అనే ధోరణిలో తద్దినంపెట్టే తమ్ముడిమాదిరి తప్పుకుపోతున్నారు. వారు లోక్యం పెట్టుకోరు. వారు inactive, వారికి బాధ్యతలేనట్లు ఉంటారు. వారిని చురుకు చేయడానికి కావలిసిన పద్ధతులలో ప్రయత్నంచేయాలి, వారికి ఉండే అధికారాలు స్వల్పం. conciliation కు వస్తే వెళ్లడం, కూర్చోవడం, వినలేదంటే వినలేదని రిపోర్టువ్రాయడం. పలుకుబడి కలిగిన యజమాని అయితే వెంటనే మూడవ రోజునకు ట్రిబ్యునల్‌కు refer చేయడం. ఇంతేజరుగుతుంది. ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టరు అయితే చాల సందర్భాలలో పరిష్కారం చేయడానికి ఆయన చేతులలో హక్కు ఉన్నది, Labour conciliation officer కు అటువంటి హక్కులేదు. మనకు తెలుసు ఆయన intervene అయితె పరిష్కారం అవుతుంది. ఫ్యాక్టరీ ఇనస్పెక్టరుకు పరిష్కారం చేయడానికి అధికారాలు లేకపోయినా అతడు చెప్పినది కాదంటే వారికి చురుకు పుట్టించడానికి కొన్ని అధికారాలున్నాయి. కనీసం ఆ మాత్రం హక్కు లేకుండా లేబర్ కన్సిలేషన్ ఆఫీసర్లను హక్కులేని వ్యర్థమైన ఆఫీసర్లుగా అక్కడ పెట్టడం వల్ల వారిని [illegible] మంచిదని I.N.T.U.C. అధ్యక్షుడు, నామిత్రుడు సంజీవ రెడ్డి [illegible] ఆదేశారణమై ఉంటుందంటున్నాను. సమస్యలు పరిష్కారంచేసూ

ఇచ్చిన తీర్పులు, వాగ్దానాలు అమలు జరిగేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. మంత్రిగారు చెప్పిన వాగ్దానాన్ని జ్యూట్ మిల్లువారు కాని త్రోసిపుచ్చితే ఏమి చేయ గలిగాము? లేబర్ కమీషనర్ ముందు గుంటూరులోని జి. టి. ఎస్. [illegible] కంపెనీ వారు employees కు జీతాలు పెంచుతాము అని చెప్పి తరువాత వెనుకకుపోయి [illegible] చకపోతే, చెప్పారు. నిజమే, నేనేం చేస్తాము. గవర్నమెంటు ప్రయత్నిస్తాము. అన్నారు. ఈ పరిస్థితులలో పారిశ్రామిక శాంతిని కాపాడగలుగుతామా అని మనవి చేస్తున్నాను. మరొక విషయం-ఇది నిజంగా ఆశ్చర్యకరమైన Integrated Shops & Establishments bill ను తయారుచేసి అయిదు సంవత్సరాలైనదికదా ఇప్పటికి లెజిస్లేచర్ ముందుకు రాలేదు కదా. అయిదు సంవత్సరాలకు పూర్వమే తయారు చేసినది ఇప్పటికి [illegible] ముందుకు రాలేదంటే ఏమైనా ప్రభుత్వం [illegible], ఎందుకో [illegible] లేదు కేంద్రం కొన్ని అభిప్రాయాలు చెప్పారు, [illegible]. ఎంతోమంది మంత్రులు మారారు కాని ఇన్ని సంవత్సరాలైనా ఇది House ముందుకు రాకపోవడం దారుణమైన విషయం. చాలా ఇబ్బందులు, అవస్థలు పడుతున్నారు. మెమోరాండాలు వస్తున్నాయి మహాసభలు పెడుతున్నారు తీర్మానాలు చేస్తున్నారు. కాని దాని అతీ గతీ తెలిసినది మాత్రం లేదని మనవి చేస్తున్నాను. code of discipline విషయంలో number one violator ఎవరంటే గవర్నమెంటు. గవర్నమెంటే Highways, Electricity, Medical departments లోని representative unions ను గుర్తించడానికి పూనుకోకపోతే ఇతరులపై అమలు చేయడానికి ప్రభుత్వానికి moral right ఎక్కడ ఉంది. ప్రయివేటు యజమానులను నొక్కలేక పోతున్నారు. మచిలీపట్నం ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీకి సంబంధించిన ఎనిమిది మాసాలనాడు రికమెండేషన్ వచ్చింది. ప్రభుత్వం చర్య తీసుకున్నదా? verification అయిపోయింది. ఎందుకు తీసుకోలేదంటే చల్లపల్లి రాజాకు దీనిలో సంబంధం ఉంది, కె. సి. పి. వుయ్యూరుకు verification జరిగింది మీ వద్దకు బహుశా రికమెండేషన్ వచ్చి ఉంటుంది. Action తీసుకున్నారా? ఎందుకు లేదంటే వెలగపూడి రామకృష్ణగారు, the budding industrialist అక్కడ ఉన్నారు అక్కమాంబ textiles తణుకు విషయంలో అసలు ఆఫీసర్లనే verification కు రానివ్వను లేక కాంపౌండులోనికి అంటే వెనుకకు తిరిగి వచ్చారు. తరువాత లెక్కలు వేసి పంపారు. కాగితం budding industrialist శ్రీ హరిశ్చంద్రప్రసాద్ గారు అక్కడ ఉన్నారు. గవర్నమెంటు వారిని పరిపాలిస్తోందా వారు గవర్నమెంటును పరిపాలిస్తున్నారా? గవర్నమెంటు ఆదర్శప్రాయమైన employer గా పని చేయకుండా ప్రభుత్వ చట్టాలు అమలు చేయడానికి వీలైన effective steps తీసుకోకుండా

కార్మిక వర్గాన్ని సంతృప్తిపరచి, శాంతిని కాపాడుతుందనుకోవడం పొరపాటు. ప్రభుత్వానికి కాస్త చురుకు పడుతుందని చెప్పిన ఉదాహరణలు ఇవి. వెంటనే వాటిని పరిశీలించాలని అడుగుతున్నాను. ఇక ఒకటే చేయగలుగుతుంది. గుంటూరులో జూటు వర్కర్సును management provoke చేస్తే గవర్నమెంటు ధిక్కరిస్తే గత్యంతరంలేక సమ్మెచేస్తే అది చట్టప్రకారం illegal అయినది. సమ్మె అయిపోయిన తరువాత ఇప్పుడు ఆ జూటుమిల్లు వర్కర్సుమీద prosecution launch చేసినది గవర్నమెంటు. ఎంత సమర్థత ! కార్మికులు violate చేస్తే ప్రాసిక్యూషను లాంచ్ చేస్తుంది ప్రభుత్వం Shops and Establishment Act ను violate చేసినందుకు ఎంతమంది యజమానులను ప్రాసిక్యూటు చేశారు ? ఒకరిద్దరిని చేసినట్లు చెప్పవచ్చు. కాని ఇది చేసినందువల్ల ప్రభుత్వం ఏమి సాధించగలుగుతుంది ? కార్మికుల హక్కులను కాపాడగలుగుతుందా? కార్మికులకు న్యాయం కలిగించ గలుగుతుందా ? అది ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని చూడవలసి ఉంది. ప్రభుత్వం కదలిక ఎలా ఉందంటే యజమానులు ప్రభుత్వంమీద సూపర్ గవర్నమెంటువలె తయారవుతున్నారు దానిని దృష్టిలో పెట్టుకుని పరిశీలించి సరిచేయకపోతే అరాచకం వస్తుంది. పోలీసుల actions ను సమర్థించుకునే డిపార్టుమెంటుగా తయారైతే మంచిదికాదు. దీనిని పరిష్కారం చేయడానికి సక్రమ పద్ధతి అవసరమని దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. ఇప్పటికైనాసరే ప్రభుత్వం తాను ఆదర్శమైన employer గా రంగంలో ఉండి, ఉన్న చట్టాల మేరకు అమలు జరిపే ధైర్యం చేకూర్చమని దానిని అమలులో జరిపే అధికారం డిపార్టుమెంటుకిచ్చి judicial side ట్రిబ్యునల్సులో వేసేవారిని కార్మికులకు న్యాయం కలిగించేవారిని వేయడానికి ఆలోచించకపోతే ప్రయోజనంలేదు. లండను నుండి దిగివచ్చి రిటైరయిపోయి కార్మికులంటే గిట్టక కోర్టులోనే నీకు ఎల్లా వస్తుందని యజమాని తరపున ఆర్గ్యుమెంటు పెట్టే జడ్జీలను వేస్తే జడ్జిమెంటు ఎట్లా ఉంటుందో తెలిసినదే; నేషనల్ [illegible] తగాదాలో I. L. T. D. కేసులో యజమానుల తరపున వాదించే వారిని జడ్జిలుగా వేస్తే కార్మికులకు న్యాయం లభించదు. అందుచేత పూర్తిగా overhaul చేసి గవర్నమెంటు లేబర్ పాలసీ పూర్తిగా మార్చడానికి తీసుకురావలసింది ఒకటి ఉంది. రెండవది వెంటనే secret ballot తో అన్నిచోట్ల కార్మికుల అభిప్రాయాలు తెలుసుకొనడానికి verification చేసుకొని ఏ యూనియనుని గుర్తించినా A. I. T. U. C. తరపున చెప్పేదేమంటే మేము ఆ విధముగా గుర్తించబడిన యూనియనుతో మేము మైనారిటీగా ఉన్నా కలిసిపనిచేయడానికి సిద్ధమే. పారిశ్రామిక శాంతికోసం ఒక ఇండస్ట్రీకి-ఒక యూనియను మెజారిటీ అభిప్రాయం ప్రకారంచేస్తే బాగుంటుందని చెబుతూ

దానికి తగిన శ్రద్ధతీసుకోవాలని చెబుతున్నాను. కార్మికులను చీల్చడానికి ప్రయత్నం చేయవద్దని మనవిచేస్తున్నాను. ప్రాగాటూల్సు వ్యవహారం ప్రస్తావిస్తూ కమ్యూనిస్టుపార్టీ మీద విసర్లు విసురుతూ అభిప్రాయం వ్యక్తం చేశారు. Mislead చేయడానికి. ముందు వర్కర్లు అంటున్నారు. 300 రూపాయల నుండి 800 రూపాయలు జీతంగల సూపర్వైజరీ స్టాఫ్ అందులో ఉంది. రెండవది కమ్యూనిస్టుపార్టీ ఏదయినా సమ్మె చేస్తే పరిశ్రమల అభివృద్ధి గురించే చూడరని సూపైన దాడిచేస్తారు. అది పబ్లిక్ సెక్టారులోని ఇండస్ట్రీ. సెంట్రల్ గవర్నమెంటు ఆధ్వర్యాన ఉంది. దానిలో top heavy pattern of employment ఎన్నిదొంతర్లున్నాయంటే సూపర్వైజరుపైన సూపర్వైజరు ఆ విధముగా 4-5 దొంతర్లు పెట్టి actual production చేసే వర్కర్లు కంటె సూపర్వైజరీ స్టాఫ్ ఎక్కువగాపెట్టి top heavyగా ఉంచినది ఎవరు వెళ్ళి పరిశీలించినా తెలిసే విషయం. అయితే అంతమాత్రంచేత ప్రభుత్వం తెలివి తక్కువవల్ల వారు బాధపడాలనికాదు, ఎందుకు పెంచిందంటే expansion of programme పెట్టుకొని దానికి అనుగుణంగా expansionకి ముందు staff పెంచి expansion వెనక్కుపోయి ప్రభుత్వం అసమర్థతతో తీసుకొని ఆ పరిస్థితులలో ఉన్నప్పుడు ఇండస్ట్రీ దిగజారిపోనీయడమో నిలబెట్టడమో అనేది చర్చకు వచ్చినప్పుడు దానికిచేయవలసిన మార్గం ఏమిటో కొంచెం ఆలోచించండి.

శ్రీ జి. సంజీవరెడ్డి: Point of information, Sir. వర్కు లోడ్సు తీసుకుని surplus వచ్చిన ప్రతిచోట retrench చేయడానికి వారు ఒప్పుకుంటారా? పరిశ్రమలను నిలబెట్టడానికి వర్కు లోడ్సు తీసికోని మోడరేషన్ surplus వస్తే retrench చేయడానికి ఒప్పుకుంటారాఅని అడుగుతున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ: అది between Unions separateగా మాట్లాడుకోవచ్చు. చాలా demands పెట్టినారు. Alternative employment చూపుతారా అంటే రాంచీలో చూపిస్తామన్నారు. రిట్రెంచిచేస్తే చట్టప్రకారం వచ్చేదానికి double ఇస్తామన్నారు. ఎక్కడైనా యూనిట్లురే పెట్టుకుంటె సహాయంచేస్తాం అన్నారు. అట్లాంటివి చెప్పారు. అది retrenched staffకి agreeable అవునాకాదా details చూడాలి. అది పబ్లిక్ సెక్టారులో ఉన్నదంటే అక్కడి pattern of employment ప్రపంచంలో ఎక్కడా ఉండదు. పబ్లిక్ సెక్టారును దెబ్బతీసి ఆసమర్థులం అని పబ్లిక్ సెక్టారు వారివే దెబ్బకొట్టే పద్ధతిలో ఉన్నప్పుడు వర్కర్సు ఇంటరెస్టు ఇండస్ట్రీ ఇంటరెస్టు గురించి మాట్లాడుకొన్నట్లు తరువాత తీసుకున్న నిర్ణయాలు వర్కర్సు గొంతు కోయడానికి తీసుకున్న నిర్ణయంకాదు. నేషనల్ ఇంటరెస్టు. వర్కర్సు ఇంట

రెస్టు వచ్చినప్పుడు తీసుకున్న నిర్ణయమని మనవిచేస్తున్నాను. మొత్తంమీద ప్రభుత్వానికిచెప్పేదిఏమంటే పాలసీని basicగా మార్చుకొనడానికి ఊరికే అప్పుడప్పుడు ప్రయత్నం చేయాలిగాని employment ఎంతఅంటే employment exchange figures తెచ్చి చెప్పడం accidents గతసంవత్సరంకంటె ఇన్నితగ్గాయని చెప్పడం కాదు. బేసిక్కుగాకార్మికుల హక్కుల ఇంప్లిమెంటేషనుకు వారురిట్రించి కాకుండా security of employement ఉండడానికి standard of life పడిపోకుండా ఉండడానికి decent working condition ఉండేట్లు చేసి సక్రమమైన పద్ధతిలో బాధ్యత వహించి thorough overhaulచేసిపాలసీమార్చుకొని న్యాయమైనచట్టాన్ని చేయాలి. ట్రిబ్యునల్స్ విషయంలో I. N. T. U. C. తరఫున చెప్పినసలహాలు కొన్ని బాగా ఉన్నాయి. అవి పరిశీలించి దృష్టిలో పెట్టుకొనాలి. Labour Advisory Boards ముంప్పు [illegible] Vindictive attitude ఉపయోగించకూడదు. యజమానులకు సుప్రీంకోర్టుకి పోయే తాహతుఉంది. కార్మికులకు ఉండదు. అలాంటిచోట కార్మికులకురక్షణ కలిగించాలి. I.N.T.U.C. అధ్యక్షుడుచెప్పిన మంచి అంశాలను గమనించాలి. ప్రభుత్వం బాధ్యతవహించి కార్మికులకు న్యాయం కలిగించే పద్ధతులను పరిశీలించి systematic గాఅమలుజరిగే టట్లు ప్రభుత్వవిధానంలో మార్పులు రావాలని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను

Mr. Deputy Speaker : The House stands adjourned to 8.30 A. M. tomorrow.

1.30 P.M. The House then adjourned till Half past Eight of the Clock on Wednesday, the 25th March, 1964.